

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

ఖమ్మం : fb.com/vaartha

Published from Khammam, Hyderabad, Vijayawada, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

7-8-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 189 పేజీలు: 8+16 వెల: 6.50



జమాన్ గురించి హసీనాను ముందే హెచ్చరించిన భారత్ 5లో

ట్రంప్‌ను చిక్కుల్లో నెట్టిన బహుమతులు




యుకె ఆశ్రయం ఇచ్చేదాకా..

**భారత్‌లోనే హసీనా!**

2లో

బంగ్లాదేశ్ సంక్షోభం:

# పార్లమెంటు రద్దు

ధాకా, ఆగస్టు 6: బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనలు హింసాత్మకంగా మారడంతో షేక్ హసీనా ప్రధాని పీఠం నుంచి వైదొలగి దేశ్నా వీడిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే దేశ పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ మంగళవారం ప్రకటించారు. దీంతో దేశంలో త్వరలోనే తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. 'త్రివిధ దళాల అధిపతులు, పలు రాజకీయ పార్టీల నేతలు, విద్యార్థి సంఘాల నేతలు, ఉద్యమ నాయకులతో అధ్యక్షుడు షహబుద్దీన్ చర్చలు జరిపారు. అనంతరం ఏ యేడాది >>2

- తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటుకు కసరత్తు
- జైలు నుంచి మాజీ ప్రధాని ఖలీదాజియా విడుదల
- ముఖ్య సలహాదారుగా నోబెల్ గ్రహీత యూనస్



## రాష్ట్రపతి ముర్ముకు ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం

న్యూఢిల్లీ, ఆగస్టు 6 : ఫీజీ దేశ అత్యున్న పౌర పురస్కారమైన 'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ'ని రాష్ట్రపతి ద్రౌపదీ >>2



'కంపానియన్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఫిజీ' పురస్కారాన్ని మంగళవారం రాష్ట్రపతి ముర్ముకు అందజేస్తున్న ఆ దేశ అధ్యక్షుడు రతు విలియమ్

కోర్టులో తేలేదాకా..

## నిర్ణయం తీసుకోరా?

### ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఎజిని ప్రశ్నించిన హైకోర్టు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలివ్వాలని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటీషన్‌పై హైకోర్టులో విచారణ బుధవారం వాయిదా పడింది. ఈ పిటీషన్‌పై మంగళవారం విచారణ జరిగింది. ఈ సందర్భంగా అనర్హతపై స్పీకర్ నిర్ణయం తీసుకునేలా ఆదేశించాలని బిఆర్ఎస్ తరఫున లాయర్లు కోరారు. బుధవారం మరిన్ని వాదనలు వినిపిస్తామని ఫిరాయింపు ఎమ్మెల్యేల తరఫు లాయర్లు కోర్టును కోరారు. అయితే అనర్హత నిర్ణయంపై స్పీకర్‌కు కోర్టులు గడువు నిర్దేశించలేవని ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్(ఏజీ) వాదనలు వినిపించారు. వాదనలు విన్న కోర్టు తదుపరి విచారణ బుధవారానికి వాయిదా వేసింది.కాగా, సోమవారం ఈ పిటీషన్‌పై విచారణ సందర్భంగా కోర్టులో తేలేదాకా నిర్ణయం తీసుకోరా? అని ఏజీని హైకోర్టు ప్రశ్నించింది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటుపై హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలన్న పిటీషన్లపై సోమవారం కోర్టు విచారణ చేపట్టింది. ఈ కేసులో తేలేదాకా స్పీకర్ నిర్ణయం తీసుకోరా అంటూ హైకోర్టు సోమవారం అడ్వకేట్ జనరల్(ఏజీ)ని ప్రశ్నించింది. ఇప్పటికే నెల గడిచిందని వ్యాఖ్యానించింది. ఒకవేళ ఇంకో మూడు నెలలు వీటిపై నిర్ణయం వెలువరించకపోతే స్పీకర్ కూడా చర్యలు చేపట్టరా అంటూ ప్రశ్నించింది. బిఆర్ఎస్ తరఫున ఎన్నికై కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలు దానం నాగేందర్,తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరిపై అనర్హత వేటు వేసేలా స్పీకర్‌కు ఆదేశాలు జారీ చేయాలంటూ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి,కెపి వివేకానంద,బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్‌రెడ్డి >>2

పెట్టుబడులకు కేరాఫ్ తెలంగాణ

# చైనాతో పోటీ పడదాం

- ఫ్యూచర్ సిటీ ఆఫ్ ఇండియాకు కొత్త చిరునామా
- సులభరీతి వాణిజ్యానికి కొత్త పారిశ్రామిక విధానం
- అమెరికాలో పారిశ్రామికవేత్తల రౌండ్ టేబుల్ సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్



న్యూయార్క్‌లో పారిశ్రామికవేత్తల రౌండ్‌టేబుల్ సమావేశంలో సిఎం రేవంత్‌రెడ్డి, మంత్రి శ్రీధర్‌బాబు, సిఎస్ తదితరులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** తెలంగాణలో పెట్టుబడులకు అపారమైన అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. పరిశ్రమల అవసరాలు,అభిరుచికి అనుగుణంగా తమ ప్రభుత్వం నూతన పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తుందని ప్రకటించారు. అమెరికాలో ఉన్న వ్యాపార అవకాశాలన్నీ తెలంగాణలో ఉన్నాయని,చైనాకు ప్రత్యామ్నాయంగా ఎదగాలనేది తమ సంకల్పమని అన్నారు. తెలంగాణ అంటేనే వ్యాపారం,తెలంగాణ అంటేనే పెట్టుబడులకు గమ్యస్థానంగా మారుస్తామని చెప్పారు. రాష్ట్రంలో చేపట్టిన ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టులను ఈ సందర్భంగా సిఎం వివరించారు. త్వరలోనే హైదరాబాద్‌లో నాలుగో నగరంగా ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని చెప్పారు. ఇది భారత దేశపు భవిష్యత్తుకు చిరునామాగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు. దేశంలోనే జీరో కార్బన్ సిటీ ఇక్కడ ఏర్పడుతుందని అన్నారు. ఫ్యూచర్ >>2

తెలంగాణలో విస్తరించనున్న

## ఆర్సీసిఎం

### సంస్థ సిఇఒతో సిఎం రేవంత్, మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికాలో పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్, మంత్రి డి.శ్రీధర్‌బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో చర్చలుజరిపారు. ఆర్సీసిఎం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటిసారి. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది. డీఈషా గ్రూప్,బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటీవ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సెసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు,హెడ్జ్‌ఫండులు,సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు,ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది. హైదరాబద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో >>2



స్వచ్ఛ్ బయో సంస్థ ప్రతినిధులతో సిఎం రేవంత్ ఒప్పందం

## బయో ఫ్యూయల్ హబ్‌గా రాష్ట్రం

### స్వచ్ఛ్ బయో రూ.1000 కోట్ల పెట్టుబడి, 500 మందికి ఉపాధి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,ఆగస్టు6:** బయో ఫ్యూయల్స్ తయారీ సంస్థ స్వచ్ఛ బయో తెలంగాణలో పెట్టుబడులకు సిద్ధపడింది. త్వరలోనే తెలంగాణలో సెకండ్ జనరేషన్ సెల్యులోసిక్ బయో ఫ్యూయల్ ఫ్లాంట్‌నెలకొల్పనుంది. మొదటి దశలో దాదాపు రూ.వెయ్యి కోట్ల పెట్టుబడితో ఈ ఫ్లాంట్ నిర్మించనుంది. ఈ ఫ్లాంట్ ఏర్పాటులో 250 మందికి ప్రత్యక్షంగా, 250 మందికి పరోక్షంగా ఉద్యోగాలు లభిస్తాయి, అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి,ఐటి పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబుతో పాటు తెలంగాణ అధికార ప్రతినిధి బృందంతో స్వచ్ఛ బయో చైర్‌పర్సన్ ప్రవీణ్ పరిపాటి చర్చలు జరిపారు. స్వచ్ఛ బయోతో అంతర్జాతీయ భాగస్వామిగా ఉన్న సుగనిత్ బయో రెన్యువబుల్స్ కంపెనీ బయోమాస్,సెల్యులోజ్ నుంచి జీవ ఇంధనాలు,జీవ రసాయినాలను ఉత్పత్తి చేసే పేటెంట్ పొందటంతో పాటు అవసరమైన సాంకేతికతను అభివృద్ధి చేసింది. ఈ కంపెనీ ఎట్టుబడులు రాష్ట్రంలో సుస్థిరమైన,పర్యావరణ అనుకూలమైన వృద్ధికి దోహదపడనుంది, అందుకే పెట్టుబడులకు అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. సిఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని కొత్త ప్రభుత్వం ఎంచుకున్న తెలంగాణ వికేంద్రీకృత అభివృద్ధి దృక్పథం తమను ఆకట్టుకుందని కంపెనీ చైర్మన్ ప్రవీణ్ పరిపాటి అన్నారు. రాష్ట్ర అభివృద్ధిలో భాగస్వామ్యం పంచుకోవటం తమకు ఆనందంగా ఉందన్నారు. రాబోయే కాలంలో మరిన్ని ప్లాంట్లు ఏర్పాటు చేసి తెలంగాణ రాష్ట్రాన్ని బయో ఫ్యూయల్స్ హబ్‌గా మార్చాలనే తమ ఆలోచనలను అధికారులతో పంచుకున్నారు. హెల్త్‌కేర్‌లో ప్రపంచంలో పేరొందిన హెచ్‌సిఏ హెల్త్‌కేర్ హైదరాబాద్‌లో గ్లోబల్ కెపాబిలిటీ సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. ఈ ఏడాది మార్చిలో ఇంక్యుబేషన్ ఫెసిలిటీని ప్రారంభించిన ఈ సంస్థ తమ కార్యకాలాపాలను మరింతగా విస్తరించనుంది. తెలంగాణలో ఏర్పాటు చేసే కొత్త క్యాంపస్‌కు నాలుగు లక్షల చదరపు అడుగుల స్థలాన్ని లీజుకు తీసుకుంది. అమెరికా పర్యటనలో హెచ్‌సిఏ హెల్త్‌కేర్‌కు చెందిన ప్రతినిధులు సిఎం రేవంత్‌రెడ్డి,ఐటీ పరిశ్రమల శాఖమంత్రి డి.శ్రీధర్‌బాబుతో చర్చలు జరిపారు. హైదరాబాద్‌లో తమ హెల్త్ కేర్ సేవల విస్తరణ,భవిష్యత్తు ప్రణాళికలను వివరించారు.ప్రభుత్వం తగిన మద్దతు అందించాలని కోరారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ హైదరాబాద్‌లో హెచ్‌సిఏ హెల్త్‌కేర్ తన కార్యకలాపాలను విస్తరిస్తున్నందుకు సంతోషం వ్యక్త పరిచారు. హెచ్‌సిఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కార్యాకలాపాలకు హైదరాబాద్ కీలకమైన హబ్‌గా ఉపయోగపడుతుంది. ఈ చర్చల సందర్భంగా హెచ్‌సిఏ హెల్త్‌కేర్ గ్లోబల్ కెపాబిలిటీస్ నెట్‌వర్క్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ ఎమిలీ డంకన్ మాట్లాడుతూ కొత్త ఆవిష్కరణల అభివృద్ధికి తమ విజన్‌కు అనుగుణంగా ఉన్న హైదరాబాద్‌లో హెల్త్‌కేర్ సేవలను విస్తరిస్తున్నట్లు చెప్పారు. బ్రిటన్‌తో పాటు 20 దేశాలలో పలు శస్త్రచికిత్స కేంద్రాలతో పాటు అత్యవసర సంరక్షణ కేంద్రాలు,ఫిజిషియన్ క్లీనిక్‌లతో దాదాపు 188 ఆసుపత్రులు,2400 >>2



## ఆందోళన వద్దు

### సాంకేతిక లోపం వల్లే 30 వేల రైతు రుణాలు పెండింగ్

### 15న మూడో విడత రుణమాఫీ

### వ్యవసాయ మంత్రి తుమ్మల

**హైదరాబాద్, అగస్టు 6, ప్రభాతవార్త:** సాంకేతిక కారణాల వల్ల గత మొదటి, రెండు విడతల్లో రాష్ట్రంలోని పలువురు రైతులకు చెందిన రుణాలు మాఫీ కాలేదని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు తెలిపారు. ఈ విధంగా 30 వేల రైతుల బ్యాంకు ఖాతాల్లో రుణ మాఫీ సొమ్ము జమ కాలేదన్నారు. ఈ పొరపాట్లను సరిచేసి అర్హులందరికీ రుణ మాఫీ చేస్తామని స్పష్టం చేశారు. రుణ మాఫీపై ఆరోపణలు, అనుమానాలు, అసత్య ప్రచారాలు చేయడం సరికాదని ప్రతిపక్షాలపై మండిపడ్డారు. సచివాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఇక వ్యవసాయ రుణాల మాఫీలో భాగంగా ఈ నెల 15వ తేదీన మూడో విడత ప్రక్రియను చేపట్టనున్నట్లు వెల్లడించారు. స్వాతంత్ర్య వేడుకల రోజున ఖమ్మం జిల్లా వైరాలో సిఎం రేవంత్ 2 లక్షల రూపాయల వరకూ రుణ మాఫీని ప్రారంభిస్తారని తెలిపారు. ఈ మూడో విడతలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 6 వేల మంది రైతులకు దాదాపు 6 వేల కోట్ల రూపాయల మేర రుణాలను మాఫీ చేయడం జరుగుతుందని వివరించారు. ఖమ్మం జిల్లాలకు గోదావరి జలాల విడుదల కార్యక్రమానికి సంబంధించిన సభలోనే రుణ మాఫీని ప్రారంభిస్తారన్నారు. రుణ మాఫీపై రాజకీయ విమర్శలు చేయడం దురదృష్టకరమని వ్యాఖ్యానించారు. రైతాంగాన్ని అడ్డంపెట్టుకుని రాజకీయ లబ్ధిపొందలేదరని చెప్పారు. రుణ మాఫీ ప్రక్రియ పూర్తి కాకముందే విమర్శలు చేయవద్దని హితవు పలికారు. ఇదే సమయంలో రుణ మాఫీకి ప్రతిపక్షాలు అడ్డంకులు సృష్టించి రైతుల మనోభావాలను దెబ్బతీయవద్దని విజ్ఞప్తి చేశారు. ఎన్ని కష్టాలు ఉన్నా రుణ మాఫీ చేస్తున్నామని పేర్కొన్నారు. రుణ మాఫీ విషయంలో ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం, ఆరోపణలు చేస్తున్నాయని మండిపడ్డారు. గత ఐదేళ్లలో రైతులు తీసు కున్న రుణాలు మాఫీ చేస్తున్నామని, ఇందులో ఎవరికీ ఎటువంటి అపోహలు అవసరం లేదన్నారు. రైతు లను రుణ విముక్తులను చేస్తామని, పాస్ బుక్ లేకపోయినా తెల్ల రేషన్ కార్డుల ద్వారా రుణాలు మాఫీ చేస్తున్నట్లు వివరించారు. మాఫీ కాకపోయినా రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాంకేతిక కారణాల వల్ల కొన్నిరుణాలు మాఫీ కాపోయినా వాటిని పరిష్కరించి రద్దు చేస్తామని వెల్లడించారు.



## డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ ఉపసంహరించుకున్న కవిత

### తీహార్ జైల్లో కెటిఆర్, హరీష్ రావు ములాఖత్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఢిల్లీ లిక్కర్ స్కాంలో అరెస్టయి తీహాడ్ జైల్లో రిమాండులో వున్న బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సిబిఐ ప్రత్యేక కోర్టు (రౌస్ అవెన్యూ కోర్టు)లో దాఖలు చేసిన డిఫాల్డ్ బెయిల్ పిటిషన్‌ను మంగళవారం ఉపసంహరించుకున్నారు. కవిత దాఖలు చేసిన డిఫాల్డ్ బెయిల్ పిటిషన్‌పై సోమవారం సిబిఐ కోర్టులో విచారణ జరగడం తెలిసిందే. అయితే తన తరపున వాదించాల్సిన సీనియర్ న్యాయవాది అందుబాటులో లేకపోవడంతో దీనిపై కవిత వాయిదా కోరడంతో ఈ విచారణ బుధవారానికి వాయిదా పడడం విదితమే. అయితే మంగళవారం కవిత తరపు న్యాయవాదులు సిబిఐ కోర్టులో ఒక పిటిషన్ దాఖలు చేస్తూ కవిత డిఫాల్డ్ బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు తెలిపారు. కవిత బెయిల్‌కు సంబంధించి చట్ట ప్రకారం అనేక ఇతర మార్గాలు వున్నందున >>2

- 3600 ఎంఎండయా భారీ పైపులైన్ నీటి శుద్ధి కేంద్రాల నిర్మాణం
- మల్లన్నసాగర్ రిజర్వాయర్ నుంచి 15 టీఎంసిల నీటి తరలింపు
- తాగునీటి అవసరాలతో పాటు మూసి ప్రక్షాళనకు ఉపయోగం
- ఇప్పటికే గోదావరి మొదటి దశతో 163 ఎంజిడిల నీరు సరఫరా

గోదావరి రెండో దశ పనులకు

## గ్రీన్ సిగ్నల్



### హైదరాబాద్ భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని నిర్ణయం

### ప్రాజెక్టు నిర్మాణానికి రూ.5,560 కోట్లు కేటాయింపు

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రప్రభుత్వం రాజధాని నగర ప్రజలకు తీపి కబురు చెప్పింది. హైదారాబాద్ మహానగర తాగునీటి అవసరాలు మరింత మెరుగుపరిచేందుకు గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ ఫేజ్-2కు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ జోవో ఆర్టీనెం 345 జారీచేశారు. గోదావరి రెండో దశపనులకు రూ.5560 కోట్లు కేటాయించింది. ఈ పథక ద్వారా నగరానికి అదనపు జలాలను తరలించడంతో పాటు హిమాయత్‌సాగర్, ఉస్మాన్‌సాగర్ జలాశయాల్ని పునర్జివనం చేయనుంది. హైబ్రీడ్ యాన్యుటిమోడ్ విధానంలో పనులు పూర్తిచేయననుంది. ప్రస్తుతం హైదరాబాద్ తాగునీటి అవసరాలకు వివిధ నీటి వనరుల నుంచి 580 ఎంజిడిల నుంచి 600 ఎంజిడిల నీరు సరఫరా చేస్తున్నారు. 2030వ సంవత్సరం వరకు అవసరం అయ్యే నీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని 170 ఎంజిడిల అదనపు జలాల్ని సరఫరాచేయడానికి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకొంది. గోదావరి నది నుంచి మొత్తం 30 టిఎంసిలన నీటిని వాడుకొనే వెసులుబాటు ఉండటంతో అదనపుజలాల కోసం గోదావరి ప్రాజెక్టు ఫేజ్ -2ను చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. >>2

మూడు జిల్లాల్లో

## ఇంజనీరింగ్ కాలేజీలు 109

### 30 జిల్లాల్లో 45 కాలేజీలు

### ఇంజనీరింగ్ సీట్లలో 77 శాతం సీట్లు కంప్యూటర్ సైన్స్‌లోనే..

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో ఇంజనీరింగ్ విద్యకు గత 15 ఏళ్లుగా ప్రాధాన్యం పెరిగింది. 2008లో కొత్తగా ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలకి అనుమతులు ఇచ్చినప్పటి నుంచి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరుతున్న విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత వాటిలో కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు మూసివేయబడ్డాయి. రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల్లో 70 శాతం >>2


మంగళవారం ఫిజీ పార్లమెంటులో ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

## రాష్ట్రపతి ముర్ముకు ఫిజీ అత్యున్నత పౌర పురస్కారం

>> ముర్ము అందుకున్నారు. ఆ దేశ అధ్యక్షుడు రతు విలియమ్ మైవలిలి కటోనివేర్ ఈ పురస్కారాన్ని ప్రదానం చేశారు. ప్రస్తుతం ఫిజీ దేశ పర్యటన ఉన్న ఆమె ఈ అవార్డును అందుకున్నట్లు రాష్ట్రపతి కార్యాలయం అధికారిక ఎక్స్‌లో పేర్కొంది. ఫిజీ పార్లమెంటును ఉద్దేశించి ముర్ము మాట్లాడుతూ, ఫిజిని బలమైన సంపన్నమైన దేశంగా మార్చేందుకు భారత్ అండగా నిలుస్తుందన్నారు. దీంతో రెండు దేశాల ప్రజలకు మంచి జరుగుతుందన్నారు. దాదాపు 10 ఏళ్ల క్రితం ఫిజీ పార్లమెంటులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మాట్లాడిన మాటలను గుర్తు చేశారు. ద్వీపదేశమైన ఫిజీలో భారతదేశ రాష్ట్రపతి పర్యటించడం ఇదే తొలిసారి. అంతకు ముందు గత ఏడాది ఫిబ్రవరిలో ప్రారంభించిన భారతీయ సొలైజేషన్ ఆఫ్ స్టేట్ రెసిడెన్స్ ప్రాజెక్ట్ పురోగతి ముర్ము పరిశీలించారని రాష్ట్రపతి కార్యాలయం వెల్లడించింది. ముర్ము ఫిజీ పర్యటన అనంతరం న్యూజిలాండ్, తిమోర్ లెస్టేలలో పర్యటించనున్నారు.

## గోదావరి రెండో దశ పనులకు గ్రీన్ సిగ్నల్

>> 2030 నాటికి హైదరాబాద్ తాగునీటి డిమాండ్ 750 ఎంజీడీలకు పెరుగుతుంది. 2050నాటికి 1014ఎంజీడీల నీరు హైదరాబాద్ అవసరం అవుతుంది. అందులోభాగంగా భవిష్యత్ అవసరాలను తీర్చేవిధంగా ఈ గోదావరి ఫేజ్-2ను చేపట్టాలని నిర్ణయించారు. గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ పథకం మొదటి దశ పథకం-1 కింద నగర ప్రజల నీటి అవసరాల కోసం ఎల్లంపల్లి ప్రాజెక్టు నుంచి జలమండలి ఇప్పటికే 10టీఎంసీలు తరలిస్తున్నది. తాజాగా గోదావరి రెండోదశ పథకం ద్వారా మల్లన్నసాగర్ నుంచి మరో 15 శతకోటిఘనపుటడుగుల నీటిని వాడుకొనే అవకాశం ఉంది. 15 టీఎంసీలలో 10టీఎంసీలు నగర ప్రజల తాగునీటి అవసరాలకు పోగా మిగిలిన ఐదు టీఎంసీలు మూసీ నది ప్రక్షాళనకు జంటజలాశయాల పునర్జీవనం చేయడానికి ఉపయోగించనున్నారు. ఈ ప్రాజెక్టు వల్ల రెండు లాభాలు ఉన్నాయి. హైదరాబాద్ ప్రజల దాహార్తి తీర్చడం రెండోది మూసీనది ప్రక్షాళన చేయడం అనే అంశాలు ఇమిడి ఉన్నాయి. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డిపిఆర్‌ను వాప్కొ అనే కంపెనీ సిద్ధం చేసింది.ఇందులో పంప్‌హౌజ్‌లు,సబ్‌స్టేషన్లు, మల్లన్నసాగర్‌నుంచి ఘనపూర్ వరకు 3600 ఎంఎం డయా భారీ పైపులైన్ నిర్మించనున్నారు. అంతేకాదు ఘనపూర్ శామీర్‌పేటవద్ద 780 ఎంఎల్‌డీ సామర్థ్యంతో నీటిశుద్ధికేంద్రాన్ని నిర్మించనున్నారు. ఘనపూర్ నుంచి ముత్తంగి వరకు పంపింగ్ మెయిన్ నిర్మాణం పూర్తిచేయాలని లక్ష్యంగా పెట్టుకొన్నారు.గోదావరి డ్రింకింగ్ వాటర్ సప్లయ్ స్కీమ్‌ఫేజ్-1 ద్వారా 163 ఎంజీడీల నీరు సరఫరా చేస్తున్నారు. ప్రభుత్వం ఆరునెలలోపే నగర అభివృద్ధికి ప్రాధాన్యమిస్తూ తాగునీటి సరఫరా, మురుగు నీటి శుద్ధికి భారీగా నిధులు కేటాయించింది. మొన్న ఎన్నికల ప్రాజెక్టు కోసం రూ. 3849.10కోట్లు కేటాయిస్తే తాజాగా తాగునీటి కోసం మూసి ప్రక్షాళన కోసం జంట జలాశయాలలో పునర్జీవనం కోసం రూ.5560 కోట్లు నిధులు మంజూరు చేసింది.ఇప్పటి వరకు దాదాపు రూ.9410కోట్లు కేటాయించింది,. గతపదేళ్లలో జలమండలికి ఈ స్థాయిలో నిధులు కేటాయించడం ఇదే తొలిసారి.

## తెలంగాణలో విస్తరించనున్న ఆర్సీసిఎం

>> మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్యస్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించింది. ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు.కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు.ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ,ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు అభిప్రాయపడ్డారు.

## కోర్టులో తేలేదాకా.. నిర్ణయం తీసుకోరా?

>> దాఖలు చేసిన వేర్వేరు పిటిషన్లపై జస్టిస్ బి.విజయ్‌సేన్‌రెడ్డి సోమవారం మరోసారి విచారించారు. ఈ సందర్భంగా కోర్టులో పిటిషన్లు పెండింగ్‌లో ఉన్నంత వరకు స్పీకర్ నిర్ణయం తీసుకోరా అని న్యాయమూర్తి ప్రశ్నించారు. దీని పై ఏజీ ఎ.సుదర్శన్‌రెడ్డి సమాధానమిస్తూ, ఇవి రాజ్యాంగపరమైన అంశాలని వాటిని కోర్టులు దాటవేయలేవని పేర్కొన్నారు. పిటిషనర్లు కౌశిక్‌రెడ్డి,కెపి వివేకానందలు స్పీకర్‌కు ఫిర్యాదులు ఇచ్చిన వెంటనే హైకోర్టులో పిటిషన్లు వేశారని తెలిపారు.ఆ వాటిని పరిశీలించడానికి స్పీకర్‌కు తగిన గడువు కూడా ఇవ్వలేదని పేర్కొన్నారు. పిటిషనర్లు స్పీకర్‌పై తీవ్రమైన ఆరోపణలు చేయడం సరికాదని ఏజీ వాదించారు. రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్ నిర్ణయం తీసుకునేదాకా కోర్టులు జోక్యం చేసుకోజాలవని సుప్రీంకోర్టు వెలువరించిన పలు తీర్పులను ఆయన ప్రస్తావించారు. స్పీకర్ నిర్ణయం తీసుకున్న తర్వాత వాటిని సమీక్షించవచ్చని వ్యాఖ్యానించారు. పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాది గండ్ర మోహన్‌రావు వాదనలు వినిపించారు. పిటిషన్లను తీసుకోవడానికి స్పీకర్ కార్యాలయం నిరాకరించిందని గుర్తు చేశారు. హైకోర్టులో పిటిషన్లు దాఖలు చేసిన తర్వాత తీసుకుంటున్నారు. నెల రోజుల తర్వాత కోర్టును ఆశ్రయించినట్లు వెల్లడించారు. ట్రిబ్యునల్‌గా స్పీకర్ నిర్దిష్ట గడువులోగా పిటిషన్లను తేల్చాల్సి ఉందని తెలిపారు. వీటిపై మంగళవారం కూడా వాదనలు కొనసాగాయి.

## ఉపసంహరించుకున్న కవిత

>> డిఫాల్ట్‌బెయిల్ పిటిషన్‌ను ఉపసంహరించుకుంటున్నట్లు వారు తెలిపారు. కాగా లిక్కర్ స్కాంలో కవిత పాత్రపై సిబిఐ ఇ ప్పటికే ఛార్జిషీట్‌ను దాఖలు చేయగా ఇందులో అనేక తప్పిదాలున్నాయని కవిత తరపు న్యాయవాదుల కోర్టుకు తెలిపారు. దీనిని సిబిఐ అధికారులు ఖండించారు. చివరగా సిబిఐ దాఖలు చేసిన ఛార్జిషీట్‌ను సిబిఐ ప్రత్యేక కోర్టు జులై 22వ తేదీన పరిగణలోకి తీసుకుంది. దీనిపై ఈ నెల తొమ్మిదవ తేదీన విచారణ జరగనుంది. సిబిఐ తనపై దాఖలు చేసిన ఛార్జిషీట్ నిర్ణీత వ్యవధిలో కోర్టుకు సమర్పించక పోవడంతో పాటు ఇందులో అనేక తప్పిదాలున్నాయని చెబుతూ కోర్టులో కవిత డిఫాల్ట్ బెయిల్ పిటిషన్ దాఖలు చేసి, అ న్యూహంగా దానిని ఉపసంహరించుకున్నారు.

**కెటిఆర్, హరీష్ రావు తదితరుల ములాఖత్**

ఇదిలావుండగా తీహార్ జైల్లో కవితను బిఆర్ఎస్ నాయకులు కెటిఆర్, హరీష్ రావు, జగదీష్ రెడ్డి, గం గుల కమలాకర్‌లు ములాఖత్‌లో భాగంగా మంగళవారం భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వీరు కవిత యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ధైర్యంగా వుండాలని కవితకు కెటిఆర్, హరీష్ రావు భరోసా ఇచ్చారు.

# పార్లమెంటు రద్దు

>> జనవరిలో ఎన్నికైన పార్లమెంట్‌ను రద్దు చేస్తున్నట్లు నిర్ణయం తీసుకున్నారు' అని అధ్యక్ష కార్యాలయం వెల్లడించింది. అంతేగాక, ప్రతిపక్ష బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ చైర్‌పర్సన్, మాజీ ప్రధాని ఖలీదా జియా కూడా జైలు నుంచి విడుదలైనారు. ఇక, ఆందోళనల నేపథ్యంలో జులై 1 నుంచి ఆగస్టు 5 వరకు అరెస్టయిన వారిని విడుదల చేసే ప్రక్రియను ప్రారంభించినట్లు అధ్యక్ష కార్యాలయం తెలిపింది. ఇప్పటికే చాలా మందిని జైలు నుంచి విడుదల చేసినట్లు పేర్కొంది. పార్లమెంట్ రద్దుతో త్వరలోనే దేశంలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. ఆర్మీ చీఫ్ జనరల్ వకార్-ఉజ్-జమాన్ నేతృత్వంలో ఈ ప్రభుత్వం ఏర్పడనుంది. కొద్ది నెలల్లోనే మళ్లీ ఎన్నికలు నిర్వహించి కొత్త ప్రభుత్వాన్ని ఎన్నుకునే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఈ యేడాది జనవరిలో జరిగిన ఎన్నికలను బిఎన్‌పి, దాని మిత్రపక్షాలు బహిష్కరించిన సంగతి తెలిసిందే. తీవ్ర ఆందోళనల నడుమ జరిగిన ఆ ఎన్నికల్లో షేక్ హసీనా నేతృత్వంలోని అవామీ లీగ్ పార్టీ మరోసారి విజయం సాధించింది. దీంతో ప్రధానిగా హసీనా బాధ్యతలు చేపట్టారు. అయితే, రిజర్వేషన్లకు వ్యతిరేకంగా ఇటీవల జరిగిన ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే ఆమె రాజీనామా చేయాలని సైన్యం అల్టిమేటం ఇచ్చింది. దీంతో పదవి నుంచి దిగిపోయిన హసీనా దేశాన్ని వీడారు. యుకెలక్ష ఆమె ఆశ్రయం కోరినట్లు సమాచారం. ప్రస్తుతం ఆమె భారత్‌లోనే ఉన్న సంగతి తెలిసిందే.

**బంగ్లాదేశ్ ముఖ్య సలహాదారుడిగా నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్**

బంగ్లాదేశ్‌లో రిజర్వేషన్ల అంశం ఏకంగా ప్రధానమంత్రి పీఠానికే ఎసరు పెట్టింది. ప్రధాని పదవికి రాజీనామా చేసిన షేక్ హసీనా.. భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. ఈ క్రమంలోనే సైనిక నియంత్రణలోకి వెళ్లిన బంగ్లాలో తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటైంది. కొత్త ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడిగా నోబెల్ గ్రహీత మహమ్మద్ యూనస్‌ను నియమించనున్నట్లు తెలుస్తోంది. ఆ దిశగా చర్చలు జరుపుతున్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి.

నూతన ప్రభుత్వానికి ముఖ్య సలహాదారుడిగా మహమ్మద్ యూనస్‌ను నియమించాలంటూ నిరసనలు చేస్తున్న విద్యార్థి సంఘాల సమన్వయకర్తలు ప్రతిపాదన తీసుకొచ్చారు. దీనిపై సైనికాధిపతి జనరల్ వకార్-ఉజ్-జమాన్ నిరసన నాయకులతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఆయననే సలహాదారుడిగా నియమించడం దాదాపు ఖాయమంటూ వార్తలు వినిపిస్తున్నాయి.

## యుకె ఆశ్రయం ఇచ్చేదాకా.. భారత్‌లోనే హసీనా!

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనతో బంగ్లాదేశ్‌లో అల్లకల్లోల పరిస్థితులు నెలకొనడంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా పదవి నుంచి వైదొలిగి దేశం వీడిన సంగతి తెలిసిందే. ప్రస్తుతం ఆమె భారత్‌కు రాగా మరి కొంత కాలం ఇక్కడే ఉండనున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హసీనాకు భారత ప్రభుత్వం అనుమతులు ఇచ్చినట్లు తెలుస్తోంది. షేక్ హసీనా రాజకీయ శరణార్థిగా యుకెలో ఆశ్రయం కోరినట్లు సమాచారం. దీనిపై బ్రిటన్ ప్రభుత్వం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. దీంతో యుకె ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చే వరకు ఆమె భారత్‌లో ఉండేందుకు న్యూఢిల్లీలో తాత్కాలిక అనుమతులు ఇచ్చినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. ఈ సమయంలో హసీనాకు భారత్ సంస్థాగతంగా పూర్తి సహకారం అందించనున్నట్లు తెలుస్తోంది.


మెడికల్ ఇన్సూరెన్స్ మీద జీఎస్టీ 18% తొలగించాలని మంగళవారం పార్లమెంటు ఆవరణలో ఆందోళన చేస్తున్న విపక్ష సభ్యులు రాహుల్ గాంధీ, శరద్ పవార్ తదితర ఎంపీలు

## వారం - వర్జ్యం

తేది : 07-08-2024, బుధవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
శ్రావణమాసం, దక్షిణాయనం,
వర్ష ఋతువు, శుక్లపక్షం,
తదియ రా.10.06
పుబ్బ రా.8.29
వర్జ్యం తె.4.37-6.25
దు.ఉ.11.56-12.47
శుభసమయం : ఉ.9.15-9.40,
సా.6.00-7.00
రాహుకాలం - మ.12.00-1.30

## వార్తాఫలం

**మేషం :** ఊహించని విధంగా ఆహ్వానాలు పొందుతారు. ఆర్థిక పరిస్థితి సంతృప్తికరంగా వుంటుంది.

**వృషభం :** సంతానం నూతన అవకాశాలు పొందుతారు. తండ్రి నుండి కీలక సమాచారం అందుతుంది.

**మిథునం:** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. అకారణంగా వివాదాలు ఏర్పడతాయి.

**కర్కాటకం :** రుణబాధలు ఎక్కువై చికాకులు పెడతాయి. సోదరుల నుండి శుభవార్తలు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది.

**కన్య :** వాహనాలు, ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యం తగదు. కీలకనిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**తుల :** ముఖ్యమైన వ్యవహారాలలో విజయం సాధిస్తారు. ఆరోగ్య సమస్యలు తీరుతాయి.

**వృశ్చికం:** స్థిరాస్తి వివాదాలు సోదరుల సాయంతో పరిష్కరించుకొంటారు. వాహన సౌఖ్యం.

**ధనుస్సు:** దీర్ఘకాలిక రుణాలు తీరి ఊరట చెందుతారు. వివాదాలకు దూరంగా వుండండి.

**మకరం:** షేర్లు, భూముల క్రయ విక్రయాలలో లాభాలు పొందుతారు. ప్రయాణాలు.

**కుంభం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. ప్రముఖుల కలయిక.

**మీనం :** దూరప్రాంతాల నుండి వచ్చిన వార్త వల్ల ఆనందం కలుగుతుంది. వస్త్రాలాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# చైనాతో పోటీ పడదాం

>> సిటీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్‌తో పాటు,మెడికల్,టూరిజం,స్పోర్ట్స్, సాఫ్ట్‌వేర్, ఫార్మా విలేజ్‌లను అభివృద్ధి చేస్తామన్నారు. ఈ ఫ్యూచర్ సిటీ రాష్ట్ర అభివృద్ధితో పాటు పరిశ్రమలకు సిరుల పంట పండిస్తుందని అభిప్రాయపడ్డారు. తెలంగాణలో వ్యాపారాలు,పెట్టుబడుల విస్తరణను సులభతరం చేస్తామని సిఎం ప్రకటించారు. అటువంటి సరికొత్త ఆలోచనలతోనే కొత్త పారిశ్రామిక విధానాన్ని రూపొందిస్తున్నట్లు తెలిపారు. సోమవారం న్యూయార్క్ లోని కాన్సులేట్ జనరల్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో వర్కింగ్ లంచ్ అనంతరం ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి వివిధ రంగాలకు చెందిన పారిశ్రామికవేత్తలతో రౌండ్ టేబుల్ సమావేశమయ్యారు. ఫార్మా,ఐటి,టెక్నాలజీ,ఈవీ, బయోటెక్,షిప్పింగ్ రంగాల్లో పేరొందిన కంపెనీలకు ప్రాతినిధ్యం వహిస్తున్న చైర్‌పర్సన్‌లు, సీఈవోలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హైదరాబాద్‌తో పాటు తెలంగాణ రాష్ట్రాన్ని పారిశ్రామికంగా క్లస్టర్లుగా విభజించి,అభివృద్ధి చేసేందుకు రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలు,తెలంగాణ చరిత్రపై ముఖ్యమంత్రి ప్రజంటేషన్ ఇచ్చారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగించారు.

తన మనసులోని మాటలతో పాటు తమ ప్రభుత్వం ఏం కోరుకుంటుందో, తన రాష్ట్ర ప్రజల ఆకాంక్షలేమిటో వెల్లడిస్తానంటూ అందరినీ ఉత్సాహపరిచారు. ముఖ్యమంత్రి హోదాలో ఇది తన మొదటి అమెరికా పర్యటన అని, ఇక్కడి నుంచి వీలైనన్ని పెట్టుబడులు తెలంగాణకు తీసుకెళ్లాలన్నదే తన లక్ష్యమని ప్రకటించారు. తెలంగాణలో అద్భుతమైన మౌలిక సదుపాయాలు ఉన్నాయని,అద్భుతమైన ప్రతిభ సంపద సిద్ధంగా ఉందని అన్నారు. రాష్ట్రంలో పెట్టుబడులకు ముందుకు వచ్చే పెట్టుబడిదారులకు రాష్ట్ర ప్రభుత్వం అత్యుత్తమమైన మద్దతును అందిస్తుందని ప్రకటించారు. నిజాంలు నిర్మించిన 425 సంవత్సరాల పురాతనమైన హైదరాబాద్,ఇంచుమించుగా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాతో సమకాలీనంగా ఉండటం ఆసక్తి రేపుతోందని అన్నారు. అభిరుచితో పాటు అద్భుతమైన దూరదృష్టితో తెలంగాణ ప్రభుత్వం అడుగులు వేస్తుందని, ప్రపంచ పారిశ్రామికవేత్తలందరూ ఒకసారి తెలంగాణకు రావాలని,హైదరాబాద్ నగరాన్ని సందర్శించాలని ముఖ్యమంత్రి ఆహ్వానించారు.

హైదరాబాద్‌లో ఉన్న అనుకూలతలతో పాటు అక్కడున్న అవకాశాలపై చర్చించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని,కలిసికట్టుగా గొప్ప భవిష్యత్తును నిర్మిద్దామని పిలుపునిచ్చారు. తెలంగాణను చైనాకు ప్రత్యామ్నాయ ఉత్పత్తి కేంద్రంగా తీర్చిదిద్దాలనే ముఖ్యమంత్రి దార్శనికతను ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలకు వివరించారు. ప్రపంచంలోనే టాప్ టెన్ సిటీల్లో ఒకటిగా హైదరాబాద్‌ను అభివృద్ధి చేస్తామని,ఆ దిశగా రూపొందించిన భవిష్యత్తు ప్రణాళికలను విశ్లేషించారు.ఈ సమావేశం తెలంగాణలో కొత్త పెట్టుబడులకు మరింత ఊతమిస్తుందని ఆకాంక్షను వ్యక్తం చేశారు. కార్నింగ్ కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ రోనాల్డ్ వెర్క్లెరెన్,కేకెఆర్ పార్టనర్ దినేష్ పలివాల్,సిగ్నా ఇంటర్నేషనల్ పబ్లిక్ పాలసీ హెడ్ ఎక్రమ్ సర్పర్,న్యూజెర్సీ చీఫ్ బిజినెస్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ బిలన నూనన్,సేఫ్‌సీ గ్రూప్ చైర్మన్ ఎస్వీ అంచన్,టిల్మాన్ హోల్డింగ్స్ చైర్మన్ సంజీవ్ అహుజా,అమ్నీల్ ఫార్మా కో సీఈవో చింటూ పటేల్,జేపీ మోర్గాన్ చేజ్ ఈడీ రవి లోచన పోలా, ఆక్వాటెక్ వైస్ ప్రెసిడెంట్(ఫైనాన్స్) సుబ్బారావు,యాక్సెంచర్ ఎండీ అమిత్కుమార్,డెలాయిట్ ఎండీ పునిత్ లోచన్,హాబిట్స్ చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్ వీర బుద్ధి,బీఎన్వై మెల్లన్ ఎండీ అట్లూరి,ఫేస్ యూనివర్సిటీ డీన్ డా.జోనాథన్ హిల్,ఆకుజెన్ చీఫ్ సైంటిఫిక్ హెడ్ అరుణ్ ఉపాధ్యాయ,ఎస్ అండ్ పీ గ్లోబల్ కంపెనీ వైస్ ప్రెసిడెంట్ స్వామి కొచ్చెర్ల కోట, ఇంటర్కాంటినెంటల్ ఎక్స్చేంజ్ ఎండీ అశ్విని పన్సే ఈ సమావేశంలో పాల్గొన్నారు.

## బయో ఫ్యూయల్ హబ్‌గా రాష్ట్రం

>> అంబులేటరీ సైట్‌లను ఈ సంస్థ నిర్వహిస్తోంది. జీవితంలో ఎన్ని సవాళ్లు ఎదురైనా... సంకల్పాన్ని సాధించాలనే పట్టుదలను ప్రదర్శిస్తున్న న్యూయార్క్‌లోని భారత అంధుల క్రికెట్ జట్టు బాలుర జట్టును ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి అభినందించారు.అమెరికా పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి న్యూయార్క్‌లో క్రికెట్ జట్టు సభ్యులతో కాసేపు ముచ్చటించారు. ఈ జట్టును కలుసుకునే అవకాశం రావటం ఎంతో అమ్యూలంగా భావిస్తున్నానని, ఈ టీమ్ ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు.

ఎన్ని అడ్డంకులున్నా ఎదిరించి నిలబడాలనే మానసిక స్థయిర్యాన్ని వాళ్ల నుంచి నేర్చుకోవాలని అన్నారు. ముఖ్యమంత్రి వారితో కాసేపు అప్యాయంగా మాట్లాడారు. భారత అంధుల క్రికెట్ జట్టుకు హృదయపూర్వక శుభాకంక్షలు తెలిపారు. సిఎం రేవంత్‌రెడ్డి అమెరికాలోని న్యూయార్క్ మొదటి రోజు పర్యటన విజయవంతమైంది. ఈ సందర్భంగా పలు కంపెనీలతో సమావేశమై తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ప్రతినిధులతో అవగాహన ఒప్పందాలు కుదుర్చారు. ఈ సందర్భంగా అభిమానులు సిఎం రేవంత్ పర్యటన విజయంపై టైమ్స్ స్క్వేర్ న్యూయార్క్‌లో సంబురాలు చేసుకున్నారు. ఆయన సమావేశాల వీడియోలను,ఫోటోలను టైమ్స్ స్క్వేర్ వద్ద స్క్రీన్లపై ప్రదర్శించారు.

## మూడు జిల్లాల్లో ఇంజినీరింగ్ కాలేజీలు109

>> కాలేజీలు హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లోనే ఉన్నాయి. మిగిలిన 30 జిల్లాల్లో కలిపి కేవలం 30 శాతం కాలేజీలు మాత్రమే ఉన్నాయి. అంటే సరాసరి జిల్లాకొక కాలేజీ మాత్రమే ఉన్నాయి. అయితే ప్రత్యేకంగా చూసుకుంటే కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో ఒక్క ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీ కూడా లేదు. అలాగే నిర్మలన జిల్లాలోనూ, ములుగు జిల్లాలో కూడా ఇంజనీరింగ్ కాలేజీ లేదు. తెలంగాణ రాష్ట్రంలోని 33 జిల్లాల్లో 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. వాటిలో రెండు బ్రౌన్‌ఫీల్డ్ యూనివర్సిటీలు అంటే ఇప్పటికే ఇంజనీరింగ్ కాలేజీలు కొనసాగుతుండగా.. ఆయా ఇంజినీరింగ్ కోర్సులను వారు ప్రారంభించిన ప్రైవేటు యూనివర్సిటీలో అడ్మిషన్లు తీసుకుంటారు. అవికాకుండా అయితే రాష్ట్రంలో 154 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలున్నాయి. వాటిలో హైదరాబాద్‌లో 20 కాలేజీలు, రంగారెడ్డి జిల్లాలో 44 కాలేజీలు ఉండగా.. మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాలో 45 ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. మూడు జిల్లాలోలన కలిపి 109 కాలేజీలు ఉన్నాయి. మొత్తం 154లో 109 కాలేజీలు పోనూ.. మిగిలిన 30 జిల్లాల్లో కేవలం 45 కాలేజీలు ఉన్నాయి. 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలతోపాటు 19 ప్రభుత్వం ఇంజనీరింగ్ కాలేజీలు ఉన్నాయి. మొత్తం 175 ప్రభుత్వ, ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో 1,12,069 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మొత్తం సీట్లలో 69 శాతం సీట్లు కేవలం కంప్యూటర్ సైన్స్, ఐటీ కోర్సుల్లోనే ఉన్నాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2008 లో ఎక్కువ ప్రైవేటు కాలేజీలకి అనుమతులను ఇస్తూ అప్పటి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. దీంతో 2008 తరువాత నుంచి తెలంగాణ, ఏపీ నుంచి నుంచి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించడానికి ఇతర రాష్ట్రాలకి వెళ్లే వారి సంఖ్య గణనీయంగా పడిపోయింది. 2008 వరకు ఉమ్మడి ఏపీలో పదుల సంఖ్యలో ఉన్న ఇంజనీరింగ్ కాలేజీల సంఖ్య వందల్లోకి చేరింది. అయితే ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ రాజధాని కావడంతో.. హైదరాబాద్‌కి చుట్టుపక్కల ప్రాంతాల్లోనే ఎక్కువ ఇంజనీరింగ్ కాలేజీలు వచ్చాయి. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్ చుట్టూ రంగారెడ్డి జిల్లా ఉండటంతో దాదాపు ఎక్కువ సంఖ్యలో రంగారెడ్డి జిల్లాలోనే ఏర్పాటయ్యాయి. ఆ తరువాత 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడింది. 2014 తరువాత నుంచి కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో చేరే విద్యార్థుల సంఖ్య క్రమంగా తగ్గుతూ వచ్చింది. ఏపీ నుంచి వచ్చే విద్యార్థులు తగ్గిపోవడంతో.. రాష్ట్రంలోని కొన్ని ఇంజనీరింగ్ కాలేజీలు మూతపడ్డాయి. దీంతో గతంలో ఉన్న కాలేజీల కంటే ఇప్పుడు కాలేజీల సంఖ్య తగ్గిపోయింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

SINGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 715335
2nd Prize Rs.7000/- 20896
3rd Prize Rs.3500/-
07158 16131 25517 27439 36320
48894 76621 83870 87278 92833
4th Prize Rs.200/-
1657 2185 3261 4007 4114
4232 4604 8064 9006 9057
5th Prize Rs.100/-
0813 0834 1551 2468 2985
4067 4476 4510 4742 4767
6th Prize Rs.50/-
0007 1949 3692 4942 6885 8775
0034 2026 3705 5055 6887 8946
0105 2208 3728 5311 6952 9012
0139 2444 3804 5318 7020 9093
0193 2454 4093 5355 7157 9197
0257 2470 4236 5368 7164 9446
0336 2741 4244 5713 7199 9462
0521 2746 4252 5950 7599 9533
0523 2803 4270 6016 7960 9671
0626 2835 4293 6060 8123 9698
1081 2961 4312 6164 8195 9723
1484 3040 4339 6213 8224 9796
1488 3374 4421 6302 8239 9811
1588 3577 4456 6346 8240 9901
1638 3619 4485 6411 8484 9971
1854 3649 4752 6721 8506
1876 3652 4810 6848 8709

KUIL SERIES Dr No:6
1st Prize Rs.100000/- 131250
2nd Prize Rs.7000/- 05016
3rd Prize Rs.3500/-
02148 25958 39652 40146 47867
69139 69803 77120 93349 98348
4th Prize Rs.200/-
0358 0634 0816 1607 3548
4933 5228 7124 8462 9296
5th Prize Rs.100/-
0111 0242 2003 3573 4559
5330 6356 6370 7208 9211
6th Prize Rs.50/-
0013 1545 2479 4234 5954 8387
0031 1562 2512 4548 6233 8417
0316 1662 2702 4661 6575 8504
0451 1703 2803 4766 6617 8611
0458 1721 3050 4849 6619 8794
0493 1751 3372 4899 6674 8849
0598 1775 3391 5095 6720 8852
0604 1808 3479 5125 6983 8944
0637 1863 3505 5239 7034 8967
0931 1998 3558 5321 7158 9464
0998 2001 3561 5411 7197 9540
1050 2040 3571 5508 7430 9565
1123 2096 3589 5673 7453 9567
1222 2179 3843 5727 7684 9585
1354 2201 3977 5847 7709 9704
1359 2227 4006 5856 8018
1395 2450 4153 5883 8371

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

THANGAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 993830
2nd Prize Rs.7000/- 04906
3rd Prize Rs.3500/-
19176 25013 25442 30552 41295
50658 56376 74086 82721 92753
4th Prize Rs.200/-
0241 0708 0823 1475 2900
4568 5177 6273 7722 9236
5th Prize Rs.100/-
2157 2767 3905 4678 4698
6550 7423 7704 9418 9743
6th Prize Rs.50/-
0045 1765 3773 5341 7006 8573
0076 1846 3820 5393 7244 8674
0268 1847 3863 5499 7371 8779
0282 1880 3920 5646 7398 8833
0288 1926 3929 5743 7437 8948
0375 2398 3933 5767 7525 9044
0416 2486 4051 5807 7679 9172
0464 2532 4159 5936 7698 9193
0491 2609 4204 6155 7730 9331
0492 2646 4336 6218 7743 9356
0973 2699 4352 6505 7769 9400
1030 2953 4363 6757 8006 9404
1177 3099 4464 6801 8048 9789
1214 3147 4475 6837 8227 9815
1264 3229 4686 6865 8283 9856
1460 3552 4865 6924 8302
1576 3725 4934 7004 8426

NALLANERAM SERIES Dr No:6
1st Prize Rs.100000/- 215144
2nd Prize Rs.7000/- 84919
3rd Prize Rs.3500/-
01515 04769 08077 10496 12499
20931 31604 59701 70842 81909
4th Prize Rs.200/-
2488 4203 5212 5320 6268
6627 7634 8836 9174 9367
5th Prize Rs.100/-
0167 1010 3762 4553 4618
5241 5481 7632 8893 9417
6th Prize Rs.50/-
0043 1780 2878 4583 7059 8695
0079 1815 2960 4636 7102 8709
0133 1859 3007 4668 7107 8734
0274 1955 3211 4708 7180 8754
0359 1964 3379 4825 7207 9006
0440 2049 3517 5096 7356 9047
0882 2117 3580 5329 7357 9191
0964 2259 3793 5426 7484 9277
1060 2277 3906 5452 7589 9348
1221 2285 3943 5473 7944 9415
1364 2310 4244 5548 8006 9461
1439 2367 4307 5720 8109 9502
1527 2424 4317 5947 8208 9644
1600 2712 4423 5989 8222 9662
1607 2758 4512 6105 8382 9759
1644 2791 4554 6583 8518
1665 2811 4564 6679 8585

ROSA SERIES Dr No:6
1st Prize Rs.100000/- 841238
2nd Prize Rs.7000/- 07857
3rd Prize Rs.3500/-
00313 03595 10867 15462 16211
17739 32969 50407 64036 69110
4th Prize Rs.200/-
2247 3248 3477 5189 5319
5325 7565 7987 8180 9501
5th Prize Rs.100/-
1382 3692 3935 4685 4761
4909 5068 5676 5912 6600
6th Prize Rs.50/-
0182 1343 3930 5249 6703 8527
0233 1622 3943 5336 6742 8570
0271 1625 4099 5376 6767 8596
0381 1760 4182 5381 6928 8717
0435 2179 4288 5562 6978 8811
0469 2200 4290 5800 7028 8943
0546 2402 4347 5850 7605 9160
0679 2412 4381 5931 7611 9257
0776 2451 4394 6055 7762 9263
0797 2655 4443 6086 7801 9522
0819 2757 4656 6129 7992 9605
0908 2787 4680 6193 8001 9752
1057 3090 4768 6230 8064 9816
1120 3247 4898 6248 8084 9848
1152 3327 5145 6287 8226 9951
1194 3505 5216 6390 8321
1195 3759 5235 6487 8436

DEAR SERIES Dr No:6
1st Prize Rs.100000/- 228301
2nd Prize Rs.7000/- 25648
3rd Prize Rs.3500/-
16279 28300 33291 44768 53819
65933 88414 91676 92917 98031
4th Prize Rs.200/-
0196 2018 2108 3674 4546
4875 6430 7661 7852 8255
5th Prize Rs.100/-
2712 2963 3152 4031 5604
5722 6633 7978 9467 9917
6th Prize Rs.50/-
0035 1421 3731 5276 7012 9090
0061 1561 3787 5324 7203 9092
0107 1970 3904 5558 7219 9220
0135 2158 4161 5659 7249 9337
0322 2292 4259 5743 7294 9421
0505 2363 4295 5832 7350 9440
0528 2458 4346 5883 7516 9496
0628 2555 4356 5896 7560 9543
0803 2670 4379 5980 7973 9645
0824 2725 4406 6120 8019 9688
1047 2787 4572 6175 8119 9703
1069 2914 4584 6242 8197 9857
1128 2929 4593 6428 8693 9929
1157 3244 4594 6453 8905 9935
1158 3368 4606 6707 9039 9957
1328 3435 4827 6748 9065
1332 3518 5035 6756 9081

KUMARAN SERIES Dr No:6
1st Prize Rs.100000/- 422495
2nd Prize Rs.7000/- 43662
3rd Prize Rs.3500/-
02843 22085 24394 25923 27957
43720 55363 64404 67969 91462
4th Prize Rs.200/-
0520 1581 3843 5274 5728
6201 6929 7254 8162 9560
5th Prize Rs.100/-
0086 1084 1708 1920 2905
3660 3847 6456 7757 8824
6th Prize Rs.50/-
0047 1233 2739 4151 5250 7117
0126 1268 2744 4303 5275 7229
0336 1343 2998 4387 5332 8059
0374 1436 3058 4390 5340 8069
0393 1629 3144 4399 5400 8742
0410 1894 3176 4462 5730 8792
0436 2003 3226 4495 5774 8891
0476 2070 3231 4599 5957 9012
0483 2262 3525 4928 6003 9034
0522 2365 3744 5004 6016 9086
0614 2424 3759 5135 6159 9461
0639 2428 3900 5164 6506 9465
0823 2467 3983 5181 6532 9622
0889 2518 4034 5182 6658 9904
1002 2526 4047 5193 6887 9960
1006 2590 4050 5220 6923
1089 2667 4134 5230 6979

VISHNU SERIES Dr No:6
1st Prize Rs.100000/- 543767
2nd Prize Rs.7000/- 17987
3rd Prize Rs.3500/-
01631 23511 26203 46806 47904
49951 53004 86861 87329 91654
4th Prize Rs.200/-
0316 2543 2770 4014 4479
4835 5642 6184 7639 8449
5th Prize Rs.100/-
1842 2078 2169 3379 4214
4543 4926 5443 7514 9559
6th Prize Rs.50/-
0026 1633 3948 5193 6799 8153
0078 1708 3978 5207 6803 8257
0215 2227 4013 5246 6930 8302
0337 2248 4031 5360 7141 8528
0421 2267 4087 5427 7263 8746
0425 2270 4230 5703 7264 8946
0465 2532 4263 5863 7389 9052
0546 2713 4489 5930 7550 9110
0822 2818 4548 6014 7584 9155
1005 3344 4562 6055 7625 9249
1040 3455 4771 6101 7644 9363
1317 3488 4808 6112 7682 9365
1360 3581 4883 6253 7752 9574
1427 3638 4923 6275 7821 9738
1467 3795 4943 6497 7978 9900
1522 3796 5064 6709 8029
1595 3869 5118 6725 8065

THE GOVERNMENT OF BODOLAND
Results of 06/08/2024
M.R.P. ₹.2/-

SWARNALAXMI SERIES Dr No:6
1st Prize Rs.100000/- 672713
2nd Prize Rs.7000/- 94252
3rd Prize Rs.3500/-
15154 15503 26592 37673 48373
48744 59494 61114 72186 83200
4th Prize Rs.200/-
2679 3104 3311 3560 4772
4809 6590 6900 7853 9802
5th Prize Rs.100/-
0457 1541 2680 3254 3680
3782 4824 4974 5223 5607
6th Prize Rs.50/-
0042 1125 2843 4730 6729 8631
0150 1196 2922 4739 6877 8783
0169 1425 2936 5108 6974 8855
0299 1546 2984 5111 7140 8990
0357 1675 3578 5287 7184 8994
0380 1741 3730 5308 7206 9051
0468 1805 3841 5441 7291 9409
0500 1985 3861 5461 7311 9429
0566 2030 3909 5736 7348 9499
0594 2049 4091 6042 7488 9732
0728 2096 4111 6140 7662 9753
0730 2111 4226 6290 7726 9812
0876 2479 4319 6294 7744 9898
0884 2503 4320 6475 8347 9930
0979 2575 4538 6486 8382 9939
0995 2711 4548 6630 8388
1012 2742 4654 6667 8574

LION SERIES Dr No:6
1st Prize Rs.100000/- 469834
2nd Prize Rs.7000/- 93399
3rd Prize Rs.3500/-
14204 25340 25922 36696 47606
58144 58833 69515 71199 82788
4th Prize Rs.200/-
0324 2141 2529 4088 6488
8205 8365 8692 9126 9591
5th Prize Rs.100/-
1502 1773 1961 2176 4720
5359 7967 8158 8977 9106
6th Prize Rs.50/-
0204 1616 3591 4905 6090 8024
0209 1688 3665 4960 6151 8113
0219 1832 3670 5187 6231 8209
0245 1896 3731 5255 6326 8960
0246 1956 3781 5259 6501 8998
0381 2085 3816 5283 6539 9034
0509 2108 3835 5384 6613 9153
0711 2233 3907 5425 6867 9157
0948 2525 3958 5642 6901 9248
1092 2894 4003 5675 7176 9372
1135 2907 4163 5742 7184 9610
1198 3119 4228 5751 7274 9713
1257 3130 4275 5806 7451 9879
1346 3205 4631 5950 7498 9927
1382 3433 4654 5988 7749 9944
1556 3478 4732 6017 7873
1591 3492 4898 6046 7974



# హైదరాబాద్‌లో ట్రైజిన్ ఎఐ ఇన్నోవేషన్ సెంటర్

## ఆరు నెలల్లో కార్యకలాపాలు ప్రారంభం

## 1,000 మందికిపైగా ఉద్యోగాలు, శిక్షణ

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 6:** ట్రైజిన్ టెక్నాలజీస్ కంపెనీ హైదరాబాద్‌లో తమ ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ సెంటర్ నెలకొల్పనుంది. అమెరికా పర్యటనలో ఉన్న తెలంగాణ ముఖ్యమంత్రి ఎ.రేవంత్‌రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు నేతృత్వంలోని అధికారుల బృందంతో ఈ కంపెనీ ప్రతినిధులు ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్రంలో ఏర్పాటు చేయబోయే సెంటర్‌పై ఈ సందర్భంగా చర్చలు జరిపారు. ఈ కంపెనీ డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ స్టార్టప్‌లకు అవసరమయ్యే ఇంటెలిజెన్స్ సొల్యూషన్స్ అందిస్తుంది. హైదరాబాద్‌లో ట్రైజిన్ కంపెనీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇన్నోవేషన్ అండ్ డెలివరీ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించింది. రాబోయే మూడేళ్లలో 1,000 మందికిపైగా ఉద్యోగులను నియమించుకుని శిక్షణను అందిస్తుంది. ఈ కంపెనీ మొత్తం ఆదాయం 150 మిలియన్ డాలర్లకుపైగా ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఈ కంపెనీలో పనిచేస్తున్న 2,500 మందిలో వెయ్యిమంది మన దేశంలో ఉండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో దాదాపు వందమంది ఉన్నారు. మరో ఆరు నెలల్లోనే తమ కార్యకలాపాలను ప్రారంభించనున్నట్లు ఈ కంపెనీ ప్రకటించింది. రెండు దశాబ్దాలకుపైగా ఐక్యరాజ్య సమితితోపాటు అనుబంధ విభాగాలకు ఈ కంపెనీ సాంకేతిక భాగస్వామిగా వ్యవహరిస్తోంది. గత యేడాది నుంచి ట్రైజిన్ కంపెనీ తమ సేవలను అందుకుంటున్నట్లు సంస్థల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వినియోగంతోపాటు ఫలితాలపై విశ్లేషణలు చేస్తోంది. అన్ని రంగాలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా ఎంచుకుంది.

# తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద ఉద్రిక్తత

### కాంగ్రెస్, బిఆర్ఎస్ నేతల మధ్య తుమ్మిళ్ల నీళ్ల పంచాయితీ

### అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు అరెస్ట్.. ఆందోళనకు దిగిన ఇరువర్గాలు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జోగుళాంబ గద్వాల జిల్లా తుమ్మిళ్ల లిఫ్ట్ స్విచ్ ఆన్ కార్యక్రమంలో కాంగ్రెస్- బిఆర్ఎస్ పార్టీల మధ్య ఉద్రిక్తతకు దారి తీసింది. తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద మంగళవారం యుద్ధ వాతావరణం నెలకొన్నది. తుమ్మిళ్ల లిఫ్ట్ నుంచి నీటి విడుదల చేయడానికి అధికారులు స్థానిక ఎమ్మెల్యే విజయుడును ఆహ్వానించారు. అయితే ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్ వచ్చే వరకు ఆగాలంటూ అధికారులు తెలుపడంతో తానెందుకు వేచి ఉండాలని అధికారులను నిలదీసీ మోటార్ల ద్వారా నీటిని విడుదల చేసేందుకు సిద్ధం అయ్యారు. మోటార్లను ఆన్ చేసి అనంతరం అటు నుంచి వెనుతిరిగారు. సుమారు 3గంటలైనా నీళ్ల రాకపోవడంతో ఆగ్రహించి సంపత్‌కుమార్ ఉద్దేశపూర్వకంగానే మోటార్లను ఆఫ్ చేయించారంటూ ఎమ్మెల్యే ఆరోపించారు. ఇదిలా ఉండగా లిఫ్ట్ వద్దకు చేరుకున్న సంపత్‌కుమార్ తాను రాకుండా ఎందుకు మోటార్లను స్విచ్ ఆన్ చేశారంటూ అధికారులపై ఫైర్ అయ్యారు. ఈక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. అధికారంలో ఉన్నది తమ ప్రభుత్వమని తుమ్మిళ్ల లిఫ్ట్ కోసం తాను ఎంతో కృషి చేసినట్లు అధికారులతో మండిపడ్డారు. ఇదిలా ఉండగా మోటార్లను ఆపివేశారంటూ ఎమ్మెల్యే డెలివరీ పాయింట్ వద్దకు చేరుకొని అక్కడే కార్యకర్తలతో బైఠాయించారు. ప్రొటోకాల్ ప్రకారం ఎవరు ఆన్ చేయాలంటూ అధికారులను ప్రశ్నించారు. ఆన్ చేసిన మోటార్లను ఎలా ఆఫ్ చేస్తారని అధికారులను నిలదీశారు. టెక్నికల్ సమస్య వల్ల మోటార్లు ఆఫ్ అయినట్లు అధికారులు చెబుతున్నారని ఎమ్మెల్యే ఆరోపించారు. నీళ్లను విడుదల చేసే వరకు వెనక్కి వెళ్లేది లేదని ఎమ్మెల్యే అక్కడే బైఠాయించారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి ఎమ్మెల్యేను అరెస్ట్ చేశారు. అనంతరం శాంతినగర్ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సంపత్ కుమార్ తీరుపై ఎమ్మెల్యేతోపాటు బీఆర్ఎస్ నాయకులు ఆందోళనకు దిగారు. రైతుల కోసం తాగునీటిని విడుదల చేస్తే కాంగ్రెస్ నాయకులు గేట్లు మూసివేయం దురదృష్టకరమన్నారు. విషయం తెలుసుకున్న సంపత్ కుమార్ అధికారులతో మాట్లాడి తిరిగి మోటార్లను ఆన్ చేయాలని అధికారు లను కోరారు. రైతులకు నీళ్లు వదిలి న్యాయం చేసే వరకు ఇక్కడ నుంచి కదలని లిఫ్ట్ పైలాన్ వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. వెంటనే కలెక్టర్ సంబధిత ఇరిగేషన్ అధికారులతో మాట్లాడి చర్చించి వ్యవసాయ శాఖ మంత్రితో మాట్లాడి సంపత్ కుమార్ అధికారులతో కలిసి ఎట్టకేలకు మోటర్లను ప్రారంభించి నీటికి కిందకు వదిలారు. దాంతో రైతులు పటాకులు కాల్చి సంబరాలు చేసుకున్నారు.



తుమ్మిళ్ల లిఫ్ట్ వద్ద ఆందోళనకు దిగిన ఎఐసిసి కార్యదర్శి సంపత్‌కుమార్, నాయకులు

**మాజీ మంత్రి కెటిఆర్ ఫైర్**

ఇదే విషయై మాజీ మంత్రి కేటీఆర్ స్పందించారు. ప్రజాప్రతి నిధులను అవమా నించడ మేనా ప్రజాపాలనా అంటూ మండిపడ్డారు. ఎమ్మెల్యే విజయుడుపై అధికారుల వ్యవహరించిన తీరును తప్పుబట్టారు. ఎన్నికల్లో ఓడిన నేతలను అధికారిక కార్యక్రమాలకు ఆహ్వానించడం వెనుక కారణం ఏంటని సీఎస్ శాంతికుమారిని ప్రశ్నించారు. ప్రజాప్రతినిధులను కించపర్చేలా తెలంగాణలో ప్రొటోకాల్ మార్చారా అంటూ ఫైర్ అయ్యారు.

# అర్హులైన పేదలందరికీ గృహాలు అందిస్తాం

## మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** హుజూర్‌నగర్ పట్టణంలో అర్హులైన పేద ప్రజల సొంత ఇంటి కల నెరవేరుస్తామని పౌరసరఫరాలు, నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్ నగర్ పట్టణంలోని ఫణిగిరి గట్టు వద్ద నిర్మాణంలో ఉన్న సింగిల్ బెడ్‌రూం మోడల్ కాలనీ ఇండ్లను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ఆదర్శ కాలనీలో 112 ఎకరాలలో 2,160 సింగిల్ బెడ్‌రూం ఇండ్లు దసరా నాటికి పూర్తి చేసి పేదలకు అందిస్తామని అన్నారు. గత బిఆర్ఎస్ పాలనలో ఒక్క పేదవానికి ఇండ్లు ఇవ్వకుండా మాటలతో కాలం గడిపారని అన్నారు. కాంగ్రెస్ మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గంలో 3,500 ఇండ్లు మొత్తంగా 4.05లక్షల ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు ఈ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అన్నారు. మోడల్ కాలనీ ఇండ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత కాంట్రాక్టర్, అధికారులను ఆదేశించారు. అనంతరం ఐటిఐ కళాశాల, ఏటిసి సెంటర్ నిర్మాణ పనులకు భూ మి పూజ చేసి మాట్లాడుతూ విద్యార్థులకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు నియోజకవర్గకేంద్రంలో ఐటిఐ కళాశాల, ఎటిసి సెంటర్‌ను ఏర్పాటు చేస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, హౌసింగ్ అధికారులు, ఆర్డీవో శ్రీనివాసులు, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లను పరిశీలిస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

# లడ్డూ కౌంటర్లలో భక్తులకు సంతృప్తికర సేవలు

## ముడిసరకుల ఉగ్రాణం తనిఖీ

## టిటిడి అదనపు ఇఒ వెంకయ్యచౌదరి

**తిరుమల, ఆగస్టు 6, ప్రభాతవార్తప్రతినిధి:** శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత అంతటి ప్రియమైన స్వామివారి లడ్డూప్రసాదం విక్రయించే కౌంటర్లలో భక్తులకు సంతృప్తికర సేవలందించాలని టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి ఆదేశించారు.

లడ్డూ కౌంటర్లలో సేవలందించే సిబ్బంది, సేవకులు భక్తిభావంతో విధులు నిర్వహించాలన్నారు. కౌంటర్లకు వస్తున్న లడ్డూట్రేలను సరిగ్గా పరిశీలించుకోవాలని, భక్తులకు నాణ్యతగా, పరిమాణం తగ్గకుండా లడ్డూలు అందించాలన్నారు. అనంతరం కౌంటర్లలో లడ్డూట్రేలను, కల్యాణం లడ్డూలను, వడ ప్రసాదాల విక్రయాలను అదనపు ఇఒ పరిశీలించారు. అలాగే లడ్డూప్రసాదాల తయారీకి సంబంధించి ముడిసరుకుల నిల్వ ఉన్న ఉగ్రాణం కూడా ఆయన తనిఖీ చేశారు.జీడిపప్పు, చక్కెర ,ఇతర పదార్థాల నాణ్యతను స్వయంగా పరిశీలించడం విశేషం. ఈ తనిఖీల్లో అదనపు ఇఒ వెంట విఎస్ఒ నందకిశోర్, పోటు ఎఇఒ శ్రీనివాసులు, ఆలయ అధికారులు ఉన్నారు.

# జర్నలిస్టులకు అక్రెడిటేషన్ నిరాకరణ చెల్లదు

## రూల్స్-ఇ ని కొట్టేసిన హైకోర్టు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** చిన్నపత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రెడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రెడిటేషన్ రూల్స్-2016లోని షెడ్యూల్-ఈ ని కొట్టేస్తూ హైకోర్టు ధర్మాసనం తాజాగా తీర్పు వెలువరించింది. చిన్న వార్తా పత్రికలను నాలులు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ వేసిన పిటిషన్‌పై ధర్మాసనం విచారించింది. ఈ పిటిషన్‌పై హైకోర్టు చీఫ్‌జస్టిస్ అలోక్‌అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు విన్న ధర్మాసనం చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ, బీ, సీ, డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో అనేదానిపై సరైన వివరణ లేదని పేర్కొంది. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగిలిన వారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదని తేల్చిచెప్పింది. రెండు నెలల్లో పారదర్శకత, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.

# పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశిక తొలగింపు నిర్ణయాన్ని ఎన్‌సిఇఆర్‌టి వెనక్కి తీసుకోవాలి

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పాఠ్యపుస్తకాల్లో రాజ్యాంగ ప్రవేశికను తొలగించాలనే నిర్ణయాన్ని జాతీయ విద్యా,శిక్షణా మండలి (ఎన్‌సీఈఆర్‌టీ) వెనక్కి తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్ చేసింది. 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాలపై ఉన్న రాజ్యాగ ప్రవేశికను తొలగిం చాలని ఎన్‌సీఈఆర్‌టీ తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆర్‌ఎల్ మూర్తి, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు డిమాండ్ చేశారు. భారత రాజ్యాంగ ప్రవేశిక మన దేశాన్ని సర్వసత్తాక, సోషలిస్టు, లౌకిక ప్రజాస్వామ్య, రిపబ్లిక్‌గా ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలో నివసిస్తున్న పౌరులందరికీ న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం లభించేలా చూడడమే దీని లక్ష్యమన్నారు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడాలని ప్రజల మధ్య సోదర భావాన్ని పెంపొందించాలని రాజ్యాంగ ప్రవేశ కోరుతుందన్నారు. ఎంతో ప్రాధాన్యత కలిగిన ఈ ప్రవేశిక ఎన్‌సీఈఆర్‌టీ పాఠ్యపుస్తకాల నుంచి కనుమరుగై పోయిందన్నారు. ఈ సంవత్సరం ఎన్‌సీఈఆర్‌టీ జారీ చేసిన 3, 6 తరగతులు చెందిన అనేక పాఠ్యపుస్తకాల్లో ప్రవేశిక కనిపిండం లేదన్నారు. ప్రధాన సబ్జెక్టులుగా భావిస్తున్న లాంగ్వేజెస్ పార్యవరణ అధ్యయనాలు వంటి కొన్ని పాఠ్యపుస్తకాల నుండి ప్రవేశికను తొలగించారని మూర్తి, నాగరాజు ఆందోళన వ్యక్తం చేశారు. 2020లో నూతన విద్యావిధానం తీసుకురావడతో ప్రస్తుతం ఎన్‌సీఈఆర్‌టీ ఈ పుస్తకాలను సవరిస్తోందని వారు గుర్తు చేశారు. ఈ ఏడాద 3, 6 తరగతుల పాఠ్య పుస్తకాలను విడుదల చేసిందని.. వాటి రూపకల్పనలో జాతీయ పాఠ్య ప్రణాళిక ఫ్రేమ్ వర్క్‌ను కూడా దృష్టిలో పెట్టుకుందన్నారు.

# బ్రహ్మోత్సవాలకు అందుబాటులోకి వసతి సముదాయం

## మరో ఆరువేల మందికి అత్యాధునిక వసతి

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** రోజురోజుకూ తిరుమలకు వచ్చే భక్తుల సంఖ్య పెరుగుతున్న నేపథ్యంలో సామాన్యభక్తులకు మరింతగా వసతి సదుపాయం కల్పించేందుకు కొండపై నిర్మాణంలో ఉన్న యాత్రికుల వసతి సముదాయం-5(పిఎసి)అక్టోబర్‌లో అందుబాటులోకి రానుంది. ఈ భవనంలో మరో ఆరువేలమంది వరకు యాత్రికులకు వసతి సదుపాయం లభిస్తుంది. ఇప్పటికే తిరుమలలో ఆర్టీసి బస్టాండుకు సమీపంలోనే యాత్రికుల వసతి సముదాయలు పిఎసి 1,2,3 ఉన్నాయి. ఈ సముదాయాల్లో రోజువారీగా 15వేలమంది వరకు ఉచిత లాకర్లు, విశాలమైన హాళ్ళు, బాత్‌రూమ్‌లు, వేడినీటి సౌకర్యం ఉంది. ఇప్పుడు తిరుమలలో వసతి కోసం భక్తులు నానాతంటాలు పడుతుండటంతో 2022వ సంవత్సరంలో అప్పటి టిటిడి ధర్మకర్తలమండలి చైర్మన్ వైవి సుబ్బారెడ్డి దృష్టికి పిఎసి 5 అవసరాన్ని 'వార్త' దిన పత్రిక తీసుకెళ్ళింది.



దీంతో అప్పుడు జరిగిన బోర్డు సమావేశంలో పిఎసి 5 భవనాన్ని నిర్మించేందుకు 98కోట్ల రూపాయలతో రివైజ్ట్ టెండర్లకు ఆమోదించారు.నాలుగు అంతస్థులు వరకు భవనం ఉంటుంది. ఇప్పటికే దాదాపు యాభై శాతం భవన నిర్మాణం పూర్తయ్యింది. ఈ వసతిసముదాయాన్ని అక్టోబర్‌కు అందుబాటులోకి తీసుకువచ్చి శ్రీవారి బ్రహ్మోత్సవాల్లో పట్టువస్త్రాలు సమర్పించేందుకు రానున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేయనున్నారు. ప్రస్తుతం తిరుమలలో అందుబాటులో ఉన్న అతిధిగృహాలు, విశ్రాంతి గృహాలు,కాటేజీల గదులు 7,200వేలవరకు ఉన్నాయి. వీటిల్లో 35-40వేలమంది భక్తులు మాత్రమే వసతి పొందడం సులభమవుతుంది. ఆ పై భక్తులు రద్దీ పెరిగినా యాత్రికుల వసతి సముదాయలు -(పిఎసి1,2,3లలో) మరో 15వేలమంది వరకు మాత్రమే భక్తులకు విశ్రాంతి తీసుకునేందుకు, తమ లగేజీలను ఉచితంగా భద్ర పరచుకునే అవకాశం వుంది. పిఎసి 4 పూర్తిగా కమాండ్ కంట్రోల్ కేంద్రం, లగేజీలు తీసుకోవడం, తిరిగి ఇచ్చే కేంద్రంగా సేవలందిస్తోంది. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు వస్తున్న భక్తుల సంఖ్య ప్రస్తుతం అనహ్యంగా పెరిగింది. రోజువారీగా సరాసరి 90వేలమంది వరకు భక్తులు తిరుమలకు వస్తున్నారు.ఈనేపథ్యంలో పిఎసి 5ను త్వరగా అందుబాటులోకి తీసుకురావాలని ప్రస్తుత టిటిడి ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరి భావిస్తున్నారు. రానున్న దసరా సెలవులు, గోవిందుని సాలకట్ల బ్రహ్మోత్సవాలకు భక్తులకు పిఎసి 5 సేవలు అందుబాటులోకి రానున్నాయి.

# ధూల్‌పేట అడ్డాగా గంజాయి విక్రయం

## 1,000 కిలోల సరకు పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** ఆపరేషన్ ధూల్‌పేటలో భాగంగా ఓల్డ్ సిటీలో జరిగిన తనిఖీల్లో భారీ ఎత్తున గంజాయి పట్టుబడింది. 1,128 కిలోల గంజాయిని పోలీసులు సీజ్ చేశారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అదికారి అంజిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, గప్పానగర్‌కు చెందిన దీపక్ ధూల్‌పేట అడ్డాగా నగరంలో వివిధ ప్రాంతాలకు గంజాయి విక్రయిస్తున్నట్లు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు తనిఖీల్లో భాగంగా అతడిని రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. మంగళవారం ధూల్‌పేటలోని రహీంపురా దగ్గర ఖబర్‌స్తాన్, గాంధీచౌక్, పురానాపూల్ ప్రాంతాల్లో ఎస్‌టీఎఫ్ బృందాలు గంజాయి కోసం తనిఖీలు నిర్వహించి పెద్ద ఎత్తున గంజాయిని సీజ్ చేశారు. ఈ క్రమంలో గంజాయిని విక్రయిస్తుండగా నిందితుడు దీపక్‌ను పట్టుకున్న పోలీసులు, 10 గ్రాముల గంజాయికి రూ.500 ఫోన్‌పే ద్వారా తీసుకుంటుండగా గమనించి అరెస్ట్‌చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న దర్యాప్తు చేపట్టారు. నగరంలోని ఇందిరానగర్ వంటి పలు ప్రాంతాలకు నిందితుడు గంజాయిని సరఫరా చేస్తున్నట్లు వెల్లడించారు.

# మొక్కజొన్నను కాటేస్తున్న కత్తెర పురుగు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మొక్కజొన్నకు తెగుళ్లు సోకుతున్నాయి. ప్రధానంగా ఈ మొక్కలపై కత్తెర పురుగు కాటేస్తుండటంతో రైతాంగం ఆందోళన వ్యక్తం చేస్తోంది.

ఈ సీజనులో మొక్కజొన్న పంటలో తెగులు అధికంగా వ్యాపిస్తోందని వాపోతున్నారు. పురుగు మొక్కజొన్న చెట్టు కాండం లోపలికి ప్రవేశించి అందులోని గుజ్జుతో పాటు, ఆకులను కూడా వదలకుండా తినేయడంతో పంట ఎదుగుదల లేకుండా పోతోందని చెబుతున్నారు. మొక్కజొన్న పంటకు కత్తెర పురుగు సమస్యగా మారిందని, మందులు పిచికారీ చేస్తున్నా వాటిపై ప్రభావం చూపడం లేదని అంటున్నారు. దీని వల్ల పంట దిగుబడిపై తీవ్ర ప్రభావం చూపుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


## పామాయిల్ సాగుకు 67,500 దరఖాస్తులు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పామాయిల్ సాగు నిమిత్తం 67,500 ఎకరాల్లో మొక్కలు నాటేందుకు ఉద్యాన శాఖ దరఖాస్తులు వచ్చాయి. ప్రస్తుత 2024-25లో కొత్తగా లక్ష ఎకరాల్లో ఆయిల్ పామ్‌ను సాగు చేయాలనే లక్ష్యాన్ని కలిగి ఉన్నట్లు ఉద్యాన శాఖ అధికారులు వెల్లడించారు. దీనికి సంబం ధించిన ప్రణాళికను సిద్ధం చేయడం జరిగిందని చెబుతున్నారు. ఇందుకు గాను 18 వేల మంది రైతులు తమ పేర్లను నమోదు చేయించు కున్నారు.

# మీర్‌పేట్ బాలుడి అదృశ్యం కేసు సుఖాంతం

## ఇక్కడ అదృశ్యమై తిరుపతిలో ప్రత్యక్షమైన బాలుడు

**హైదరాబాద్ (సరూర్‌నగర్), ఆగస్టు 6, ప్రభాతవార్త:** హైదరాబాద్ నగర శివార్లలోని మీర్‌పేట్ పిఎస్ పరిధిలో పదమూడేళ్ళ బాలుడి అనుమానాస్పద అదృశ్యం కేసు ఎట్టకేలకు సుఖాంతం అయ్యింది. మీర్‌పేట్‌లో అదృశ్యమైన బాలుడు చివరకు తిరుపతిలో ప్రత్యక్షం అవడంతో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో పాటు పోలీసులు సైతం ఊపిరి పీలు ్చకున్నారు. ట్యూషన్‌కు వెళ్ళాల్సిన బాలుడు తిరుపతి వెంకన్న దర్శనం చేసుకోవాలనే ఉద్దేశ్యంతో ఎవరికీ చెప్పాపెట్టకుండా రైలెక్కి తిరుమలలో దర్శనం చేసుకోవడం గమనార్హం. మొత్తం మీద బాలుడి అదృశ్యం కేసు సినీఫక్కీని తలపించింది. వివరాల్లోకి వెళ్తే.. జిల్లెలగూడ దాసరి నారాయణరావు కాలనీకి చెందిన మధుసూదన్‌రెడ్డి, కవితల రెండవ కుమారుడు మహీధర్‌రెడ్డి (13) ఆదివారం సాయంత్రం ట్యూషన్‌కని బయలు దేరి ఇంటికి తిరిగి రాలేదు. అయితే ఫిర్యాదు అందడంతో సిసి పుటేజీలు పరిశీలించిన పోలీసులకు బాలుడు స్కూటీపై గుర్తు తెలియని వ్యక్తి వెంట వెళ్తుండడంతో కిడ్నాప్ అయ్యాడంటూ ప్రచారం జరిగింది. దీంతో పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. రాచకొండ కమీషనర్ సుధీర్‌బాబు ఆదేశాల మేరకు ఇన్స్‌పెక్టర్ నాగరాజు నాలుగు బృందాలను ఏర్పాటు చేసి బాలుడి కోసం గాలించారు. ఈ నేపథ్యంలో కాచిగూడ రైల్వే స్టేషన్‌లో బాలుడు టిక్కెట్ కొనుగోలు చేస్తున్నట్లు కనిపించడంతో ఆ దిశగా పోలీసులు గాలింపు చేపట్టారు. ఇదిలా ఉండగా తిరుపతి చేరుకున్న బాలుడు మహీధర్‌రెడ్డి అక్కడ తిరుమల వెంకన్న దర్శనం చేసుకొన్న అనంతరం తిరుపతిలో అక్కడి పోలీసుల కంట బడ్డాడు. దీంతో బాలుడిని తిరుపతి ఈస్ట్ జోన్ పోలీస్ స్టేషన్‌కు తరలించిన పోలీసులు కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. విచారణలో తిరుమల వెంకటేశ్వర స్వామి దర్శనం కోసం వచ్చానని తాను జమ చేసుకున్న వెయ్యి రూపాయలతో ఇక్కడికి వచ్చానని బాలుడు వెల్లడించాడు. గతంలో చాలా సార్లు తల్లిదండ్రులతో తిరుపతి వచ్చి స్వామివారిని దర్శించుకున్నట్లు మహీధర్‌రెడ్డి చెప్పాడు. అయితే బాలుడి ఆచూకీ తెలియడంతో ఇంటికి తీసుకురావడానికి కుటుంబ సభ్యులు, పోలీసులు తరలివెళ్ళారు. మొత్తం మీద బాలుడి అదృశ్యం కేసు మలుపులు తిరిగి చివరకు సుఖాంతం అయ్యింది.





తిరుపతి ఈస్ట్‌జోన్ పోలీస్‌స్టేషన్‌లో ఉన్న హైదరాబాద్‌లో అదృశ్యమైన బాలుడు మహీధర్‌రెడ్డి

## ప్రజలు సంతోషంగా ఉండాలి

### అల్లుఅర్జున్ కుటుంబం

**తిరుమల,ఆగస్ట్ 6ప్రభాత వార్తప్రతినిధి:** శ్రీవేంక టేశ్వర స్వామి ఆశీస్సులతో తెలుగు ప్రజలకు శుభాలు కలగాలని ,అందరూ సంతోషంగా ఉండా లని శ్రీవారిని వేడు కున్నట్లు సినీనటుడు అల్లు అర్జున్ సతీమణి స్నేహారెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం పిల్లలలో కలసి ఆమె ఆలయంలోనికి చేరుకున్నారు. స్వామి వారిని దర్శించుకుని, కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# విద్యుత్‌కు పెరిగిన డిమాండ్..10 శాతం తగ్గిన ధరలు

**కరెంటు డిమాండ్‌లో 8.5 శాతం వృద్ధి రేటు**

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** డిమాండ్‌లో అపూర్వమైన పెరుగుదల ఉన్నప్పటికీ ప్రస్తుత సంవత్సరంలో విద్యుత్ ధరలు 10 శాతం మేర తగ్గాయి. ఇంటర్నేషనల్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఇఎ) సమాచారం ప్రకారం ఆర్థిక వృద్ధి, శీతలీకరణ అవసరాల కారణంగా పెరుగుతున్న విద్యుత్ డిమాండ్ కారణంగా ధరలు 2019 సగటు కంటే 40 శాతం ఎక్కువగా ఉన్నాయి. ప్రస్తుత సంవత్సరం తొలి అర్ధ సంవత్సరంలో విద్యుత్ డిమాండ్‌లో గత ఏడాది ఇదే కాలానికి గాను ప్రస్తుత ఏడాది బలమైన 8.5 శాతం వృద్ధిని సాధించిన దేశంలో విద్యుత్ ధరలు 10 శాతం తగ్గుదల చోటు చేసుకుందని అంతర్జాతీయ ఇంధన సంస్థ తన నివేదికలో పేర్కొంది. ఇదే సమయంలో దేశంలో తొలి ఆరు నెలల కాలంలో విద్యుత్ ఎక్స్ఛేంజీల్లో మిగులు ఉన్న విద్యుత్‌ను విక్రయించడం, ఇంధన సరఫరాను పెంచడంతో పాటు, ఉత్పత్తి చేసే యూనిట్ల అధిక లభ్యతను నిర్ధారించేందుకు ప్రయత్నం చేశారు. ప్రభుత్వం, నియంత్రణ అధికారులు తీసుకున్న చర్యల ఫలితంగా విద్యుత్ ఎక్స్ఛేంజీల్లో ఎక్కువ లిక్విడిటీని నమోదు చేయడం విశేషం. దీని ప్రభావంతోనే ధరలపై వత్తిడి తగ్గినట్లు వెల్లడించింది. ఏది ఏమైనప్పటికీ ధరలు 2019తో పోల్చితే సగటు కంటే 40 శాతం ఎక్కువగా ఉండటం గమనార్హం. ఎక్స్ఛేంజీలో 2023లో విద్యుత్ ధరలు 4 శాతం తగ్గి మెగావాట్ గంటకు 5,540 రూపాయలకు లేదా యూనిట్ 5.50 రూపాయలకు పడిపోయాయి. అయితే 2019లో దాదాపు రెట్టింపుగా ఉన్నాయి. డిమాండ్ పెరుగుదల కారణంగా గట్టి సరఫరా పరిస్థితి ధరలను పెంచిందని స్పష్టం చేసింది. ఇక దేశంలోనే అతిపెద్ద పవర్ ఎక్స్ఛేంజ్ అయిన ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ అధికారవర్గాలు వెల్లడించినవ వివరాల ప్రకారం 2023లో అత్యధికంగా విద్యుత్ విక్రయంలో సగటు మార్కెట్ క్లియరింగ్ ధర యూనిట్‌కు 5.51 రూపాయలగా ఉంది. అయితే ప్రస్తుత క్యాలెండ్ సంవత్సరంలో పవర్ ఎక్స్ఛేంజ్ ధరలు సాపేక్షంగా స్థిరంగా ఉండటమే కాకుండా తగ్గాయి. ఎక్స్ఛేంజ్‌లో 2023లో యూనిట్ ధర 6.08 రూపాయల నుండ 20 శాతం క్షీణించి ఈ ఏడాదిలో 4.89కి పడిపోయాయి.

# దుర్గమ్మను దర్శించుకున్న ఎపి ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్‌కుమార్

**ఇంద్రకీలాద్రి, ఆగస్టు 6, ప్రభాతవార్త :** ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానంలో కొలువైన శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దర్శనార్థమై రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ పియూష్ కుమార్ దంపతులు, అలాగే నంధ్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా రాగా, వారిని ఆలయ ఈవో కెఎస్ రామారావు ఆలయ మర్యాదలతో స్వాగతించారు. శ్రీస్వామి అమ్మవార్ల దర్శనానంతరం వేదపండితుల ఆశీర్వచనం చేసి అమ్మవారి చిత్రపటం ప్రసాదములు అందచేశారు.

**ధర్మపథంలో అలరించిన గాత్రకచేరి :** ఆలయంలో ధర్మపథం వేదికపై మంగళవారం విజయవాడకు చెందిన శ్రీరామ సంగీత అకాడమీ వారి బృందం భజమానస విఘ్నేశ్వర, అంబవాణి, శ్రీహరి హృదయాలయే, జయజయ దుర్గే, భోశంభో శివ శంభో, చక్కని తల్లికి, నిత్య పూజలివిగో, జనని జనని జననీ, సామగాన లోలనే, నమోనమో లక్ష్మీ నరసింహా, పాహిమా శ్రీ రాజరాజేశ్వరి, భాగ్యదా లక్ష్మీ, ఇతడే అతడు కాబోలు, బంధాల మహాలక్ష్మి, ప్రణవంలో కొలువైన కీర్తనలను వినుల విందుగా గాత్ర కచేరి నిర్వహించారు.



ఎపి ఆర్థికశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ పీయూష్ కుమార్ దంపతులకు అమ్మవారి చిత్రపటం అందిస్తున్న ఇఒ

**ఇంద్రకీలాద్రి అభివృద్ధిపనుల పరిశీలన :** ఇంద్రకీలాద్రి శ్రీదుర్గా మల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అభివృద్ధి పనుల పరిశీలనలో ఆలయ ఇఒ కెఎస్ రామారావు ఆలయ ఇంజినీరింగ్ అధికారులు ఇఇ లింగం రమాదేవి మరియు సిబ్బందితో కలిసి కొండ క్రింద జరుగుతున్న ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించి, పనుల స్టేటస్ అడిగి తెలుసుకుని భక్తుల సౌకర్యార్థం పనులు త్వరగా పూర్తి చేయవలసినదిగా సూచించారు.

జీవితంలో సంతృప్తిపడడం నేర్చుకున్న వ్యక్తి ఎప్పుడూ ఆనందంగానే ఉంటాడు.

-జార్జ్ ఇలియట్

# రక్తసిక్తమవుతున్న రహదారులు

యుద్ధానికి వెళ్తున్న వీరుడు విజయమో, వీర స్వర్గమో అన్నట్లుగా కదనరంగంలోకి దూకుతాడు. అయితే యుద్ధంలో విజయం సాధించి తిరిగిరావడమో లేక పోరులో అమరుడు కావడమో జరుగుతుంది. అలా యుద్ధంలో అసువులు బాసినా, దానికి ఒక లక్ష్యం, అర్థం పరమార్థం ఉంటుంది. వీటన్నింటిని మించి దేశంకోసం ప్రాణాలు త్యాగం చేశాడనే మాటలకు అందని సంతృప్తి ఉంటుంది. మన దేశంకోసం యుద్ధంలో అసువులు బాసిన వీరజవానులను ఇప్పటికీ మననం చేసుకుంటూనే ఉంటాం. అలాగే దేశంకోసం పోరాటాల్లో అసువులు బాసిన మన నేతలకు జోహార్లు అర్పిస్తూనే ఉంటాం. కానీ ఏ లక్ష్యంలేదు. పోరాటమూ లేదు. ఏ కార్యసిద్ధి సాధించే ప్రయత్నం లేదు. అన్నెం పున్నెం ఎరుగని వేలాదిమంది అమాయకులు రోడ్డుప్రమాదాలకు బలైపోతున్నారు. లక్షలాది మంది అంగవికలురుగా మారి కుటుంబానికి భారమై జీవితాంతం నరకం అనుభవిస్తూ జీవచ్ఛవంలా బతుకీడుస్తున్నారు. మొన్న ఆదివారం స్నేహితుల దినోత్సవం ఒక్కరోజు తెలంగాణాలో జరిగిన వేరువేరు రోడ్డుప్రమాదాల్లో ఆరుగురు యువకులు మరణించారు. ఈ ఆరుగురు 22 ఏళ్లనుండి 27 ఏళ్ల లోపువారే. స్నేహితుల దినోత్సవం జరుపుకొనేందుకు వెళుతూ రోడ్డు ప్రమాదంలో అసువులు బాసారు. ఆ కుటుంబాలకు అంతులేని విషాదం మిగిల్చారు. ఇలా ఒకరో ఇద్దరోకాదు. ఒకరోజో, రెండు రోజులో కాదు. యేటా వేలాది మంది అసువులు బాస్తున్నారు. నిత్యం రోడ్లు రక్తసిక్తం అవుతున్నాయి. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే 2001 నుంచి 2020వరకు తొంభైఆరులక్షల అరవైరెండు వేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకుంటే ఇరవైమూడు లక్షల ఇరవైఐదువేల మంది మృత్యువాతపడినట్లు అధికార రికార్డులు వెల్లడిస్తున్నాయి. క్షతగాత్రుల సంఖ్య ఎన్ని లక్షల్లో ఉంటుందో అంచనాకే అందదు. రోడ్లపై ఏర్పడిన గుంతల కారణంగా గత నాలుగేళ్లలో ఇరవైతొమ్మిదివేల రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయి. దీనికితోడు ఇటీవల కాలంలో రోడ్లపక్కన నిలుపుతున్న వాహనాలు భారీ ప్రమాదాలకు చోటు ఇస్తున్నాయి. కేంద్ర, రవాణాజాతీయ రహదారుల మంత్రిత్వశాఖ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం రోడ్లపై నిలిపిన వాహనాల కారణంగా 2021లో పదకొండువేల ఆరువందలకుపైగా ప్రమాదాలు జరిగితే దాదాపు నాలుగువేల తొమ్మిదివందలకుపైగా అసువులు బాసారు. 2022 నాటికి అవి పద్నాలుగువేల నూటముప్పైకిపైగా ప్రమాదాలు పెరగగా ఆరువేలమందికి పైగా మృతిచెందారు. గత పదేళ్లలో ఇలాంటి ప్రమాదాలు యాభైవేలకుపైగా ఉండవచ్చునని అధికార అంచనాలను బట్టే తెలుస్తున్నది. వాహనాలు నిర్లక్ష్యంగా, నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ కారణంగా ప్రధానంగా తమిళనాడు, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్ర, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తదితర రాష్ట్రాల్లో ఎక్కువగా చోటు చేసుకుంటున్నాయి. ముఖ్యంగా రాత్రివేళలో రోడ్లపక్కన ఎలాంటి సంకేతాలు లేకుండా నిలిపిన వాహనాలు కన్పించక చోదకులు నేరుగా పోయి ఢీకొడుతున్నారు. ఈ ప్రమాదాల్లో ప్రాణాలు కోల్పోతున్నవారిలో అరవై శాతం దాకా పద్దెనిమిది నుంచి ముప్పైఐదేళ్ల ఉన్నవారే. ఈ ప్రమాదాలను నియంత్రించి మరణాల సంఖ్యను తగ్గించేందుకు ప్రపంచవ్యాప్తంగా ప్రయత్నాలు జరుగుతున్నాయి. 2010-2021మధ్యకాలంలో ప్రపంచవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాల మరణాలు ఐదు శాతం మేర తగ్గాయి. సగటున యేటా పదిలక్షలకుపైగా దిగివచ్చినట్లు ప్రపంచ ఆరోగ్యసంస్థ నివేదికలు వెల్లడిస్తున్నాయి. మొత్తం 108 ఐక్యరాజ్యసమితి సభ్యదేశాల్లో రహదారి ప్రమాదాలు తగ్గుముఖం పడుతున్నాయి. కానీ భారత్‌లో మాత్రం అదే కాలానికి పదిహేను శాతానికి పెరిగిపోయాయి. లక్ష్యసాధనకు తీసుకోవాల్సి న చర్యలకు అడుగులు పడకపోవడంతో ప్రమాదాలు తగ్గడం అటుంచి పెరిగిపోతున్నాయి. ప్రమాదాలకుగురై ప్రాణాపాయస్థితిలో సకాలంలో ప్రాథమిక చికిత్స అందక మృత్యువుతో పోరాడి రోడ్లపైనే ప్రాణాలు వదులుతున్న అభాగ్యులు ఎందరో ఉన్నారు. అమెరికాలో రోడ్డు ప్రమాదాలకు గురైన ప్రతి రెండువందల మందిలో ఒకరు మరణిస్తుంటే భారత్‌లో ప్రతి ఆరుగురిలో ఒకరు మరణిస్తున్నట్లు అధికార వర్గాలు అంగీకరిస్తున్నాయి. ప్రమాదాలవల్ల ఆర్థికంగా భారీ నష్టం జరుగుతున్నది. దేశంలో 2019లో జరిగిన రోడ్డు ప్రమాదాల కారణంగా దాదాపు రెండు లక్షల కోట్ల రూపాయల మేర నష్టం వాటిల్లినట్లు భాష్ ఇండియా అధ్యయనంలో వెల్లడించింది. ఈ ప్రమాదాల నివారణకు ఏ చర్యలు తీసుకోవడం లేదని చెప్పడం లేదు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపడుతూనే ఉన్నాయి. ఇక కేంద్ర ప్రభుత్వం కూడా 2005లోనే రహదారి భద్రత ట్రాఫిక్ నిర్వహణ అంశంపై ఎస్‌సుందర్ నేతృత్వంలో కమిటీని నియమించింది. దేశవ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆ కమిటీ 2007లో ఒక నివేదికను సమర్పించింది. అప్పుడే ఎనభై శాతం డ్రైవర్ల నిర్లక్ష్యం, మద్యం సేవించడం ద్వారా జరుగుతున్నాయని ఆ నివేదికలో స్పష్టంగా పేర్కొంది. ఆ తర్వాత కూడా కమిటీలు ఎన్నో వచ్చాయి. చట్టంలో కూడా మార్పులు చేశారు. భారీ జరిమానాలు విధిస్తున్నారు. అయినా ఇవేమీ ఆపలేకపోతున్నాయి. మద్యం ద్వారా ఆదాయాన్ని పెంచుకునేందుకు ఎక్కడపడితే అక్కడ షాపులను అనుమతించారు. రహదారుల వెంట కూడా మద్యం షాపులు డ్రైవర్లను మత్తులో ముంచుతున్నాయి. మద్యం ద్వారా జరుగుతున్న ఈ అనర్థాన్ని పాలకులు గుర్తించినా ఆదాయం ఆశలో పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదాయమే లక్ష్యంగా వ్యవహరించడం మాని మానవతా దృష్టితో ఆలోచించాలి.



కట్టెలు కొట్టేవాడు వచ్చినా చెట్టుతన నీడను ఇచ్చినట్లే, మీ ఇంటికి శత్రువు వచ్చినా ఆతిథ్యం ఇవ్వాలి.

మహాత్మాగాంధీ



గొప్పవాళ్లను కీర్తించడం సులువు, వాళ్లను అనుసరించడం చాలా కష్టం.

సర్వేపల్లి రాధాకృష్ణన్

## ప్రజావాక్కు



### ఆశ్చర్యపరచిన బకెట్ దృశ్యం

దేశ రాజధానిలో నూతనంగా నిర్మించిన పార్లమెంట్ భవనంలో కారుతున్న వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు బకెట్ పెట్టిన దృశ్యాలు సామాజిక మాధ్యమాలలో, పత్రికలలో చూసి దేశ ప్రజలు ఆశ్చర్యానికి గురవుతున్నారు. బకెట్ పెట్టిన దృశ్యం దేశ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉంది. ఈ ఫొటో బయటికిరాకుండా చూసిఉంటే బాగుండేది. రూ. 862 కోట్ల వ్యయంతో నిర్మించిన భవనంపైకప్పు నుంచి నీరు రావడానికి కారణం ఏమిటి? దీని నిర్మాణ క్రతువులో పాల్గొన్నది గొప్ప ఇంజినీర్లే కదా! మరి వర్షపు నీరు లోపలికి వచ్చే విధంగా లోపం ఎక్కడ జరిగింది. ఆ నీరుకు కారణం చిన్నదేనని, వెంటనే సరిచేశామని లోక్‌సభ సచివాలయం నుంచి ప్రకటన వచ్చింది.

-చల్లా ఉమాదేవి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సౌకర్యాలు కల్పించాలి

మనిషి తానుపనిచేస్తున్న సంస్థలో కూర్చొని పని చేసినప్పుడు అత్యంత ఉత్సాహంగా పని నిర్వహించి ఆ వ్యవస్థకు లాభాలు చేయడానికి శ్రమించి శక్తి యుక్తులను ధారపోసి తన వంతు బాధ్యతగా తోడ్పడి తద్వారా పనికి తగిన వేతనం ఆశిస్తాడు. కానీ ఈ ఆధునిక సాంకేతిక యుగంలోనూ చిత్రవిచిత్రమైన పరిస్థితులు నెలకొనిఉన్నవి సూపర్ మార్కెట్లలో మెడికల్ షాపులు హోటళ్లలో మరీ ముఖ్యంగా పెట్రోల్ పంపుల్లో గంటలతరబడి నిలుచోని పనిచేస్తున్నారు. ఇది సహజ న్యాయసూత్రాలకు ఆరోగ్యానికి , కార్మిక చట్టాలకు వ్యతిరేకంగా ఉంటుంది. ఈ వైజ్ఞానిక సాంకేతిక యుగంలో ఇలాంటి వ్యవస్థల్లో పనిచేస్తున్న వారికి నిర్దిష్ట పనిగంటలు ఆరోగ్యవంతమైన సౌకర్యాలులేకపోవడం ఎంతో బాధాకరం.

-దండంరాజు రాంచందర్‌రావు, హైదరాబాద్

### ఎపిఎంఎస్ సొసైటీను రద్దు చేయాలి

ఎపిఎంఎస్ సొసైటీ ఆధ్వర్యంలో ఎపి మోడల్ స్కూల్స్‌ను కేంద్ర ప్రభుత్వ ప్రాయోజిత కార్యక్రమం నుండి వేరు చేసిన సందర్భంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలో తీసుకొని విధాన నిర్ణయాల ద్వారా విలీనం చేసింది. విలీనం తర్వాత, ప్రస్తుతం మనుగడలో లేని మోడల్ స్కూల్స్ రద్దు అయినట్టే. కనుక రీవైజ్డ్ సర్వీస్ రూల్స్, కారుణ్య నియామకాలు విధానంతో భవిష్యత్తులో న్యాయపరమైన చిక్కులు రాకుండా సొసైటీని రద్దు చేయాలి.

-బి.సురేష్, ఆంధ్రప్రదేశ్

### సిబ్బందిని నియమించాలి

భారతదేశంలో తరచుగా రైలు ప్రమాదాలు జరుగుతున్నాయి. నిత్యం ప్రమాదాలు చోటుచేసుకోవడం ప్రయాణికులతోపాటు రైలు కార్మికులనుఆందోళనకు గురిచేస్తోంది. ప్రమాదాల ఫలితంగా మరణాలు, తీవ్ర గాయాలు, ప్రజాఆస్తులు విపరీతంగా నష్టపోతాయి. అసలు కారణాన్ని గుర్తించకముందే లోకో పైలట్లు, స్టేషన్ మాస్టర్లు, రైలు మేనేజర్లు సిగ్నలింగ్ సిబ్బంది మొదలైన వాటితోసహా రైల్వే కార్మికులను బలిచేస్తున్నారు. జూన్ 17, 2024న పశ్చిమబెంగాల్‌లోని రంగపాణి, చత్తర్ హాట్‌స్టేషన్‌ల మధ్యకాంచనజంగా ఎక్స్‌ప్రెస్‌నుగూడ్స్ రైలు ఢీకొట్టింది. గూడ్స్ రైలు లోకోపైలట్ ఎక్స్‌ప్రెస్ రైలు మేనేజర్ 14 మందిప్రయాణికులు మరణించారు. దాదాపు 50మంది గాయపడ్డారు. ప్రతి కంపెనీ వేర్వేరు సాంకేతికతను తీసుకువస్తుంది. రైల్వే అధికారులు భద్రతాకేటగిరి కార్మికులపై తీవ్ర ఒత్తిడి రైల్వే ప్రమాదాలకు ప్రధాన కారణం. పనిఒత్తిడిని తగ్గించేందుకు రైల్వేలలో భద్రతా విభాగంలో ఖాళీగా ఉన్న అన్ని స్థానాలను భర్తీ చేయాలి.

-ఆళవందార్ వేణుమాధవ్, హైదరాబాద్

### రైతు భరోసా పథకం అమలు చేయాలి

ఎన్నికల ప్రచారంలో ఎకరాకు 7500 రూపాయల చొప్పున రైతు భరోసా పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చిన రేవంత్ రెడ్డి ఖరీఫ్ సీజన్ మొదలై మూడు నెలలు కావస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయం అందించకపోవడంతో రైతులు పెట్టుబడి కోసం వడ్డీవ్యాపారులను ఆశ్రయిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే రైతు భరోసా నిధులు విడుదల చేసి పెట్టుబడి సాయం అందించాలి.

-బూరుగుపల్లి కృష్ణయాదవ్, హైదరాబాద్

### విద్యార్థులకు కారం అన్నమా?

మూసి ప్రక్షాళనకోసం ప్రభుత్వం వేల కోట్లు అప్పులు చేస్తుంది. కానీ రాష్ట్రంలో ఇంకా కొందరు పేదలు ఆకలితో అలమటిస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. ఇటీవల నిజామాబాద్‌లో ప్రభుత్వ పాఠశాలలోపిల్లలు మధ్యాహ్నభోజనంలో అన్నంలో కారంఉప్పు కలిపితింటున్న దృశ్యం కలిచివేసింది. సర్కారు బడులను ప్రక్షాళన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం గట్టి కృషి చేస్తుంది. కానీ ఆ బడులలో కనీస సదుపాయాలు సౌకర్యాలు ఏర్పాటు చేయాలి. ముఖ్యంగా పిల్లలకు మంచి ఆహారం, తాగునీరు, టాయిలెట్స్ వంటి వసతులు కల్పించాలి. అప్పుడే పిల్లలు సర్కారు బడికి వెళ్లేందుకు ఆసక్తి చూపుతారు.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# చేనేత రంగానికి చేయూతనివ్వాలి

**పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పిస్తూ ఆర్థికరంగం మీద భారం పడకుండా మనగలిగే సామర్థ్యం చేనేతరంగానికి ఉంది. చేనేత రంగం వృద్ధి చెందడంవల్ల ప్రభుత్వం చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ వృద్ధిరేటు సాధించవచ్చు. తెలంగాణలో చేనేత రంగ అభివృద్ధికి సానుకూల రాజకీయ దృష్టికావాలి. చేనేత రంగంలో ప్రభుత్వ పెట్టుబడులు పెరగాలి. కనీసం రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరగాలి. చేనేతకు అవసరమైన రుణాలు బ్యాంకులద్వారా పావలావడ్డీకి అందించాలి. చేనేత రంగంపట్ల గత ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఇప్పటి ప్రభుత్వమైనా చేనేతను నిలబెట్టాలి. బలోపేతం చేయాలి.**



డా॥ చిక్కాదేవదాసు

భారతదేశ గ్రామీణ కుటీర పరిశ్రమలలో చేనేత రంగం వ్యవసాయ రంగంతో ముడిపడి ఉంది. పత్తి పండించడం నుండి వస్త్ర తయారీలో అనేక దశల్లో ప్రత్యక్షంగా పరోక్షంగా అనేకమంది జీవనోపాధి పొందుతున్నారు. స్వాతంత్ర్యం నాటికి చేనేత కుటుంబాల సంఖ్య కోటికిపైగా ఉండేది. 1970 నాటికి అదినాలుగు కోట్లకు పెరిగింది. ఆ తర్వాత క్రమేపీ చేనేతకు, చేనేత కార్మికులకు కష్టకాలం మొదలైంది. యంత్రాలతో కూడిన మిల్లులు రంగంలోకి దిగి పాలిస్టర్, టెరికాట్ ఉత్పత్తులను ప్రారంభించడం ద్వారా క్రమేపీ చేనేత వస్త్రాలకు ఆదరణ తగ్గింది. అధునాతన యంత్రాలు వాడటం వలన జౌళిరంగం చేనేత రంగాన్ని దాటి ముందడుగు వేయడం వలన నేడు చేనేతపై ఆధారపడిన లక్షలాది కుటుంబాల పరిస్థితి దయనీయంగా మారింది. వృత్తిపై కొత్తతరం ఆసక్తి చూపించడం లేదు. దేశంలో జరిగే దుస్తుల విక్రయాల్లో చేనేత వాటా 9శాతమే. మిగతా 91శాతం మిల్లు యంత్రాలపై తయారైనవే. దేశ వస్త్ర ఉత్పత్తుల్లో తెలంగాణలో తయారయ్యే వస్త్రాలకు ప్రత్యేకస్థానం, ప్రాధాన్యం ఉంది. అగ్గిపెట్టెలో అమరే ఆరుగజాల చీరను ప్రపంచానికి అందించిన ఘనత తెలంగాణది. కుట్టులేని అంగీలు, కటింగ్ లేని గాంధీ టోపీ స్వాతంత్ర్య పోరాటానికి అందించిన ఘనత తెలంగాణ నేతన్నది. పలురకాల నాణ్యమైన ఉత్పత్తులు రాష్ట్ర నేతన్న నైపుణ్యానికి ప్రతిబింబం. దేశానికి తలమానికం. తెలంగాణ రాష్ట్రంలో చేనేతన్నల జీవితాలు అత్యంత దుర్భరంగా, దయనీయంగా మారిపోయాయి. లక్షలాది చేనేత కార్మికులకు జీవాధారమైన చేనేత రంగాన్ని గత ప్రభుత్వం, పాలకులు పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ప్రతిసారి ఎన్నికలప్పుడే చేనేతకు చేయూతనిస్తామని మాటలతో మోసంచేసి ఓట్లు, సీట్లు దండుకునేవారు. ఆ తర్వాత ఇచ్చిన హామీలు అమలు చేసిన దాఖలాలు లేవు. బడ్జెట్లో చేనేతరంగానికి నిధులు కేటాయించకపోవడం చేత కార్మికుల సంక్షేమాన్ని పట్టించుకోకపోవడం వల్ల ఎందరో చేనేత కార్మికులు చేతినిండా పనిదొరకక వీధినపడి ఆకలి చావులకు, ఆత్మహత్యలకు గురయ్యారు. గత పాలకుల అలసత్వం, అవినీతి వివక్షతో చేనేత రంగం సమస్యల సుడిగుండంలో చిక్కుకున్నది. ప్రభుత్వం నుంచి సరైన ప్రోత్సాహకాలు అందకపోవడం వల్ల చేనేత కార్మికులకు చేతినిండా పనిదొరకక, నేసిన బట్టకు గిట్టుబాటుధర రాక ఆకలి చావులు, ఆత్మహత్యలతో చేనేత పరిశ్రమ క్షీణించింది. తెలంగాణ రాష్ట్రసాధన ఉద్యమంలో చేనేత కార్మికులవర్గం క్రియాశీలక పాత్ర పోషించింది. తెలంగాణ వస్తే తెలంగాణ సంస్కృతిలో భాగమైన చేనేత పరిశ్రమ రక్షించబడుతుందని, ఉపాధి, కరవు, వస్తులు, వలసలు, ఆకలి చావులు, ఆత్మహత్యలు ఉండవని ఆశించి, ఆకాంక్షించి పెద్దఎత్తున తెలంగాణ ఉద్యమంలో చేనేత కార్మికులు పాల్గొన్నారు. చేనేత కార్మికుల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడనే ఉంది. తొమ్మిది సంవత్సరాల కాలంలో 400మందికిపైగా చేనేత కార్మికుల ఆత్మహత్యలు, ఆకలి చావులు. దీనికి కారణం తొమ్మిదేళ్ల పాలనలో చేనేత రక్షణ కోసం ప్రభుత్వంచేసింది ఏమీలేదు. చేనేత కార్మికులు చేసిన పనికి గిట్టుబాటు కూలీలేకపోవడం సంక్షేమం విస్మరించడం. తెలంగాణ రాష్ట్రంఏర్పడిన తర్వాత తొమ్మిదిసార్లు శాసనసభలో బడ్జెట్ ప్రవేశపెట్టినా చేనేతరంగానికి మొండి చేయి చూపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత చేనేత రంగానికి ఎన్నో పథకాలు ప్రవేశపెట్టినప్పటికీ వాటిని అమలుపరచడంలో నోటితో చెప్పి నొసటితో వెక్కిరించినట్టుగా ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. తొమ్మిదేళ్ల పాలనలో తెలంగాణ రాష్ట్రంలో ఏజిల్లాలో గాని, మండలంలో గాని ఎక్కడ



గాని ఒక్క టెస్కో షోరూమ్ ఏర్పాటు చేయలేదు. చేనేత సహకారసంఘాల్లో 2013లో ఎన్నికైన పాలకవర్గమే ఇంకా కొనసాగుతూనే ఉండడం వలన ఎన్నికలు నిర్వహించకపోవడం వలన వాటి పరిధిలో చేనేత కార్మికులకు చేయూతకరవై అనేక సంఘాలు నష్టాల్లో కూరుకుపోయి, కార్యకలాపాలు నిలిచిపోయాయి. ఈసంఘాలు నిర్వీర్యం చేసే కుట్రలో భాగంగా గత ప్రభుత్వం కొత్తచేనేత, మరమగ్గాల కార్పొరేషన్ ఏర్పాటు చేసినప్పటికీ విధివిధానాల్లో స్పష్టత లేకపోవడం వలన చేనేత కార్మికులను మరోసారి మోసం చేసింది. చేనేత కార్మికుడు చనిపోయిన తర్వాత ఇచ్చే చేనేత బీమా పథకాన్ని ప్రవేశపెట్టినప్పటికీ చేనేత కార్మికులు బతికుండగానే 'చేనేత బంధు' ప్రకటించి తక్షణమే పది లక్షల రూపాయలు అమలుచేస్తే ఆర్థికంగా నిలదొక్కుకొని ఆత్మగౌరవంతో బతకగలరని పలుమార్లు విజ్ఞప్తులు చేసినా ప్రభుత్వం అమలుపరచలేదు. చేనేతలకు సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలి. ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ మిషన్ ఏర్పాటు చేయాలి. ప్రతి చేనేత కార్మికుడికి ప్రభుత్వం పని కల్పించాలి. నెలకు పదిహేను వేలరూపాయల జీవన భృతిచెల్లించి ఉపాధి భరోసా ఇచ్చేందుకుగాను బతుకమ్మ చీరలవంటి పథకాలు చేనేత వృత్తిఉన్న ప్రతిచోటుకు విస్తరించాలి. లిక్కర్‌కు పాలసీ ఏర్పాటు చేసిన ప్రభుత్వం చేనేతకు ప్రత్యేకపాలసీ ఏర్పాటు చేయాలి. చేనేతకు బడ్జెట్లో వెయ్యికోట్లు కేటాయించాలి. రైతులు మాదిరిగానే చేనేతన్నలకు కూడా సంవత్సరానికి 36 వేల పెట్టుబడి సహాయం అందించాలి. రాష్ట్రంలో చేనేత మ్యూజియం ఏర్పాటుచేయాలి. చేనేత పరిశ్రమలను ప్రోత్సహించి సమగ్ర అభివృద్ధి పరచాల్సి న రీతిలో అధికార పార్టీకి గానీ గత ప్రభుత్వం కానీ వివిధ రాజకీయ నాయకులకు గాని చిత్తశుద్ధి లేదు. ఫలితంగా చేనేత కార్మికులు బతుకుతెరువు కోసం వలసలుపోవడం, తగిన కూలీగిట్టక నేతన్నలు అప్పులపాలై ఆకలి చావులు, ఆత్మహత్యలు చేసుకోవడం పరిపాటి అయింది. గత ప్రభుత్వం ప్రారంభించిన చేనేత మిత్ర, థ్రిఫ్ట్‌ఫండ్, చేనేత బీమాలను వయస్సుతో నిమిత్తం లేకుండా ఈ ప్రభుత్వంకూడా కొనసాగిస్తూనే కొత్త పథకాలను ప్రవేశపెట్టి చేనేతకు చేయూతనివ్వాలి. 'భారత్‌జోడో యాత్ర'లో భాగంగా రాహుల్‌గాంధీ జడ్చర్ల బహిరంగ సభలో మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి రాగానే చేనేత కార్మికులపై, ఉత్పత్తులపై పడే జిఎస్టీని ప్రభుత్వమే భరిస్తుందని చెప్పారు. ఆ మాటప్రకారం రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం దీనిని అమలుపరచాలి. తెలంగాణలోని చేనేత ఉత్పత్తి దాదాపు వెయ్యి కోట్లు ఉంటుంది. ఐదుశాతం జిఎస్టీని భరిస్తే రాష్ట్ర ప్రభుత్వంపై 50కోట్ల వరకు భారం మాత్రమే పడుతుంది. కేంద్రప్రభుత్వం 2015లో అధికారంలోకి వచ్చాక 'ఆగస్టు 7'ను జాతీయ చేనేత దినోత్సవంగా అధికారికంగా ప్రకటించి ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నా పేరుగొప్ప ఊరుదిబ్బ అన్న చందాన ఆ రంగానికి సహాయంచేయకపోగా, చేనేతలకు సంబంధించిన అన్ని రకాలుగా46శాతం టాక్స్ విధించడం, ఆలిండియా హ్యాండ్లూమ్ బోర్డు రద్దు చేయడం, కేంద్ర పత్తిబోర్డు రద్దు చేయడం, సిల్క్ సబ్సిడీ పూర్తిగాఎత్తివేయడం, సిల్క్ ధరలు విపరీతంగా పెంచడం, కేంద్రప్రభుత్వ సంస్థలకు కావలసిన వస్త్రాలను చేనేతలపై తయారైనవస్త్రాలను కొనుగోలు చేయకపోవడం, 1985 చేనేత రిజర్వేషన్ చట్టాన్ని అమలు చేయలేకపోవడం, మహాత్మాగాంధీ బునకర్ బీమా యోజన పథకాలు రద్దు చేయడం, ఐసిఐసిఐ నాబార్డ్ హెల్త్ స్కీములు రద్దు చేయడం, థ్రిఫ్ట్ పథకాన్ని రద్దు చేయడంతో చేనేతను మరింత పాతాళానికి నెట్టివేశారు. 30 లక్షలచేనేత మగ్గాలపై దాదాపు కోటిమంది చేనేత కార్మికులు ఆధారపడి జీవిస్తున్నారు. వీరి అభివృద్ధి, సంక్షేమం కోసం కేంద్రప్రభుత్వం బడ్జెట్లో అరకొర నిధులు కేటాయిస్తూ వస్తుంది. చేనేతలకు సంబంధించిన పట్టు, నూలు, రంగులు, రసాయనాలు అన్నిరకాలపై జిఎస్టీని పూర్తిగా ఎత్తివేయాలి. పర్యావరణాన్ని కాపాడుతూ గ్రామీణ స్థాయిలో ఉపాధి కల్పిస్తూ ఆర్థికరంగంమీద భారం పడకుండా మనగలిగేసామర్థ్యం చేనేతరంగానికి ఉంది. చేనేత రంగం వృద్ధి చెందడంవల్ల ప్రభుత్వం చాలా తక్కువ పెట్టుబడితో ఎక్కువ వృద్ధిరేటుసాధించవచ్చు. తెలంగాణలో చేనేత రంగ అభివృద్ధికి సానుకూల రాజకీయ దృష్టికావాలి. చేనేత రంగంలో ప్రభుత్వపెట్టుబడులు పెరగాలి. కనీసం రూ.వెయ్యి కోట్ల బడ్జెట్ కేటాయింపులు జరగాలి. చేనేతకు అవసరమైన రుణాలు బ్యాంకులద్వారా పావలావడ్డీకి అందించాలి. ఈ రంగంపట్ల గతప్రభుత్వం నిర్లక్ష్యాన్ని దృష్టిలోఉంచుకొని ఇప్పటి ప్రభుత్వమైనా చేనేతను నిలబెట్టాలి. బలోపేతం చేయాలి. ●

(రచయిత: జాతీయ అధ్యక్షులు చేనేత వర్గాల చైతన్య వేదిక)

# ఆహార ధరల సూచికలో హెచ్చుతగ్గులు

**డి.జె.మోహన రావు**

ఈ నెల రెండవ తేదీన ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) విడుదల చేసిన నివేదిక ప్రకారం ఐక్యరాజ్యసమితి ప్రపంచ ఆహార ధరల సూచిక జులైలో కొద్దిగా తగ్గింది. ఫుడ్‌ప్రైస్ ఇండెక్స్ అనేది ఎఫ్ఎఒ ప్రపంచ వ్యవసాయ వస్తువుల మార్కెట్‌లలో పరిణామాలను ట్రాక్ చేయడానికి, ప్రపంచ ఆహార పరిస్థితిని పర్యవేక్షించడానికి నెలవారీగా విడుదల చేసే కొలత. ఇది అంతర్జాతీయ ఆహార మార్కెట్ల పరిస్థితిని నెలవారీ గమనించడానికి కీలకమైన ఉపకరణంలాంటిది. కాలక్రమేణా ఆహార ధరలలో హెచ్చుతగ్గులను వాస్తవంగా లెక్కించేకొలత. రాబోయే సెప్టెంబర్ 6, అక్టోబర్ 4, నవంబర్ 8, డిసెంబర్ 6 తేదీల్లో నివేదికలు విడుదల అవ్వనున్నాయి. ఇది 55 వ్యవసాయ వస్తువులు, ఆహార పదార్థాల ప్రపంచ మార్కెట్ ధరల అభివృద్ధిని నమోదు చేస్తుంది. ఇది భవిష్యత్ ద్రవ్యోల్బణం, ఆహార పరిశ్రమలో వ్యయధోరణులకు సూచికగా పరిగణించబడుతుంది. ఫుడ్ ప్రైస్ ఇండెక్స్ అనేది సాంకేతికంగా ధరల సూచిక లాస్పేర్స్ ఫార్ములా ఉపయోగించి లెక్కించబడుతుంది. ఆహార పదార్థాలను ఎఫ్ఎఒ ధాన్యాలు, నూనె, పాల ఉత్పత్తులు, మాంసం, చక్కెర అనే ఐదుకీలక వస్తువుల సమూహాలుగా వర్గీకరించింది. ఇది అంతర్జాతీయ ఆహార ధరలలో నెలవారీ మార్పులను నమోదు చేస్తుంది. ప్రపంచ ఆహార భద్రత, వాణిజ్యంలో అధిక వ్యూహాత్మక ప్రాముఖ్యత కారణంగా ఆహార ధరలను లెక్కించడానికి ఈ ఐదు విస్తృత వర్గాల కమోడీలు ఎంపిక చేయబడ్డాయి. స్థూల వ్యవసాయ ఆహార వస్తువుల వాణిజ్యంలోదాదాపు 40శాతం ప్రాతినిధ్యం వహిస్తున్నాయి. 2014 నుండి 2016 మధ్యకాలంలో నమోదైన పాయింట్లను ఆధారంగా తీసుకుంటారు. మొత్తం తీరు గమనిస్తే జులైలో ప్రపంచ ఆహార ధరలు స్వల్పంగా తగ్గాయి. జులైలో సగటున 120.8 పాయింట్లుగా నమోదైంది. ఇది జూన్‌లో 121.0 పాయింట్లుగా ఉంది. మొత్తం మీద ఈ ధరలు ఒక సంవత్సరం క్రితంకంటే 3.1 శాతం తక్కువగా నమోదయ్యాయి. ఇది మార్చి 2022లో చేరిన గరిష్టస్థాయి 160.3 పాయింట్ల కంటే 24.7 శాతం తక్కువగా ఉంది. తృణధాన్యాల ధరలసూచిక పరిస్థితి చూస్తే అన్ని తృణధాన్యాల ప్రపంచ ఎగుమతి ధరలు వరుసగా రెండవ నెలలో పడిపోయాయి. జులైలో సగటున 110.8పాయింట్లు నమోదయింది. జూన్ నుండి 4.4 పాయింట్లు, జులై 2023 విలువ నుండి 15.1పాయింట్లు తగ్గింది. ఉత్తరార్ధగోళంలోను, కెనడా, అమెరికాలో కొనసాగుతున్న శీతాకాలపు గోధుమ పంటలకు అనుకూలమైన వాతావరణ పరిస్థితుల కారణంగా గోధుమ ధరలు పడిపోయాయి. మొక్కజొన్న ఎగుమతి ధరలు కూడా క్షీణించాయి. అర్జెంటీనా, బ్రెజిల్‌లలో పంటలు గత సంవత్సరం కంటే ముందుగానే పురోగమించాయి. బలమైన ఎగుమతిదారులను పోటీ, బలహీనమైన ప్రపంచ డిమాండ్ కూడా గోధుమ ధరలను ప్రభావితం చేసింది. యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికాలో పంట పరిస్థితి రేటింగ్‌లు గత సంవత్సరం సగటు స్థాయి కంటే ఎక్కువగా ఉన్నాయి. ఇతర ముతకధాన్యాలలో, బార్లీ, మొక్కజొన్న ప్రపంచ ధరలుకూడా జులైలో పడిపోయాయి. ఇక నూనెల ధర సూచిక జులైలో సగటున 135.0 పాయింట్లు, జూన్ నుండి 3.2పాయింట్లు పెరిగాయి. ఒకటిన్నర సంవత్సరాల గరిష్టస్థాయి నమోదైంది. పాల ధరల సూచిక జులైలో సగటున 127.7పాయింట్లు, జూన్ నుండి వాస్తవంగా మారలేదు. యేడాదిక్రితం దాని సంబంధిత విలువ కంటే 8.6పాయింట్లు ఉంది. చైనా యాంటీ డంపింగ్ ప్రోబ్‌ను ప్రారంభించడం, ఆఫ్రికన్ స్వైవన్‌ఫీవర్ వ్యాప్తి కారణంగా విదేశీ మార్కెట్ లను యాక్సెస్ చేయడంలో కొనసాగుతున్న అడ్డంకులు మరింత తీవ్రతరం చేశాయి. ●

# సిద్ధాంతమేదీ శాశ్వతం కాదు!



వుప్పల నరసింహం
సీనియర్ జర్నలిస్టు

సప్త ధాతువులతో నిర్మితమైన మానవ శరీరంలో జరిగే రసాయనిక చర్యలు, ప్రతిచర్యల కారణంగా మానవుడి స్పందనలు ప్రతిస్పందనలుంటాయి. ఇందులో అరిషడ్వర్గాల పాత్ర గణనీయంగా ఉంటుంది. ఈ ప్రక్రియ ఏకరూపతతో కొనసాగదు. అందరిలో ఒకే మూసపోసిన రీతిలో అగుపించదు. అనేక స్థాయిభేదాలు, హెచ్చుతగ్గులుంటాయి. ప్రకృతి పరిసరాల కాల ప్రభావమూ ఆ ప్రక్రియపై కనిపిస్తుంది. ఇవన్నీపైకి కనిపించవు. రహస్యం పరమరహస్యంగా చోటుచేసుకుంటుంది. వీటి కార్యాకారణ సంబంధాలు, మూలాల్ని పట్టుకోవడం కష్టం. అంతా తెలిసినట్టే, బోధపడినట్టేతోస్తుంది. కాని దాన్ని భౌతికరూపంలో దర్శించలేం. ఓ ఆకారంగా చూపలేం. బంధించలేం. అంటే మనిషిని-మనిషి చర్యల్ని అతనిలోని రసాయనిక మార్పుల్ని సంపూర్ణంగా తెలుసుకోవడం, అర్థం చేసుకోవడం కుదరదు. అందువల్ల 'గతి తర్కం' సైన్స్ అవదు. శాస్త్రీయమని కూడా చెప్పలేం. అనుభవంలోకి వచ్చిన, తెలిసిన కొద్దిపాటి విషయాలను అర్థంచేసుకుని, వీలైనంత మేరకు జీర్ణించుకుని, వర్తమానంతో అన్వయించుకుంటూ, భవిష్యత్‌పై దృష్టిసారించి ముందుకు సాగుతుంది మానవాళి. అలా మానవుడు నిరంతరం తననుతాను నూతనంగా ఆవిష్కరించుకుంటూ సాగుతున్నాడు. ఆయా కాలాల్లో స్థూలంగా ఇదో విశ్లేషణ, విహంగ వీక్షణం. ఈనేపథ్యంలో పరిశీలిస్తే ప్రాచుర్యం పొందిన సిద్ధాంతాలు శాశ్వతంకాదు. కానేకావు. రెండువందల ఏళ్లక్రితం ఈ అస్తవ్యస్త వ్యవహారాన్ని సైన్స్ అని 'గతి తర్కమని' ఇంత వరకు ఇలా జరిగింది కాబట్టి రేపు ఇలా జరుగుతుంది. జరిగి తీరుతుందన్న అంధవిశ్వాస గతితర్కంతో పాశ్చాత్య దేశాలకు చెందిన కారల్‌మార్క్స్, ఫ్రెడరిక్ ఏంగిల్స్ మార్క్సిజం, కమ్యూనిజం పేర ఉపరితలాల్ని విశ్లేషించి సూత్రీకరించారు. మానవుల శ్రమ, వస్తువుల తయారీ, ఆహార ధాన్యాల ఉత్పత్తి, ఉత్పత్తి సంబంధాలు, తద్వారా జరిగే సంపద సృష్టి, దాని పంపిణీ, దాన్ని సరిచేయడానికి గాను 'సొంత ఆస్తి' లేని విధానాన్ని, తద్వారా సమసమాజాన్ని ఉత్పత్తి శక్తుల నేతృత్వంలో రూపొందించాలని దాన్నే సోషలిజం, కమ్యూనిజం సిద్ధాంతంగా అభివర్ణించారు. అల్లకల్లోలాన్ని సృష్టించారు. వీరిని తమకాలపు భౌతికవాద, సమసమాజ 'ప్రవక్తలు'గా వారి అభిమానులు, ఆరాధకులు శ్లాఘించారు. మొత్తం సమాజాన్ని విశ్లేషించి వ్యాఖ్యానించడమే కాక సమాజాన్ని ఎలా మార్చాలో చరిత్రలో తొలిసారి శాస్త్రీయంగా ప్రతిపాదించి చెప్పిన వైతాళికులు, దార్శనికులు, గొప్ప తాత్వికులని వారిని ఆకాశానికెత్తారు. బల్లగుద్ది మరీగట్టిగా వాదించిన ఆ గతి తర్కం వెలుగులో శాస్త్రీయ సైన్స్ అన్న సిద్ధాంతం అతిస్వల్ప కాలంలోనే నీటిబుడగలా పేలిపోయింది. అసహజ విశ్లేషణల పునాదులపై నిర్మించిన ఆ మార్క్సిజం కమ్యూనిజం సిద్ధాంత సౌధం కుప్పకూలింది. తమప్రవక్తల ఆలోచనలు అమోఘం. అద్భుతమని వారి అభిమానులు ప్రశిష్యులు ఎంత దబాయించినా దార్ష్టీకం ప్రదర్శించినా కాలం దాన్ని నిర్దాక్షిణ్యంగా తిరస్కరించింది. కారణం ఏ సిద్ధాంతం చిరకాలం మనజాలదు. కనుక మానవుని మౌలిక స్వభావానికి పూర్తి భిన్నంగా, అసహజపు ఆలోచనలతో, సప్త ధాతువులతో నిర్మితమై, రహస్య, పరమరహస్య రసాయనిక చర్యలకు స్పందనలు, ప్రతిస్పందనలకు నిలయమైన వ్యక్తుల సమూహాల సృజనశక్తిని కాదని 'సొంత ఆస్తి లేని వ్యవస్థ'కు తెర లేపితే, అత్యంత క్రూరంగా, ఘోరంగా, హింసా ప్రవృత్తితో దాన్ని కొనసాగించేందుకు ప్రణాళికలు రచిస్తే అదెలా అద్భుత మానవీయ నాగరిక సిద్ధాంతమనిపించుకుంటుంది? అలా దాని భారంకింద, దానిలోని వైరుధ్యాల బరువు కింద, అది సమాధి అయింది. మానవుడి ప్రాథమిక ఆకాంక్షల్ని, అభిలాషను, అతనిలోని రహస్యశక్తిసామర్థ్యాలను అసలు పరిగణనలోకి తీసుకోకుండా, పాక్షిక, పరిమిత విషయాలకుమాత్రమే పెద్దపీట వేయడంతో అసహజత్వానికి తావు ఇచ్చిన ఆ సిద్ధాంతం చరిత్రలో కలిసిపోయింది. భారతదేశంలో వెయ్యేళ్ల క్రితమే సమతాభావం పెల్లుబికింది. అది 'భారతీయ కమ్యూనిజంగా' అనంతరం విశ్లేషణలు వెలువడ్డాయి. ఆనాడు ప్రజల్ని అత్యంత శక్తిమంతంగా ప్రభావితంచేసిన 'భక్తి మాధ్యమం' ద్వారా రామానుజాచార్యులు ఈ తిరుగుబాటు పతాకాన్ని ఎగురవేశారు. అదే సమయంలో మరోవైపు బసవన్న మరింత తెగింపును ప్రదర్శించాడు. ఈ తిరుగుబాటు సిద్ధాంత ప్రతిపాదనల్లో నేల విడిచి సాముచేసిన వైనం కనిపించదు. మానవుని మౌలికతత్వాన్ని అర్థంచేసుకుని, అతని బలహీనతల్ని విస్మరించకుండా సమతాభావాన్ని నిబద్ధత, నిమగ్నతతో ఆచరించారు. అద్భుత ఫలితాలు సాధించారు. ఆ తిరుగుబాటు సిద్ధాంతం వెలుగులో జ్ఞానమార్గం విశాలమైంది. ప్రజలందరికి చేరువైంది. పాలకులు, పాలితులు సమప్రాధాన్యత ప్రాముఖ్యతనుపొందారు. సత్వసాత్వికతకు, జ్ఞాన విస్ఫోటనానికి పెద్దపీట వేశారు. వెయ్యేళ్ల అనంతరం ఇప్పుడు కూడా ఆ భావజాలానికి మాన్యత కనిపిస్తోంది. వాటి పునాదులపై వర్తమాన జ్ఞాన సౌధాలను నిర్మిస్తున్న 'దృశ్యం' స్పష్టంగా కనిపిస్తోంది. అయితే రెండువందల సంవత్సరాల క్రితం మొదటి పారిశ్రామిక విప్లవం నేపథ్యంలో భక్తి మాధ్యమాన్ని వెనక్కినెట్టి పూర్తి భౌతికవాదంతో ముందుకొచ్చిన సమసమాజ ఆలోచన, సోషలిజం, కమ్యూనిస్టు సిద్ధాంతాన్ని మార్క్స్ ఏంగిల్స్ ప్రతిపాదించి మొత్తం సమాజాన్ని అల్లకల్లోలం చేశారు. వారు సమాజాన్ని విశ్లేషించడం గాక ఎలా మార్చాలో బలంగా పేర్కొన్నారన్న వాదనతో వారి అభిమానులు రజోగుణంతో రెచ్చిపోయి రక్తపాతానికి, విధ్వంసానికి తెగబడ్డారు. అయినప్పటికీ అందులోని లోపాలు, వైరుధ్యాలు, అసహజ ప్రతిపాదనలు ఆ సిద్ధాంతాన్ని కాపాడలేకపోయాయి. అయినా వామపక్షాలు, వామపక్షతీవ్రవాదులు మావోలుమాత్రం ఆ సిద్ధాంతం శాశ్వతమనిభ్రమించడం విచిత్రం, విడ్డూరం. సృజనశక్తిని, జ్ఞాన బలిమిని, మనిషిలోని అరిషడ్వర్గాల పాత్రను పట్టించుకోకుండా వేల సంవత్సరాల అనుభవాన్ని జ్ఞానాన్ని, నాగరికతను తలకిందులు చేస్తామని వారు నేలవిడిచి సాముచేస్తున్నారు. ప్రజల్ని తప్పుదారి పట్టిస్తున్నారు. మానవ వికాసం విభ్రమగొలిపే రీతిలో కనిపిస్తున్న తరుణంలో కూడా నక్సల్స్ మావోయిస్టులు పూర్తిగా పిడివాదంతో తాము విశ్వసించిన మార్క్సిజం, మావోయిజం శాశ్వతమని, దానికి మరణం లేదని ప్రవచించడం విషాదంగాక ఏమవుతుంది? ఇకనైనా తమ సిద్ధాంతం సర్వకాలాల్లో సహస్రాబ్దాలు కొనసాగుతుందని, మనగలుగుతుందని తమని తాము ఆత్మవంచన చేసుకోవడం నిలిపివేస్తారని ఆశిద్దాం. ●

# బంగ్లా పరిస్థితులను నిశితంగా గమనిస్తున్నాం

## రాజ్యసభలో విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్



**న్యూఢిల్లీ, ఆగస్టు 5 :** బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభ పరిస్థితులు భారత్ నిశితంగా పరిశీలిస్తోందని అక్కడున్న భారతీయ విద్యార్థులు జులైలోనే స్వదేశానికి వచ్చేశారని విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలపై దాడులు జరుగుతున్నట్లు తమ దృష్టికి వచ్చిందని చెప్పారు. ఢాకాలోని అధికారులతో ఎప్పటికప్పుడు సంప్రదించి వివరాలు తెలుసుకుంటున్నామన్నారు. బంగ్లా రాజకీయ పరిస్థితులు, భారత ప్రభుత్వ వైఖరికి సంబంధించి జైశంకర్ రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు. 'భారత్-బంగ్లాదేశ్ మధ్య దశాబ్దాలుగా సత్సంబంధాలు ఉన్నాయి. జనవరిలో ఎన్నికలు జరిగినప్పటినుంచి బంగ్లా రాజకీయాల్లో ఉద్రిక్తతలు, విభజనవాదం నెలకొన్నాయి. చర్చల ద్వారా సమస్యలను పరిష్కరించుకోవాలని ఆ దేశానికి సూచించాం. అక్కడి రాజకీయ పార్టీలకు ఇదే విషయం చెప్పాం. బంగ్లాదేశ్‌లోని ఆయా చోట్ల మైనారిటీ వర్గాల ఆలయాలు, వ్యాపార కేంద్రలపైనా దాడులు జరగడం ఆందోళనకరం. రాజీనామా అనంతరం భారత్‌కు వచ్చేందుకు అనుమతి కోరుతూ షేక్ హసీనా విజ్ఞప్తి చేశారు. ఫ్లైట్ క్లియరెన్స్ కోసం బంగ్లాదేశ్ 19 వేలమంది భారతీయులు ఉన్నారు. వారిలో తొమ్మిదివేల మంది విద్యార్థులే. ఇప్పటికే పెద్ద మొత్తంలో విద్యార్థులు జులైలోనే భారత్‌కు తిరిగి వచ్చేశారు. దౌత్యవేత్తల ద్వారా అక్కడున్న భారతీయులతో టచ్‌లో ఉన్నాం. మైనారిటీల పరిస్థితి గమనిస్తున్నాం. భారత దౌత్యకార్యాలయాలకు అవసరమైన భద్రత కల్పించాలి' అని కేంద్ర మంత్రి జైశంకర్ పేర్కొన్నారు.

### భారతీయుల తరలింపు అవసరం లేదు!

బంగ్లాదేశ్‌లో చోటు చేసుకుంటున్న రాజకీయ పరిణామాల గురించి విదేశాంగ మంత్రి అన్ని పార్టీల నేతలకు వివరించారు. ఈ క్రమంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించింది. అక్కడి పరిణామాల గురించి విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ పార్టీల నేతలకు వివరించారు. భారతీయుల్ని తరలించే ప్రమాదకరంగా అక్కడి పరిస్థితుల లేవని వెల్లడించారు. కానీ అక్కడి పరిస్థితుల్ని అత్యంత అప్రమత్తతో గమనిస్తున్నాం. బంగ్లాదేశ్ 12-13 వేలమంది భారతీయులున్నారు. పొరుగుదేశంలో ఉన్న మన ప్రజల భద్రత విషయమై అక్కడి ఆర్మీతో టచ్‌లో ఉన్నాం' అని మంత్రి వెల్లడించారు. అలాగే ఆ దేశ ప్రధాని షేక్ హసీనాతో భారత ప్రభుత్వం మాట్లాడిందన్నారు. మానవత్వం చర్యలో భాగంగా ఆమెకు భారత్‌లో ఆశ్రయం ఇచ్చామని చెప్పారు. భవిష్యత్‌పై నిర్ణయం తీసుకోవడానికి ఆమెకు కొంత సమయం కావాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో లోక్‌సభలో ప్రతిపక్షనేత, కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ మాట్లాడుతూ, షేక్ హసీనాను గద్దె దింపడం వెనుక విదేశీ కుట్ర ఏమైనా ఉందా , అనిప్రశ్నించారు. దీనిపై ఒక అంచనాకు రావడం తొందరపాటు అవుతుందని మంత్రి బదు లిచ్చారు. 'అయితే, పాకిస్తాన్ దౌత్యవేత్త ఒకరు ఆందోళనకు మద్దతుగా తనప్రొఫైల్ పిక్‌ను మార్చుకున్నారు' అని సమాధానం ఇవ్వడం గమనార్హం. ఇదిలా ఉంటే. హసీనా తన పదవికి రాజీనామా చేసి దేశం వదిలి వెళ్లిపోవడం వెనుక అమెరికా హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ఈ మేరకు ఆమె కొన్నినెలల క్రితం నర్మగర్భంగా సంకేతాలిచ్చారనే ప్రచారం జరుగుతోంది. ఆమె ప్రభుత్వానికి అమెరికాతో సత్సంబంధాలు లేకపోవడాన్ని దీనికి ప్రధానకారణమనే భావిస్తున్నారు.

### ఒకే హోటల్‌లో 24 మంది సజీవదహనం

**ఢాకా, ఆగస్టు 6:** బంగ్లాదేశ్‌లో విధ్వంసం కొనసాగుతోంది. విద్యార్థి సంఘాల ఆందోళనలతో దేశం అట్టుడుకుతోంది. సైన్యం పాలన కొనసాగుతున్న బంగ్లాలో హింసాత్మక ఘటనలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా జషోర్ జిల్లాలో అవామీ లీగ్ ప్రధాన కార్యదర్శి షాహిన్ చక్లాదర్‌కు చెందిన జబీర్ ఇంటర్నేషనల్ హోటల్‌కు అల్లరిమూకలు నిప్పు పెట్టాయి. ఈ ఘటనలో 24 మంది సజీవ దహనమైనట్లు స్థానిక మీడియా వెల్లడించింది. ఇందులో ఒకరు ఇండోనేషియా పౌరుడు కూడా ఉన్నట్లు సమాచారం. దీంతో బంగ్లాలో మృతుల సంఖ్య భారీగా పెరిగింది. 21 రోజులుగా కొనసాగుతున్న ఆందోళనల కారణంగా వందలాది మంది మృతి చెందారు. దీంతో ఇప్పటి వరకు మరణాల సంఖ్య 440 కి చేరుకుంది. పరిస్థితిని అదు పులోకి తెచ్చేందుకు సైన్యం తీవ్రంగా యత్నిస్తోంది. షేక్ హసీనా రాజీనామా చేసి దేశం వీడిన తర్వాత కొన్ని గంటల్లోనే 100 మందికి పైగా ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. హోటల్‌కు నిప్పు పెట్టిన ఆందోళన కారులు అగ్నిమాపక సిబ్బంది రాకుండా అడ్డుకు న్నారు. హింసాత్మక ఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దేశంలో పరిస్థితి అదుపులోకి వచ్చే సూచనలు ఉన్నట్లు తెలుస్తోంది. హసీనాకు వ్యతిరేకంగా నిరసన కారణంగా కొన్ని రోజులుగా మూసివేసిన పాఠశాలను తిరిగి తెరిచినట్లు సమాచారం. దుకాణాలు, కార్యాలయాలు తెరుచుకున్నాయి. దీంతో పరిస్థితి కాస్త అదుపులోకి వచ్చినట్లు తెలుస్తోంది. కాగా, రిజర్వేషన్లకు స్వస్తి పలికి ప్రతిభకు పట్టం కట్టాలని మొదలైన ఆందోళనలు పిఎం పీఠాన్ని కూల్చేశాయి. పదవిని వీడి భారత్‌కు చేరుకున్న షేక్ హసీనా త్వరలో శరణార్థిగా లండన్‌కు వెళ్లనున్నట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఈక్రమంలోనే హింసాత్మక ఘటనలు పెరగకుండా సైనిక ప్రభుత్వం తీవ్రంగా శ్రమిస్తోంది.






## బ్రిటన్‌లో నిరసనలు..
# భారతీయులకు కేంద్రం సూచనలు

**లండన్, ఆగస్టు 6:** వలస వ్యతిరేక గ్రూపులు బ్రిటన్‌లోని పలు నగరాలు, పట్టణాల్లో చేపట్టిన నిరసనలు హింసాత్మకంగా మారాయి. అవి దేశమంతా విస్తరించాయి. ఈ తరుణంలో అక్కడున్న భారతీయులను కేంద్రం అప్రమత్తం చేసింది. ఈ మేరకు లండన్‌లోని భారత రాయబార కార్యాలయం అడ్వైజరీని జారీ చేసింది. యుకెలోని పలు ప్రాంతాల్లో ఇటీవల జరిగిన అల్లర్ల గురించి భారత ప్రయాణికులకు తెలిసే ఉంటుంది. లండన్‌లోని భారత రాయబార కార్యాలయం పరిస్థితిని నిశితంగా గమనిస్తోంది. భారత్ నుంచి వచ్చే పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలని,తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తు న్నాం. స్థానిక మీడియా సంస్థలు, భద్రతా ఏజెన్సీలు ఇచ్చే సూచనలు అనుసరించాలి. నిరసనలు జరుగతోన్న ప్రాంతాలకు దూరంగా ఉండాలి అని హైకమిషన్ సూచిం చింది. ఇంగ్లాండ్‌లో కొద్దిరోజుల క్రితం ఓ డ్యాన్స్ క్లాస్‌పై దుండగులు చిన్నారులపై కత్తులతో దాడి చేయడం సంచలనం రేపింది. ఆ ఘటనలో ముగ్గురు చిన్నారులు మృతి చెందడం దేశ వ్యాప్తంగా ఆందోళనలకు దారితీసింది. అది కాస్త వలస వ్యతిరేక నిరసనలకు దారి తీసింది. మాంచెస్టర్, నాటింగ్‌హం, బెల్‌ఫాస్ట్, స్టోక్ ఆన్ ట్రెంట్, బ్లాక్‌పూల్, లీడ్స్, బ్రిస్టల్, హల్, లివర్‌పూల్‌లలో నిరసన సందర్భంగా ఆందోళనారులు పోలీసులతో ఘర్షనకు దిగారు. రాళ్లు రువ్వడం, బాణసంచా వెలిగించి విసరడం వంటి చర్యలతో పాటు శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న హోటల్‌పై దాడిచేశారు. ఆందోళనకారులపై కఠిన చర్యలు తీసుకోవాలిన ఆదేశించినప్రధాని కీర్ స్టార్మర్ అధికారులకు పూర్తి మద్దతు తెలిపారు. శరణార్థులకు ఆశ్రయం కల్పిస్తున్న హోటల్‌పై దాడిని ఖండించారు. హింసాత్మక ఘటనలకు పాల్పడుతున్న వారు భారీమూల్యం చెల్లించాల్సి ఉంటుందని హోంమంత్రి కూపర్ హెచ్చరించారు.

# ట్రంప్‌ను చిక్కుల్లో నెట్టిన బహుమతులు
## గిఫ్ట్‌గా గోల్డెన్ రోలెక్స్, టెస్లా సైబర్ ట్రక్..

**వాషింగ్టన్, ఆగస్టు 6:** అమెరికా మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ఓ ఆన్‌లైన్ స్ట్రీమర్ ఇచ్చిన ఖరీదైన గిఫ్టులు చర్చనీయాంశంగా మారాయి. ట్రంప్ మార్ ఏ లాగో ఎస్టేట్‌లో అడిన్ రోస్ అనే ప్రముఖ స్ట్రీమర్‌తో కలిసి లైవ్ ఇంటర్వ్యూ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంటించిన స్టిక్కర్ ధర 4,000 డాలర్లు ఉంటుంది. ఇక రోలెక్స్ వాచ్ 5,000 డాలర్లు. వాస్తవానికి ప్రతి ఎలక్షన్ ప్రచార విడతలో ఫెడరల్ క్యాంపెయిన్ కాంట్రిబ్యూషన్ పరిమితి కేవలం 3,300 డాలర్లు మాత్రమే. దీంతో ట్రంప్‌కు న్యాయపరమైన చిక్కులు ఉంటాయని



అతడు ట్రంప్‌కు బంగారంతో చేసిన రోలెక్స్ వాచ్, టెస్లా సైబర్ ట్రక్‌ను బహూకరించాడు. ఈ సైబర్ ట్రక్‌పై ట్రంప్ దాడి తర్వాత తీసిన ఫొటో, మేక్ అమెరికా గ్రేట్ అగైన్ అనే స్లోగన్ రాయించాడు. దీనిపై ట్రంప్ కూడా సంతోషం వ్యక్తం చేశాడు. అద్భుతమైన బహుమతిగా దీనిని అభివర్ణించాడు. దీంతోపాటు ఓ కస్టమ్ ప్లేలిస్ట్‌ను కూడా అందించినట్లు న్యూయార్క్ టైమ్స్ పేర్కొంది. ట్రంప్ ఆ గిఫ్టలను చూసి స్టెప్పులేశారు. టెస్లా వెబ్‌సైట్ ప్రకారం ఓ బేస్ మోడల్ సైబర్ ట్రక్ ఖరీదు 60,990 డాలర్లు. దీనికి హైఎండ్ హంగులు సమకూరిస్తే 1,00,000 డాలర్లకు చేరుతుంది. దీనిపై నిపుణులు అంటున్నారు. మరోవైపు డాక్యుమెంటెండ్ అనే పరిశీలన సంస్థ నిపుణుడు బ్రెండెన్ ఫిషర్ మాట్లాడుతూ ఇవి చట్ట విరుద్ధం కావచ్చన్నారు. మరోవైపు ట్రంప్ ప్రచార బృందానికి చెందిన కారోలిన్ లెవిట్ మాట్లాడుతూ ఈ గిఫ్ట్‌లు ఏం చేయాలనే అంశంపై ఫెడరల్ ఎలక్షన్ కమిషన్ మార్గదర్శకాలను కోరతామని పేర్కొంది.

మరోవైపు యువతను ఆకట్టుకోవ డానికి ట్రంప్ స్ట్రీమర్ అడిన్‌రోస్‌తో కలిసి ఇం టర్వ్యూలో పాల్గొన్నారు. అతడికి ఆన్‌లైన్‌లో లక్షల మంది ఫాలోవర్లు ఉన్నారు. వీరంతా ఎక్కువగా రైట్‌వింగ్ ఓటర్లే.

# ఖలీదాజియాకు అధికార పగ్గాలు?



**ఢాకా, ఆగస్టు 6:** షేక్ హసీనా ప్రభుత్వం కూలిపోవడంతో పొరుగుదేశం బంగ్లాదేశ్‌లో రాజకీయాలు వేగంగా మారుతున్నాయి. ఆమె రాజకీయ ప్రత్యర్థి ఖలీదాజియా మళ్లీ అధికారాన్ని చేపట్టే అవకాశాలు లేకపోలేదు. ఇటు హసీనా దేశాన్ని వీడారో లేదో ఆ వెంటనే విదేశీ విరాళాల దుర్వినియోగం కేసులో పదిహేడేళ్ల జైలుశిక్ష అనుభవిస్తున్న ఖలీదాజియా విడుదలకు అధ్యక్షుడు మహమ్మద్ షాబుద్దీన్ ఆదేశాలతో విడుదలయ్యారు. మూడుసార్లు ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన ఖలీదా అవిభాజ్య భారత్‌లోని పశ్చిమబెంగాల్‌కు చెందిన జల్‌పాయిగుడీలో ఆగస్టు 15, 1945లో బేగం ఖలీదా జియా జన్మించారు. ఆమె భర్త లెఫ్టినెంట్ జనరల్ జియావుర్ రెహమాన్. అత్యంత క్రూరమైన మిలిటరీ అధికారిగా పేరు గాంచిన ఆయన 1977 నుంచి 1981 వరకు బంగ్లా అధ్యక్షుడిగా పనిచేశారు. ఆయన 1981లో హత్యకు గురికావడంతో బేగం రాజకీయ ప్రస్థానం ప్రారంభమైంది. అప్పటి నుంచి బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధ్యక్షురాలిగా కొనసాగుతున్నారు. 1991లో బంగ్లాదేశ్‌కు తొలి మహిళా ప్రధానిగా బాధ్యతలు స్వీకరించారు. అప్పుడు దేశంలో తీవ్ర అస్థిరపరిస్థితులు నెలకొన్ని ఉన్నాయి. అలాంటి పరిస్థితుల్లో దేశాన్ని నడిపించేందుకు పూర్తిస్థాయి మెజారిటీ కోసం మిత్ర పక్షాల మద్దతు తీసుకున్నారు. 1996లో రెండో దఫా ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే అక్రమాలు చోటుచేసుకున్నాయని అవామీ లీగ్‌తో సహా పలు ప్రతిపక్షపార్టీలు ఆ ఎన్నికలను బాయ్‌కాట్ చేశాయి. దాంతో ఆమె ప్రభుత్వం కేవలం 12 రోజులకే పడిపోయింది. తర్వాత జరిగిన ఎన్నికల్లో అవామీ లీగ్ గెలుపొందడంతో షేక్ హసీనా తొలిసారి, రెండో మహిళా ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు. తర్వాత అయిదేళ్లకు మళ్లీ జియా అధికారాన్ని హస్తగతం చేసుకున్నారు. 2001నుంచి 2006 వరకు దేశాన్ని పాలించారు. అనంతరం అవినీతి కేసులో ఆమె అరెస్టయ్యారు. అవన్నీ రాజకీయ ప్రేరేపితమైనవంటూ ఆరోపణలు తోసిపుచ్చారు. ఇక 2018లో విదేశీ విరాళాల దుర్వినియోగం కేసులో పదిహేడేళ్ల జైలుశిక్ష పడింది. ఆ శిక్షతో ఆమె ఎన్నికల్లో పోటీకి అనర్హురాలిగా మారారు. ప్రస్తుతం 78 ఏళ్ల జియా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారు. మా నాయకురాలు ఖలీదా జియాకు సరైన వైద్యం అందక ఆమె పరిస్థితి విషయమంగా మారటం మా దురదృష్టం. ప్రస్తుతం అధికారంలో ఉన్న నిరంకుశ ప్రభుత్వ అణచివేత ధోరణి కారణంగా ఖలీదా జియా చాలాకాలం జైలులో ఉన్నారు అంటూ ఇటీవల హసీనాపై బిఎన్‌పి తీవ్ర ఆరోపణలు చేసింది. ఇదిలా ఉంటే జమాతే ఇస్లామీ వంటి అతివాద గ్రూపులతో సత్సంబంధాలున్న బిఎన్‌పి భారత వ్యతిరేక వైఖరి అనుసరిస్తుందన్న ముద్ర ఉంది. రిజర్వేషన్లకు వ్యతిరేకంగా మొదలైన ఆందోళనలు తీవ్ర రూపం దాల్చి అయిదోసారి పదవి చేపట్టిన షేక్ హసీనా దేశం విడిచి వెళ్లిపోవడానికి కారణమయ్యాయి. ప్రస్తుతం ఆమె భారత్‌లో ఉన్నారు. లండన్‌లో రాజకీయ ఆశ్రయం పొందుతారని ప్రచారం జరుగుతోంది.

# జమాన్ గురించి హసీనాను ముందే హెచ్చరించిన భారత్



**ఢాకా, ఆగస్టు 6:** బంగ్లాదేశ్ విద్యార్థుల ఆందోళన రాజకీయ రంగు పులుముకుంది. హింసను ఆపలేక షేక్ హసీనా గద్దె దిగాల్సి వచ్చింది. ఫలితంగా బంగ్లాదేశ్ సైన్యం పాలనలోకి వెళ్లింది. సైనికాధిపతి జనరల్ వకార్-ఉజ్- జమాన్ నేతృత్వంలో అక్కడి తాత్కాలిక ప్రభుత్వం ఏర్పాటు కానుంది. మరి ఈ అల్లకల్లోలానికి కారకులెవరు? నిరసనలను అరికట్టాల్సిన సైన్యాధిపతే అల్టిమేటమ్ ఎందుకిచ్చారు?

**విపక్షాలకు జమాన్ మద్దతు?**

ఆందోళనలు హింసాత్మక రూపు దాల్చడంతో రాజీనామా చేయాలంటూ సైన్యం హసీనాకు 45 నిమిషాల సమయాన్ని ఇచ్చింది. దీంతో ఆమె పదవి నుంచి దిగిపోయి సోదరు షేక్ రెహానాతో కలిసి దేశాన్ని వీడారు. ఈ పరిణామాలు జరిగిన కాసేపటికే హసీనాకు ప్రధాన రాజకీయ ప్రత్యర్థి, మాజీ ప్రధాని ఖలీదా జియా (బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ)ను జైలు నుంచి విడుదల చేస్తూ అధ్యక్షుడు మహమ్మద్ షహబుద్దీన్ ఆదేశాలు జారీ చేయడం చర్చనీయాంశమైంది. ఇవన్నీ చూస్తుంటే రిజర్వేషన్లపై విద్యార్థుల చేస్తున్న ఆందోళనలను హసీనా ప్రత్యర్థులు తమకు అనుకూలంగా మార్చు కున్నట్లు స్పష్టమవుతోంది. బిఎన్‌పి, దాని మిత్రపక్షమైన జమాత్-ఎ-ఇస్లామీ వంటి పార్టీలు ఈ ఆందోళనల వెనుక ఉన్నట్లు తెలుస్తోంది.

**నాడు భారత్ మాట విని ఉంటే..**

కాగా వకార్-ఉజ్-జమాన్ ఈ యేడాది జూన్ 23న బంగ్లాదేశ్ ఆర్మీ చీఫ్‌గా నియమితులయ్యారు. అయితే, అతడి గురించి హసీనాను భారత్ యేడాది ముందే హెచ్చరించినట్లు సమాచారం. జమాన్ చైనా అనుకూల వ్యక్తి అని, అతడితో జాగ్రత్తగా వ్యవహరించాలని భారత జాతీయ భద్రతా మండలికి చెందిన కొందరు ఉన్నతస్థాయి అధికారులు హసీనాను అప్రమత్తం చేసినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయినప్పటికీ హసీనా ప్రభుత్వం అతడి నియామకానికే మొగ్గుచూపింది.

**అయిష్టంగానే ఎన్నికల్లో పోటీ..**

ఇదిలా ఉండగా.. ఈ యేడాది జనవరిలో జరిగిన బంగ్లాదేశ్ సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసేందుకు హసీనా తొలుత విముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మద్దతుదారుల బలవంతం మేరక అయిష్టంగానే ఆమె బరిలోకి దిగారు. ఐదోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టారు కానీ, సైన్యం కుతంత్రాలతో అనూహ్యంగా పదవీచ్యుతురాలు కావడంతోపాటు దేశాన్ని కూడా వీడాల్సిన పరిస్థితి ఎదురైంది.

**ఎవరీ జమాన్?**

58 యేళ్ల వకార్-ఉజ్-జమాన్ నాలుగు దశాబ్దాల పాటు మిలిటరీలో ఉన్నారు. డిఫెన్స్ స్టడీస్‌లో మాస్టర్స్ పూరినత చేశారు. గతంలో ప్రధానమంత్రి కార్యాలయం ఆధ్వర్యంలోని ఆర్మ్‌డ్ ఫోర్సెస్ విభాగంలో ప్రిన్సిపల్ స్టాఫ్ ఆఫీసర్‌గా పనిచేశారు. చీఫ్ ఆఫ్ జనరల్ స్టాఫ్‌గా విధులు నిర్వర్తించారు. ఆర్మీని ఆధునికీకరించడంతో కీలక పాత్ర పోషించిన అతడి సేవలను గుర్తించి ఈ యేడాది జూన్‌లో మూడేళ్ల పదవీ కాలానికి గానూ సైన్యాధిపతిగా హసీనా నియమించారు. అయితే, బాధ్యతలు చేపట్టిన నెల రోజులకే హసీనాను గద్దె దింపి పాలనా పగ్గాలు అందుకోవడం గమనార్హం. మరో ఆసక్తికర విషయం ఏమిటంటే.. మాజీ సైన్యాధిపతి ముస్తఫిజుర్ రెహమాన్ కుమార్తెను జమాన్ వివాహం చేసుకున్నారు. షేక్ హసీనాకు ముస్తఫిజుర్ రెహమాన్ వరుసకు మామయ్య అవుతారు.

# ఒక రోజు మా సీట్లో ఉంటే ఒత్తిడి తెలుస్తుంది..

## న్యాయవాదులపై సుప్రీం చీఫ్ జస్టిస్ అసహనం



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** న్యాయవాదులపై సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసారు. న్యాయవాదులు ఒక రోజు తమ స్థానంలో కూర్చుంటే అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందని ఘాటుంగా బదులిచ్చారు. ఒకేసులో న్యాయవాది విచారణ ఆలస్యం అవుతోందని, ముందుగా విచారణ చేపట్టాలని, తేదీని చెప్పాలని కోరడంతో సిజై మండిపడ్డారు. కోర్టుకు ఆదేశాలు జారీచేయొద్దంటూ హెచ్చరించారు. మంగళవారం సుప్రీంకోర్టులో మహారాష్ట్రలో శివసేన ఎమ్మెల్యేలు, ఎన్సీపీ ఎమ్మెల్యేల అనర్హతకు సంబంధించిన పిటిషన్లపై విచారణజరిగింది. ఎమ్మెల్యే అనర్హత కేసులో శాసనసభ స్పీకర్ రాహుల్ నర్వేకర్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసేందుకు నిరాకరించారు. స్పీకర్ నిర్ణయాన్ని సవాల్‌చేస్తూ శివసేన యుబిటి సుప్రీంకోర్టును ఆశ్రయించింది. ఈకేసు విచారణ మంగళవారం సుప్రీంకోర్టులో విచారణఖు రాగా త్వరలో మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ నేపథ్యంలోకేసు విచారణను సత్వరమే చేపట్టాలని కోర్టును కోరారు. ఎన్నికలు సమీపిస్తున్నందున విచారణ తేదీని నిర్ణయించాలని కోరారు. ప్రతివాదులు డాక్యుమెంట్లు పరిశీలనకోసం కొంత సమయం కావాలని కోరారు. దీనితో కోర్టు గురువారం వరకూ సమయం ఇచ్చింది. దీనితో శివసేన యుబిటి తరపున ఆయవాది అంతకన్నా ముందే విచారణజరపాలని కోరారు. ఈ క్రమంలో అసహనానికి గురైన సిజెఐ సదరు న్యాయవాదిపై మండిపడ్డారు. న్యాయమూర్తులకు ఆదేశాలు ఇవ్వవద్దన్నారు. ప్రతి ఒక్కరూ తమకు ఇష్టం వచ్చిన తేదీ కావాలని డిమాండ్ చేస్తున్నారని కోర్టుపై ఎంత ఒత్తిడి ఉందో మాత్రం పట్టించుకోవడం లేదన్నారు. న్యాయవాదులు ఒకరోజు తమ స్థానాల్లో కూర్చోవాలని అప్పుడు తమపై ఉన్న ఒత్తిడి తెలుస్తుందన్నారు. కోర్టుపై ఒత్తిడి తేవద్దని, ప్రతికేసును విచారిస్తామన్నారు. తమపై ఉన్న పని ఒత్తిడి అర్థంచేసుకోవాలని చెప్పారు. మహారాష్ట్రలో ఏక్‌నాథ్‌షిండే నేతృత్వంలో శివసేన ఎమ్మెల్యేలు పలువురు ఉద్ధవ్ ఠాక్రేకు వ్యతిరేకంగా తిరుగుబాటుచేసి ప్రభుత్వాన్ని ఏర్పాటుచేసిన సంగతి తెలిసిందే. దీనితో ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఉద్ధవ్ ఠాక్రే వర్గం స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అలాగే శరద్ పవార్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు కూడా తిరుగుబాటు చేసి ప్రభుత్వంలో చేరిన సంగతి తెలిసిందే. దాంతో రెండుపార్టీలు సుప్రీంకోర్టును ఆశ్రయించాయి. ఈ విషయంలో అజిత్‌పవార్ గ్రూప్ ఎమ్మెల్యేలకు సుప్రీంకోర్టు నోటీసులు పంపించింది. విచారణ సందర్భంగా అజిత్‌వర్గం సమాధానంచెప్పేందుకు మూడువారాలు గడువు కోరింది. అందుకు కోర్టుకూడా అనుమతినిచ్చింది.



## బీమాపై జిఎస్టీని నిరసిస్తూ ఇండియా కూటమి ప్రదర్శన

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** ఇండియా కూటమి పార్టీలు పార్లమెంటు ఆవరణలో నిరసన ప్రదర్శనకు దిగారు. జీవితబీమా, ఆరోగ్యబీమా ఉత్పత్తులపై 18శాతం జిఎస్టీ విధించడాన్ని వారు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ జీఎస్టీని రద్దుచేయాలని డిమాండ్‌చేసారు. టిఎంసి, కాంగ్రెస్, ఆప్, ఎన్సీపీ వంటి పార్టీలు ఈ నిరసనలో పాల్గొన్నాయి. పార్లమెంటు మకర్‌ద్వారం వద్ద ఉన్న మెట్లపై ఈ నిరసన ప్రదర్శననిర్వహించారు. పన్ను ఉగ్రవాదం పేరిట రాసి ఉన్న ప్లకార్డులు చేతపట్టి నిరసనకారులు ప్రదర్శనలో నినాదాలు చేసారు. బీమా ఉత్పత్తులపై జీఎస్టీని వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్‌చేసారు. టిఎంసి ఎంపిలు ఈ అంశాన్ని పార్లమెంటులో కూడా లేవనెత్తారు. బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఈ విషయమై ఇప్పటికే కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు లేఖకూడా రాసారు. కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ కూడా సీతారామన్‌కు లేఖరాసి బీమా ఉత్పత్తులపై జీఎస్టీ విధించడాన్ని ఉపసంహరించుకోవాలని కోరారు. దీనివల్ల వ్యక్తుల జీవితాలపై అనుకోని ప్రభావం పడుతుందని, అలాగే బీమారంగంలో అనిశ్చితి కూడా పెరుగుతుందని, వృద్ధి మందగిస్తుందని ఆయన చెప్పారు.

## అద్వానికి మరోసారి అస్వస్థత: ఆసుపత్రిలో చేరిక



**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బిజెపి వృద్ధ నేత,మాజీ ఉప ప్రధాని లాల్‌కృష్ణ అద్వాని మరోసారి అస్వస్థతకు గురికావడంతో మంగళవారం ఆయన్ను ఢిల్లీలోని ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు ప్రకటించారు. 96 యేళ్ల అద్వాని అవిభాజ్య భారత్‌లో పుట్టారు. జులై మొదటి వారంలో కూడా అద్వాని అస్వస్థతకు లోనుకావడంతో ఆయన్ను ఆసుపత్రిలో చేర్చిన సంగతి తెలిసిందే. ఇపుడు మళ్లీ అస్వస్థతకు గురికావడంతో ఢిల్లీ అపోలో ఆసుపత్రిలో చేర్చారు. ఆయన్ను రెండు రోజులపాటు పర్యవేక్షణలో కొనసాగిస్తామని అపోలో వైద్యులు చెప్పారు. నరాల వ్యాధిని పుణులు సీనియర్ కన్సల్టెంట్ డా.వినీత్ సూరి ఆధ్వర్యంలోని వైద్య బృందం ఆయన్ను పర్య వేక్షిస్తుంది. అంతకుముందుఆయనున్న అఖిల భారత వైద్యవిజ్ఞానసంస్థ (ఎయిమ్స్)లో చేర్చారు. ఒక రోజు మొత్తం వైద్యుల పర్యవేక్షణలో ఉన్న అద్వానిని తదనంతరం డిశ్చార్జి చేసారు. ప్రస్తుతం మరోసారి ఆయన్ను ఆసుపత్రిలో వైద్యనిపుణులు బృందం నిశిత పర్యవేక్షణలో ఉంచింది.

# పేద ఆడపడుచులకు 'కళ్యాణలక్ష్మి', 'షాదీముబారక్' వరం

## 325 చెక్కులు పంపిణీ, డిగ్రీ, జూనియర్ కళాశాలలకు రూ.కోటి మంజూరు: మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**హుజూర్‌నగర్‌టౌన్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** పేద ఆడపడుచుల వివాహాలకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం ఒక వరంలాంటిదని పౌరసరఫరాలు, నీటిపారుదలశాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం హుజూర్‌నగర్ పర్యటనలో భాగంగా క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 325 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కులు అందజేయడంతోపాటు పట్టణంలోని వంద పడకల ఏరియా అస్పత్రి, ప్రభుత్వ డి గ్రీ, జూనియర్ కళాశాలలను సందర్శించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మహిళ సంక్షేమం కోసం ఎన్నో ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. ఏరియా ఆస్పత్రిలో వైద్యం కోసం వచ్చే పేదలకు కార్పోరేట్ వైద్యశాలల సేవలు అందించాలని కోరారు. ఆస్పత్రిలో ఖాళీగా ఉన్న పోస్టులను త్వరలోనే భర్తీ చేస్తామని, రోగులకు వైద్యసేవలతో పాటు మంచి భోజనం, మందులు అందించేలా చర్యలు తీసుకోవాలని సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ డిగ్రీ, జూనియర్ డిగ్రీ కళాశాలలను సందర్శించిన ఆయన ప్రభుత్వ డీగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కోసం రూ.కోటి, జూనియర్ కళాశాలలో నూతన తరగతుల కోసం రూ.కోటి అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో చదువుకునే పేద విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు కృషి చేయాలని అధా ్యపకులు, విద్యార్థులతో జరిగిన సమీక్ష సమావేశంలో అన్నారు. తన హయాంలో మంజూరు చేసిన డిగ్రీ కళాశాలలో 450 మంది విద్యార్థులు చదువుతుండటం సంతోషకరమని, అడ్మిషన్లు పెరిగేలా కృషి చేయాలని అధా ్యపకులను, ప్రిన్సిపాల్‌ను కోరారు. కళాశాలలో కంప్యూటర్ల కోసం రూ.5 లక్షలను వారంరోజుల్లో మంజూరు చేసి అందుబాటులోకి తెస్తానన్నారు. డిగ్రీలో మంచి ఫలితాలు సాధించాలని విద్యార్థులను కోరుతూ మొదటి ర్యాంక్ తెచ్చుకున్న వారికి గోల్డ్ మెడల్ తన చేతులమీదుగా అందజేస్తానని అన్నారు. జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ మాట్లాడుతూ విద్యార్థులు ప్రణాళికబద్ధంగా చదువుకొని అనుకున్న లక్ష్యాలను సాధించాలని కోరారు. అనంతరం పట్టణంలోని ఎన్‌ఎస్పీ క్యాంపులో నిర్మించనున ్న మినీ స్టేడియం స్థలాన్ని పరిశీలించి 3వ వార్డులో రూ.3 కోట్లతో చేపట్టే అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్య క్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ ప్రియాంక, జూనియర్ కళాశాల ఇంఛార్జ్ ప్రిన్సిపాల్ శ్రీనివాస్, మున్సిపల్ కమీషనర్ శ్రీనివాసరెడ్డి, ఆర్‌అండ్‌బి ఈఈ కాజన్‌గౌడ్, మున్సిపల్ చైర్మన్ గెల్లి అర్చన రవి, ఏరియా ఆస ్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రవీణ్‌కుమార్, డిసిహెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీవో శ్రీనివాసులు, అధ్యాపకులు, వైద్యసిబ్బంది, మున్సిపల్ అధికారులు, స్థానిక కాంగ్రెస్

## నేడు దోస్త్ స్పెషల్ ఫేస్ సీట్ల కేటాయింపు
### ముగిసిన వెబ్ ఆప్షన్ల ప్రక్రియ

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు డిగ్రీ కాలేజీల్లో మొదటి సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే డిగ్రీ ఆన్‌లైన్ సర్వీసెస్ తెలంగాణ(దోస్త్)-2024లో స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు నేడు(బుధవారం ఆగస్టు7) చేయనున్నారు. సోమవారంతో వెబ్ ఆప్షన్ల గడువు ముగియడంతో.. నేడు స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపును చేపట్టనున్నారు. స్పెషల్ ఫేజ్‌కి దరఖాస్తు గడువుతోపాటు వెబ్ ఆప్షన్లకి సోమవారం వరకు గడువును పొడిగించారు. స్పెషల్ ఫేజ్‌లో జులై 25 నుంచి ఆగస్టు 2 వరకు ఉన్న గడువును కాస్త 5 వరకు పొడిగించారు. సోమవారంతో గడువు ముగిసింది. వెబ్ ఆప్షన్లు ఇచ్చిన వారికి నేడు(ఆగస్టు 7) సీట్ల కేటాయింపు చేయనున్నారు. సీటు పొందిన విద్యార్థులు రేపు(గురువారం), ఎల్లుండి (శుక్రవారం) కాలేజీల్లో చేరడం కోసం సెల్ఫ్ రిపోర్ట్ చేయడానికి అవకాశం కల్పించారు. స్పెషల్ ఫేజ్‌లో సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన వారు 9 లోపు కాలేజీల్లో చేరాలని సూచించారు. ఇప్పటికే మూడు విడతల్లో సీటు కేటాయింపు చేశారు. ఇప్పుడు స్పెషల్ ఫేజ్ సీట్ల కేటాయింపు చేపట్టనున్నారు. మూడో విడతలో 73,662 మంది విద్యార్థులకు సీట్ల కేటాయింపు చేసిన విషయం తెలిసిందే. దోస్త్ మూడో విడత రిజిస్ట్రేషన్‌లో భాగంగా 66, 976 మంది రిజిస్ట్రేషన్ చేసుకున్నారు. మొదటి, రెండు, మూడో విడతలో దరఖాస్తు చేసుకున్న వారిలో కలపి 80,312 మంది వెబ్ ఆప్షన్లను ఇవ్వగా.. వారిలో 73,662 మందికి సీట్ల కేటాయింపు చేపట్టారు. రాష్ట్రంలో 886 కాలేజీల్లోన 3,84,748 డిగ్రీ సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## నెట్టెంపాడు ఫేస్-1 పంపులు మొరాయింపు
### ఆగిన నీటి ఎత్తిపోతలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జూరాల నుంచి నీటిని ఎత్తిపోసే ఫేజ్ -1 పంపులలో సాంకేతిక సమస్య తలెత్తడంతో సోమవారం రాత్రి నుంచి 750క్యూసెక్కుల నీరు ఎత్తిపోసే పంపు పనిచేయకుండా నిలిచిపోయింది. నెట్టంపాడు ప్రాజెక్టు కింద ఉన్న జూరాల నుంచి నీటిని ఎత్తిపోసే ఫేజ్ -1 పంపులకు అందించే ముఖ్యమైన సర్క్యూట్‌లో స్టాటికల్ ఫ్రీక్వెన్సీ కంపోనెంట్ (ఎస్‌ఎఫ్‌సి )సమస్య కారణంగా నీటి ఎత్తిపోసే పంపులు ఆగిపోయాని తెలిసింది. నెట్టెంపాడు కింద ఉన్న పంపుల సాంకేతిక సమస్యను బిహెచ్ఇఎల్ మాత్రమే మరమ్మతు చేయగలదు. ఆ కంపెనీకి రాష్ట్రప్రభుత్వం ఒకకోటి పదమూడు లక్షల బకాయిలు ఇవ్వలేదు. బిహెచ్ఇఎల్ తమకు నిర్వహణ బిల్లులు పెండింగ్‌లో ఉండటంతో మరమ్మతులు చేసేందుకు ముందుకు రావడానికి ఆసక్తిచూపడంలేదని తెలుస్తోంది. స్థానిక ఎమ్మెల్యే కృష్ణమోహన్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రితో మాట్లాడి వారి పెండింగ్ బిల్లులు చెల్లించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. నీటిపారుదలశాఖ అధికారులు కూడా ఈ విషయంలో చొరవ చూపుతున్నారు. ఏదీ ఏమైనా నైరుతీ రుతుపవనకాలంలో ఎత్తిపోతల పథకాలకు నీరు అందించే పంపులు మరమ్మతుకు గురికావడంతో నీటిపంపింగ్ చేసుకోవడానికి జాప్యం జరుగుతోంది.

## టాస్క్‌ఫోర్స్‌కు చిక్కిన రేషన్ బియ్యం స్మగ్లర్లు
### 28 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో రేషన్ బియ్యం స్మగ్లింగ్ ఆగడం లేదు. ఓవైపు పోలీసులు వరుసగా స్మగ్లర్లను పట్టుబడుతున్నా కొత్తవారు పట్టుబ డుతూనే వున్నారు. ఈ క్రమంలో పాత బస్తీలో మరో ముగ్గురు రేషన్ బియ్యం స్మగ్లర్లు దొరికిపోగా వీరి వద్ద 28 క్వింటాళ్ల బియ్యం బస్తాలు లభించాయి. దీనికి సంబ ంధించిన వివరాలను



టాస్క్‌ఫోర్స్ కు చిక్కిన రేషన్ బియ్యం స్మగ్లర్లు

టాస్క్‌ఫోర్స్ డిసిపి సుధీంద్ర మంగళవారం మీడియాకు వెల్లడించారు. పాతబస్తీలోని మిశ్రీగంజ్‌కు చెందిన మీర్ మెహరాజ్ అలీ హాష్మీ (36) హసన్‌నగర్‌లో తన మాయ అయిన అతవూర్ రహమాన్ పేరిట వున్న రేషన్ దుకాణాన్ని నడుపుతున్నాడు. అయితే తన మామ దుకాణంలో సామాన్యుల కోసం వచ్చే రే షన్ బియ్యాన్ని హాష్మీ కొంతకాలంగా దొంగచాటుగా అమ్ముతున్నాడు. ఇందుకోసం ఇతను ఏకంగా శాస్త్రీపురం నివాసి, రేషన్ బియ్యం స్మగ్లింగ్ చేసే నేరగాడితో మిలా ఖత్ అయ్యాడు. తన రేషన్ దుకాణానికి రేషన్ బియ్యం వచ్చిన వెంటనే మతీన్ సహచరులు చిన్నపాటి సరుకు రవాణా వాహనంతో రావాలని హాష్మీ కోరతాడు. దీని తరువాత హాష్మీ ఆ వాహనం లో రేషన్ బియ్యం బస్తాలను నింపేసి పంపేస్తాడు. సోమవారం రాత్రి ఇలాగే జరిగింది. అయితే దీనిపై ముందుగానే సమాచారం అందు కున్న దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడిచేశారు. ఈ సందర్భం గా హాష్మీతో పాటు మతీన్ అనుచరులు సయ్యద్ హమీద్ (39), షేక్ హష్మీ (34)తో పాటు 28 క్వింటా ళ్ల బియ్యం బస్తాలతో వున్న సరుకు రవాణా వాహనాన్ని జప్తు చేశారు. ఈ కేసులో మతీన్‌తో పాటు రేష న్ దుకాణం యజమాని అతావుర్ రహమాన్ ప రారీలో వున్నారు. వీరి కోసం గాలిస్తున్నారు. పట్టుబడ్డ నిందితులను తదుపరి విచారణ నిమిత్తం బహదూర్‌పురా పోలీసులకు అప్పగించారు. టాస్క్‌ఫోర్స్ అదనపు డి సిపి అందె శ్రీనివాసరావు నేతృత్వంలో ఈ దాడులు జరిగాయి.

## 'ఫిరాయింపులపై' మాట్లాడే నైతికత బిఆర్‌ఎస్‌కు లేదు
### కెటిఆర్, హరీశ్‌రావు ఎన్ని చేసినా కాంగ్రెస్ బాట పట్టనున్న ఎమ్మెల్యేలు
### విప్ ఆది శ్రీనివాస్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త :** పదేళ్ల అధికారంలో ఉండి 60కిపైగా ఎమ్మెల్యేలు, ఎంఎల్‌సిలచే పార్టీ ఫిరాయింపులకు పాల్పడేలా ప్రోత్సహించిన బిఆర్‌ఎస్ నేతలకు ఇప్పుడు కాంగ్రెస్‌ను విమర్శిస్తూ మాట్లాడే అర్హత లేదని విప్ ఆది శ్రీనివాస్ అన్నారు. మంగళవారం విప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ తెలంగాణలో రాజకీయ పునరేకీకరణతో గత పదేళ్లుగా ధ్వంసంమైన రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయడానికి బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు ఏడుగురు కాంగ్రెస్‌కి అసెంబ్లీలో మద్దతు ఇవ్వడానికి స్వచ్ఛందంగా ముందుకు వచ్చారని ఆయన తెలిపారు. మరికొందరు కూడా కాంగ్రెస్‌పార్టీ పాలనను బలోపేతం చేయడానికి బిఆర్‌ఎస్‌ను నుంచి బయటకు రాబోతున్నారనని ఆయన తెలిపారు.

కెటిఆర్, హరీశ్‌రావు ఎన్ని ప్రయత్నాలు చేసినా ఎమ్మెల్యేలు వారితో ఉండటానికి ఇష్టపడటంలేదని అన్నారు. ఢిల్లీకి వెళ్లినవారు కూడా ఆ పార్టీలో కొనసాగుతారనే నమ్మకం లేదని చెప్పారు. పదేళ్ళ బిఆర్‌ఎస్ హయాంలో పార్టీ మారిన వారిపై ఏనాడు స్పీకర్ చర్యలు తీసుకోలేదని ఆయన తెలిపారు. పార్టీఫిరాయింపులు పాల్పడినన్ని రోజులు పాల్పడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన నాటి నుంచే త్వరలో ఈ ప్రభుత్వం కూలిపోతుందని బహిరంగానే చెబుతూ కాంగ్రెస్‌పై కుట్రలు చేశారని దీనితో ఆపార్టీకి చెందిన ఎమ్మెల్యేలు ప్రజాస్వామిక పాలన తెలంగాణ రాష్ట్రంలో బలోపేతం చేయాలని స్వచ్ఛందగా వచ్చి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలుస్తున్నారని ఆయన తెలిపారు. ఇదీ కెటిఆర్‌కుహరీష్‌రావుకు కంటగింపుగా మారి పెద్దపెద్ద నీతి సూక్తులు చెబుతున్నారని ఆయన విమర్శలు చేశారు. కేవలం కవిత బెయిల్‌కోసమే కెటిఆర్, హరీష్‌రావు ఢిల్లీలో తిరుగుతున్నారని అన్నారు. రానున్న రోజుల్లో మరికొంత మంది బిఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు పార్టీ మారే అవకాశం ఉందని ఆది శ్రీనివాస్ జోస్యం చెప్పారు.

## మా 'మూసీ ప్రక్షాళన' డబ్బుల కోసమైతే.. మీ 'గంగా ప్రక్షాళన' మోడీ అవినీతి కోసమా?!
### అబద్ధాలకు కెసిఆర్ తల్లిగారిల్లు, అత్తగారిల్లు వంటివారు
### టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణలో మా ప్రభుత్వం చేపట్టిన 'మూసీ ప్రక్షాళన' అవినీతి కోసమని బిజెపి నేతలు విమర్శలు చేయడం తగదని అయితే మీ 'గంగాప్రక్షాళన' కూడా మోడీ అవినీతి సంపాదన కోసమా అని తెలంగాణ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రసిడెంట్ తూర్పు జయప్రకాశ్‌రెడ్డి ప్రశ్నిం చారు. గాంధీభవన్‌లో మంగళవారం జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ బిజెపి నేతలు కోతల రాయుళ్ళుఅని అపహాస్యం చేశారు. బిజెపి మంత్రులు కిషన్‌రెడ్డి, బండిసంజయ్‌లకు పౌరుషం ఉంటే ఐటిఐఆర్ మంజూరు చేయించి మోడీతో ఐటిఐఆర్ మీ మొగతం నిరూపించుకోవాలని సవాల్ విసిరారు. సిఎం రేవంత్‌రెడ్డి శ్రీధర్‌బాబు తెలంగాణకు



పెట్టుబడులు తేవడానికి అమెరికాకు వెళ్లారని తెలిపారు. డిప్యూటీ ముఖ్యమంత్రి ఆర్థిక మంత్రి గత పదేళ్ళుగా రుణమాఫీ ఫైల్‌కు బూజుపట్టించడంతో ఆయన దాని బూజు దులుపుతున్నారని వివరించారు. అసెంబ్లీలో అధికార పార్టీ కంటే ప్రతిపక్షపార్టీల నేతలతో అధికంగా మాట్లాడించామని మంచిపనులు మెచ్చుకోరు నిందలు వేయడంకు మాత్రమే బిఆర్‌ఎస్ బిజెపి ఉందని దుయ్య బట్టారు. గత ప్రభుత్వంలో ప్రజల సమస్యలు వినే యంత్రాంగమేలేదు ఇవ్వాల ప్రభుత్వం ప్రజల గొంతును వింటున్నదని ఆయన తెలిపారు. సెక్రటేరియట్ సందర్శకులతో కళకళలాడుతోందని వాహానాల పార్కింగ్‌కు జాగ జరిపోవడంలేదని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాస్వామ్యబద్ధంగా ఉన్నా బిజెపి, బిఆర్‌ఎస్ నిందలు వేస్తున్నదని ఎన్నడైనా సభకు కెసిఆర్ వచ్చారా ఒకే ఒక్కరోజు అసెంబ్లీకి వచ్చారని ఆవేదన చెందారు. అబద్ధాలకు కెసిఆర్ అత్తగారిల్లు తల్లిగారిల్లులాంటి వారిన ఆయన అన్నారు. ఎనిమిది నెలలో రెండులక్షల రుణమాఫీ చేశామని తెలిపారు. ఆరుగ్యారంటీలు అమలుచేస్తాం ఇప్పుడు మహిళలు ఉచితంగా బస్సులలో ప్రయాణిస్తున్నారు సభను సిఎం రేవంత్‌రెడ్డి హూందాగా నడుపుతున్నారు గతంలో కొమటిరెడ్డిని సంపత్‌లను సభనుంచి సస్పెండ్ చేశారని తెలిపారు. ఎనిమిది నెలలో మూడుసార్లు సభ నడిచింది అని ఆయన గుర్తుచేసుకున్నారు.

## స్థానిక ఎన్నికలపై బిజెపి ద్వంద్వ వైఖరి
### ఆ పార్టీ నేతలు ప్రతి పనికి ఆటంకాలు సృష్టిస్తారు
### స్కిల్ యూనివర్సిటీ బిఆర్‌ఎస్‌కు కంటగింపుగా మారింది
### టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** స్థానిక సంస్థలకు కులగణ చేశాకనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తూ మరోవైపు లోకల్‌బాడీలకు నిధులు రాకుండా కేంద్రంలోని బిజెపి పాలకులు అడ్డుకుంటున్నారని టిపిసిసి మీడియా కమిటీ చైర్మన్ సామ రామ్మోహన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం విలేఖరులతో గాంధీభవన్‌లో మాట్లాడుతూ స్థానిక సంస్థల విషయంలో బిజెపి ద్వంద్వ వైఖరితో వ్యహరిస్తున్నదని బిజెపికి ఒక విధానం అంటూ లేదని విమర్శించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తేవడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీధర్‌బాబు, అధికార బృందం విదేశిపర్యటన చేస్తున్నదని అన్నారు. కాగ్నిజెంట్ విస్తరణతో తొలి సక్సెస్ అందుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో స్వచ్చదనం పచ్చదనం పేరుతో కార్యక్రమాలు నడుస్తున్నాయని ఆయన తెలిపారు. గత సర్కార్ కాకిలెక్కలతో కోట్ల రూపాయలు దోచుకుందని దుయ్యబట్టారు., గతసిఎం ఎప్పుడైనా పెట్టుబడుల కోసం విదేశి పర్యటనలు చేశారా అని ఆయన ప్రశ్నించారు. యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి పునాది రాయి వేస్తే బిఆర్‌ఎస్ ఓర్వలేకపోతున్నది స్కిల్‌యూనివర్సిటీతో ఉద్యోగ ఉపాధి అవకాశాలు పెరుగుతాయని ఆయన జోస్యం చెప్పారు. బిజెపి రాష్ట్రనికి ఏంచేసిందో వివరించాలని ఆయన కోరారు. గతపదేళ్లు ఒక్క పైసా ఇవ్వలేదని ఆవేదన చెందారు. స్కిల్ యూనివర్సిటతో భూదందా చేస్తున్నారని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆరోపించారని పాదయాత్రపేరుతో పైసల్‌వసూలు చేసినందుకు మిమ్మల్ని ప్రసిడెంట్ పోస్టు నుంచి తప్పించారని ఆయన ఆరోఇంచారు,. భూదందాకు కేరాఫ్ బిజెపి. కేంద్రమంత్రులుగా బండిసంజయ్, కిషన్‌రెడ్డి ఉండి తెలంగాణకు చేసింది ఏందో తెలపాలని ఆయన నిలదీశారు. టైర్‌టూ సిటిలో కాగ్నిజెంట్ బ్రాంచ్ ఏర్పాటు చేసేలా ఒప్పొందం జరిగిందని తెలిపారు. అమెరికాలో ఉన్న ఆంధ్రా, తెలంగాణ నేతలను రేవంత్‌రెడ్డి రాష్ట్రానికి రావాలని ఆహ్వానిస్తున్నారని ప్రాంతీయ తేడాలు లేకుండా ఎవరైనా తెలంగాణకు రావొచ్చని తెలిపారు.



జంతర్‌మంతర్ ధర్నాలో పాల్గొన్న ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీద మస్తాన్‌రావు, మల్లు రవి, అప్పలనాయుడు, మాజీ ఎంపి విహెచ్ తదితరులు

## జంతర్‌మంతర్ వద్ద బిసి సంఘాల ధర్నా
### దేశవ్యాప్తంగా కులగణన..
### పార్లమెంట్‌లో బిసి బిల్లు పెట్టాలని డిమాండ్
### మద్దతు తెలిపిన కాంగ్రెస్, టిడిపి, వైసిపి పార్టీల ఎంపీలు

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** జనగణనలో కులగణన చేపట్టాలని పార్లమెంట్‌లో బిసిబిల్లు పెట్టాలని.. చట్టసభల్లో బిసిలు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేపట్టారు. జాతీయ బిసి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఎంపిలు ఆర్.కృష్ణయ్య, బీదమస్తాన్‌రావు, మల్లు రవి, నాగరాజు, అప్పలనాయుడు, లక్ష్మీనారాయణ, బాబూరావు, మాజీ ఎంపి వి.హనుమంతరావులతోపాటు పలువరు వామపక్ష ఎంపిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వందలాదిమంది సర్పంచులు, ఎంపిటిసిలు, జెడ్పీటిసిలు, బిసి సంఘాల నాయకులు వివిధ రాష్ట్రాల నుంచి జంతర్‌మంతర్‌కు రావడంతో ధర్నా ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ సందర్భంగా ఎంపి. ఆర్.కృష్ణయ్య మాట్లాడుతూ అన్నిరంగాల్లో అభివృద్ధి చెందిన అగ్రకులాలకు ఒకేరోజులో బిల్లుపెట్టి ఆగమేఘాల మీద 10శాతం రిజర్వేషన్లు పెట్టారని కానీ బిసిలకు చట్టసభల్లో రిజర్వేషన్లు పెట్టాలని 30ఏళ్లుగా పోరాడుతున్నా కేంద్రప్రభుత్వం పట్టించుకవోడం లేదని విమర్శించారు. ధర్నాకు బిసి సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం, యూత్ ప్రెసిడెంట్ భరత్ కుమార్ అధ్యక్షత వహించగా కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో బిసి నాయకులు గొరిగె మల్లేష్, నీల వెంకటేష్, ముత్యం వెంకన్న, డాక్టర్ పద్మలత, మల్లేశం పటేల్, కృష్ణమాచారి, వేముల రామకృష్ణ, మోడి రాందేవ్, లింగం, జయంతి తదితరులు పాల్గొన్నారు.

## శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణలో కఠినంగా ఉండాలి
### అర్థ వార్షిక నేర సమీక్షా సమావేశంలో డిజిపి జితేందర్



మంగళవారం ఎస్‌పిలు, కమిషనర్లు, ఇతర విభాగాల అధికారులతో జరిగిన అర్థ వార్షిక నేరసమీక్షా సమావేశంలో డిజిపి జితేందర్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, మావోయి స్టుల విషయంలో కఠినంగా వుండాలని డిజిపి జితేందర్ జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లను ఆదేశించారు. దీ నిపై క్షేత్రస్థాయి పోలీసింగ్‌ను మరింత పటిష్ఠం చేయాలని ఆయన కోరారు. డిజిపి కార్యాలయంలో మంగళవారం జిల్లాల ఎస్‌పిలు, కమిషనర్లు, ఇతర విభాగాల అధికారులతో జరిగిన అర్థ వార్షిక నేర సమీక్షా సమావేశంలో డిజిపి జితేందర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు పోలీసులపై మరింత నమ్మకం పెరిగేలా చూడాలని, ఇందుకోసం క్షేత్రస్థాయిలో పోలీసింగ్ మెరుగుపడాలని అన్నారు. రౌడీలు, అసాంఘిక శక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మహిళలు, చిన్నారులపై జరిగే నేరాలతోపాటు సైబర్ నేరాలు, డ్రగ్స్ నేరాలను ఎంతమాత్రం సహించవద్దని డిజిపి ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు మరిన్ని చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ ఏడాది ఇప్పటి వరకు గత ఏడాదితో పోలిస్తే రోడ్డు ప్రమాదాలు తగ్గాయని ఆయన తెలిపారు. తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో (టి.నాబ్) డైరెక్టర్ సందీప్ శాండిల్యా రాష్ట్రంలో మా దకద్రవ్యాల వినియోగం, కట్టడికి తీసుకుంటున్న చర్యల గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. డ్రగ్స్ నిర్మూలన విషయంలో కఠినంగా వ్యవహరించాల్సిన అ వసరం వుందని ఆయన చెప్పారు. సిఐడి చీఫ్ శిఖా గోయల్ నేరాల పెరుగుదల, ఏ ఏ విభాగంలో పెరుగుతోందనే దానిపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. నే రాల విశ్లేషణ నివేదికను సమర్పించి, ఆయా నేరాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి దీని నివారణకు తీసుకుంటున్న చర్యలను ఆమె వివరించారు. సైబర్ నేరాల పెరుగుదల, వీటి నివారణకు చేబట్టిన చర్యలు, నేరగాళ్ల నుంచి జప్తు చేస్తున్న నగదును బాధితులకు ఎలా అందజేస్తున్నామనే వివరాలను ఆమె తెలిపారు. కాగా డ్రగ్స్‌తో పాటు సైబర్ నేరాల నివారణకు మరింత పగడ్బందీగా చర్యలు తీసుకోవాలని డిజిపి జితేందర్ పోలీసు అధికారులను ఆదేశించారు. నిఘా విభాగం అధిపతి శివధర్‌రెడ్డి మావోయిస్టు కార్యకలాపాల నివారణకు చేబడుతున్న చర్యలను వివరించారు. దీంతోపాటు శాంతి భద్రతలను ప్రభావితం చేసే ఇతర సమస్యలపై నిరంతరం అప్రమత్తంగా వుండాలని ఎస్‌పిలు, కమిషనర్లను ఆయన కోరారు. గడచిన ఆరు నెలల వ్యవధిలో 33 కేసుల్లో నిందితులకు జీవిత ఖైదు పడేలా చేసిన 36 మంది పోలీసు అధికారులు, 30 మంది ప్రాసిక్యూషన్ అధికారులకు డిజిపి జితేందర్ ఈ సందర్భంగా ప్రశంసా ప త్రాలను అందజేశారు. సమావేశంలో పోలీసు అకాడమి డైరెక్టర్ అభిలాష్ బిస్త్, టెక్నికల్ అదనపు డిజి శ్రీనివాసరావు, పోలీసు సంక్షేమ, పర్సనల్ అదనపు డిజి విజయ్ కుమార్, బెటాలియన్స్ అదనపు డిజి సంజయ్ కుమార్ జైన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగుపరుస్తాం

### తినే తిండి.. పీల్చే గాలి కలుషితం కాకుండా చూసుకోవాలి
### రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్



కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి పొన్నం ప్రభాకర్

**హుస్నాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** హుస్నాబాద్ నియోజకవర్గ వ్యాప్తంగా విద్యా, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని కొత్త చెరువు వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛదనం.. పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా కలెక్టర్ మనుచౌధరితో కలసి హాజరయారు. కొత్త చెరువును పరిశీలించి అక్కడ చేయాల్సిన పనులు మరమ్మతులపై కలెక్టర్‌తో చర్చించారు. మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్ నియో జకవర్గ ప్రజలకు ఎలాంటి సమస్య వచ్చినా పెద్దన్న పాత్ర పోషిస్తానని, విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు కృషి చేస్తామన్నారు.

ప్రజలు తినేఆహారం, తాగే నీరు కలుషితం కాకుండా చూసుకోవడంతోపాటు ప్రభు త్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం, పచ్చదనం కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొని ప్రతీ ఒక్కరు కనీసం ఒక్క మొక్కను నాటాలన్నారు. పుట్టిన రోజు, పెళ్లిరోజు పెద్దల జ్ఞాపకాల రోజుల్లో మొక్కలు నాటి ఆ మొక్కలను జ్ఞాపకాలుగా పెంచుకోవాలన్నారు. ఎన్నికల వరకే రాజకీయాలని ఇప్పుడు అభివృద్ధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామన్నారు. రాష్ట్రంలో ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేకపోయినా కార్యక్రమాలు నడుస్తున్నాయని గుర్తు చేశారు.

#### భూమికోసం.. భుక్తి కోసం పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి గద్దర్

భూమి కోసం, భుక్తికోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం అనేక పోరాటాలు నిర్వహించిన మహానుభావుడు గద్దర్ అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. పట్టణంలోని అమరవీరుల స్తూపం వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్, ప్రొఫెసర్ జయశంకర్ జయంతి, ప్రజా ఉద్యమకారుడు బుహూరుద్దిన్ అలాఖాన్ వర్ధంతి సందర్భంగా వారికి సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో కలసి నివాళి అర్పించారు.

మంత్రి మాట్లాడుతూ హుస్నాబాద్‌లో ఆసియా ఖండంలోనే అతిపెద్ద స్తూపం నిర్మాణంలో గద్దర్ ప్రముఖ పాత్ర పోషించారని అందుకే ఆయన మొదటి వర్ధంతి కార్యక్రమాన్ని ఇక్కడ నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.

ప్రభుత్వంలో గౌరవెల్లి ప్రాజెక్టు కోసం వెంట పడ్డానని ముఖ్యమంత్రి ప్రభుత్వంలో ఒక్క ప్రాజెక్టు కోసం అంత 437 కోట్ల నిధులు కేటాయించిన విషయాన్ని గుర్తు చేశారు.

#### నియోజకవర్గ అభివృద్ధిపై అధికారులతో సమీక్ష

హుస్నాబాద్ నియోజకవర్గ అభివృద్ధిపై మంగళవారం రోజున రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ నియోజకవర్గ స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశం పట్టణంలోని ఇంటిగ్రేటెడ్ ఆఫీస్ కాంప్లెక్స్‌లో నిర్వహించగా సమావేశానికి 7 మండలాల అధికారులు జిల్లా, మండల స్థాయి అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రతీ అధికారి పని చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠినంగా వ్యవహరించాల్సి వస్తుందన్నారు. కార్యక్రమంలో ఆర్‌డివో రాంమూర్తి, తహశీల్దార్ రవిందర్‌రెడ్డితో పాటు నియోజకవర్గ, జిల్లా స్థాయిల అధికారులు పాల్గొన్నారు.



జూరాల నుంచి విడుదలవుతున్న నీరు



శ్రీశైలం 10గేట్ల ద్వారా సాగర్‌కు విడుదలవుతున్న వరద

# కృష్ణమ్మ పరవళ్లు

కృష్ణా బేసిన్‌లో పోటెత్తుతున్న వరద

ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి నిరంతరంగా నీటి విడుదల

జూరాల నుంచి 33గేట్లు ఎత్తి దిగువకు..

కొనసాగుతున్న విద్యుదుత్పత్తి

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 6, ప్రభాతవార్త :** కృష్ణమ్మ పరవళ్లు తొక్కుతున్నది. కర్ణాటక ఎగువన ప్రాంతంలో భారీ వర్షం కారణంగా జూరాల డ్యాంకు వరద ఉధృతంగా కొనసాగుతున్నది. మంగళవారం సాయంత్రం 6గంట లకు అందిన సమాచారం మేరకు జూరాలకు 2,52,000 క్యూసెక్కుల వరద చేరగా 33గేట్లు ఎత్తి స్పిల్ వే ద్వారా 2,22,766 క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 22వేల421క్యూసెక్కులు దిగువకు వదిలారు. జూరాలలో పూర్తి స్థాయి నీటి మట్టం 9.657 టీఎంసీలకు గానూ ప్రస్తుతం 8.415 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది. ఎగువ, దిగువ జూరాల జలవిద్యుత్ కేంద్రాల్లోని విద్యుత్ ఉత్పత్తి కొనసాగు తున్నది. జూరాల నుంచి నెట్టెంపాడు 750క్యూసెక్కులు, సమాంతర కాలువకు 850 క్యూసెక్కులు, కోయిల్‌సాగర్‌కు 315క్యూసెక్కులు విడుదల చేశారు. జూరాల నుంచి 2,49,359 క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది.

**నిండుకుండల్లా ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులు..**

కర్ణాటకలోని ఎగువ ప్రాంతంలో కురుస్తున్న వర్షాలకు ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టులకు జలకళను సంతరించుకున్నది. ఆల్మట్టి డ్యాంకు 3,02,660 క్యూసెక్కులు ఇన్‌ఫ్లో వస్తుండగా 2,00,000 వేల క్యూసెక్కులు అవుట్‌ఫ్లో నమోదు అయింది. ప్రాజెక్టు నీట్టిమట్టం 519.60 మీటర్లు,123.081 టీఎంసీలు కాగా ప్రస్తుతం 517మీటర్లు, 86.335 టీఎంసీల నీట్టిమట్టం ఉన్నది. నారాయణపూర్‌కు 2,00,000 క్యూసెక్కుల వరద వస్తుండడంతో 25గేట్ల ద్వారా 194860 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నట్లుఅధికారులు వెల్లడించారు. ప్రాజెక్టు నీటి మట్టం 492.25మీ. 33.313టీఎంసీలు కాగా ప్రస్తుతం 490.95మీటర్లు, 27.64టీ ఎంసీల నీట్టిమట్టం ఉన్నట్లు అధికారులు తెలిపారు.

**10గేట్లు..12అడుగులు**

శ్రీశైలం ప్రాజెక్టుకు భారీగా వరద చేరుతున్నది. ఎగువన కురుస్తున్న వర్షాలకు కృష్ణమ్మకు వరద పోటెత్తడంతో నిరంతరంగా సాగర్‌కు నీటివిడుదల కొనసాగుతున్నది. మం గళవారం సాయంత్రం 6గంటలకు జూరాల స్పిల్ వే ద్వారా 2,38,276క్యూసెక్కులు, పవర్ హౌజ్ ద్వారా 22,467క్యూసెక్కులు, సుంకేసుల నుంచి 60,354క్యూసెక్కులు శ్రీశైలానికి వచ్చి చేరుతున్నట్లు అధికారులు తెలిపారు. దీంతో ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటిమట్టం 885అడుగులు, 215. 807టీఎంసీలు కాగా ప్రస్తుతం 883.20అడుగులకు చేరగా 205.6627టీఎంసీలకు చేరింది. దీంతో ప్రాజెక్టు 10గేట్లను 12అడుగుల ఎత్తుకు తెరిచి దిగువకు నీటి విడుదల చేశారు. ఏపీ పవర్ హౌస్‌కు 22,406, తెలంగాణ పవర్‌హౌజ్‌కు 37,857క్యూసెక్కుల నీటి విడుదల చేయగా గేట్ల ద్వారా దిగువకు 3,11,790 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలకు కృష్ణా బేసిన్‌లోని అన్ని ప్రాజెక్టులకు జలకళ సంతరించుకున్నది. కర్ణాటక ఎగువ ప్రాంతంలో ఆల్మట్టి, నారాయణపూర్ డ్యాం పరిసర ప్రాంతాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు కృష్ణమ్మ ఉధృతంగా ప్రవహిస్తున్నది.

## రెవెన్యూ శాఖలో పదోన్నతులు కల్పించాలి

### మంత్రి పొంగులేటికి డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి



**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** రెవెన్యూశాఖలో అర్హులైన ఉద్యోగులందరికీ పదోన్నతులు కల్పించాలని డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి విజ్ఞప్తి చేసింది. సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చిరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ మంగళవారం మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. అర్హతుండి రెవిన్యూశాఖలో పదోన్నతులు లభించకపోవడంతో ఏళ్లతరబడి ఉద్యోగులు పదోన్నతుల కోసం ఎదురు చూస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. రెవిన్యూ వ్యవస్థ బలోపేతానికి గ్రామస్థాయిలో అనుభవం ఉన్న వారికి అవకాశం కల్పించాలని కోరారు. రైతులకి మేలు చేసేలా బలోపేతాని ఇటీవల అసెంబ్లీలో ప్రవేశపెట్టిన కొత్త ఆర్వోఆర్ చట్టం-2024 ముసాయిదా చాలా బాగుందన్నారు. కొత్త చట్టంతో రైతులకి, ప్రజలకి ఎంతో మేలు జరుగు తుందన్నారు. ఈ చట్టం దేశంలో ఉత్తమైన చట్టంగా మిగిలిపోతుందన్నారు. ఇటీవల 9 మంది తహసీల్దార్లకి డిప్యూటీ కలెక్టర్లుగా పదోన్నతి కల్పించినందుకు మంత్రి పొంగులేటికి అసోసియేషన్ నేతలు ధన్యవాదాలు తెలిపారు. చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న వాహనాల బిల్లులను సైతం త్వరగా మంజూరు చేయాలని మంత్రిని అసోసియేషన్ నేతలు కోరారు. కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్లు బి గీత, ఎన్ నిర్మల, ఎల్ సుధా, రామ్మూర్తి, వెంకటేశం, ఎం.జయమ్మ, విశాలాక్షి పాల్గొన్నారు.

## 14 జిల్లాలకు ఇన్‌ఛార్జ్ డిఐఇఓల నియామకం

### జిల్లాల్లోని సీనియర్ ప్రిన్సిపాల్స్‌లకి బాధ్యతలు

### ఉత్తర్వులిచ్చిన ఇంటర్ విద్య డైరెక్టర్

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని 14 జిల్లాలకు జిల్లా ఇంటర్ విద్యాధికారులు(డీఐఈవో)ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 14 జిల్లాలోకి ఇన్‌ఛార్జ్ డీఐఈవో, నోడల్ ఆఫీసర్లను నియమిస్తూ ఇంటర్ విద్య డైరక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ములుగు జిల్లా డీఐఈవోగా డి చంద్రకళ, వరంగల్ జిల్లా డీఐఈవోగా డాక్టర్ జి శ్రీధర్, సిద్దిపేట డీఐఈవోగా కె రవీందర్ రెడ్డి, జయశంకర్ భూపాలపల్లి డీఐఈవోగా బి వెంకన్న, జగిత్యాల డీఐఈవోగా కె వెంకటేశ్వర్లు, సూర్యాపేట డీఐఈవోగా వి భానునాయక్, భద్రాద్రి కొత్తగూడెం డీఐఈవోగా హెచ్ వెంకటేశ్వరరావు, మహబూబాబాద్ డీఐఈవోగా సీహెచ్ మదర్, జనగాం డీఐఈవోగా కె జితేందర్ రెడ్డి, వనపర్తి డీఐఈవోగా ఏ అంజయ్య, రాజన్న సిరిసిల్ల డీఐఈవోగా వై శ్రీనివాస్, మంచిర్యాల డీఐఈవోగా కటకం అంజయ్య, కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా డీఐఈవోగా కళ్యాణిని నియమిస్తూ ఇంటర్ విద్య డైరక్టర్ ప్రొసిడింగ్స్ జారీ చేశారు.

## బి కేటగిరి ఇంజనీరింగ్ సీట్లను 29లోపు భర్తీ చేయాలి

### మార్గదర్శకాలను జారీ చేసిన ఉన్నత విద్యా మండలి

### 9 లోపు మూడు ప్రధాన పత్రికల్లో నోటిఫికేషన్ జారీ చేయాలి

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మేనేజ్‌మెంట్ కోటా(బీ కేటగిరి) సీట్ల భర్తీ ప్రక్రియను ఈ నెల 29లోపు పూర్తి చేయాలి. ఇందుకు సంబంధించిన మార్గదర్శకాలను తెలంగాణ ఉన్నత విద్యా మండలి జారీ చేసింది. బీ కేటగిరి సీట్ల భర్తీ కోసం తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ లీడింగ్ పత్రికల్లో నోటిఫికేషన్‌ను ఈ నెల 9 లోపు జారీ చేయాలని సూచించింది. విద్యార్థులు దరఖాస్తు చేసుకోవడానికి కనీసం 6 రోజులు అవకాశం కల్పించాలని ఉన్నత విద్యామండలి కార్యదర్శి ప్రొఫెసర్ శ్రీరామ్ వెంకటేష్ పేర్కొన్నారు. అడ్మిషన్ల ప్రక్రియను ఈ నెల 29లోపు పూర్తి చేయాలని మార్గదర్శకాల్లో పేర్కొన్నారు. అడ్మిషన్ల ప్రక్రియను పూర్తి చేసిన అనంతరం బీ కేటగిరి సీట్లలో వచ్చిన అడ్మిషన్లను సెప్టెంబర్ 10 లోపు సమర్పించాలని సూచిస్తూ తెలంగాణ ఉన్నత విద్యా మండలి పేర్కొంది. ఇంజనీరింగ్ సీట్లలో మేనేజ్‌మెంట్ కోటాలో 30 శాతం సీట్లు అందుబాటులో ఉంటాయి. రాష్ట్రంలోని 156 ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో మొత్తం సీట్లు 1,12,069 సీట్లు అందుబాటులో ఉండగా.. వాటిలో కన్వీనర్ కోటాలో 86,509 సీట్లు అందుబాటులో ఉన్నాయి.

## తిర్మల్‌గిరిలో ప్రభుత్వ జూనియర్ కాలేజీ మంజూరు

### 2024-25 విద్యా సంవత్సరం నుంచే ప్రారంభం:

### ఉత్తర్వులిచ్చిన బుర్రా వెంకటేశం

**హైదరాబాద్, ఆగస్టు 6, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో మరో ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేశారు. సూర్యాపేట జిల్లా తుంగతుర్తి అసెంబ్లీ నియోజకవర్గంలోని తిర్మల్‌గిరిలో కొత్తగా ప్రభుత్వ జూనియర్ కాలేజీని మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇందుకు సంబంధించిన జీవో ఆర్‌టీ నంబర్ 134ను మంగళవారం విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్రా వెంకటేశం జారీ చేశారు. 2024-25 విద్యా సంవత్సరం నుంచే జూనియర్ కాలేజీని ప్రారంభిస్తున్నట్టు ప్రకటించారు. అయితే కొత్తగా ప్రారంభించనున్న ప్రభుత్వ జూనియర్ కాలేజీలో ఏ ఏ కోర్సుల్లో అడ్మిషన్లు తీసుకోనున్నారు.. ఎన్ని సీట్లు అందుబాటులో ఉంటాయనే విష యాలను ఇంటర్ విద్య డైరక్టర్ ఉత్తర్వులిచ్చే అవ కాశం ఉన్నట్టు తెలుస్తోంది.

ఇప్పటికే రాష్ట్రంలో 425 ప్రభుత్వ జూనియర్ కాలేజీలు ఉన్నాయి. ఇప్పుడు కొత్తగా తిర్మల్‌గిరిలో ప్రభుత్వ జూని యర్ కాలేజీని మంజూరు చేశారు.

## అదనపు కట్నదాహానికి వివాహిత బలి

### ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న మహిళ



శ్రీలత (ఫైల్)

**సరూర్‌నగర్, ఆగస్టు 6 ప్రభాతవార్త:** భర్త, అత్తల అదనపు కట్న దాహానికి ఓ వివాహిత బలైంది. ఈ సంఘటన నగర శివార్లలోని మీర్‌పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బడంగ్‌పేట్ గాయత్రీహిల్స్‌లో జరిగింది. ఈ ఘటనకు సంబంధించిన వివరాలిలా ఉనా న్నయి. జిహెచ్‌ఎంసి ఎల్‌బినగర్ సర్కిల్ ఆఫీస్‌లో బిల్ కలెక్టర్‌గా పని చేస్తున్న సైదా బాద్‌కు చెందిన మామిడి సాయిభార్గవ కృష్ణతో నగరంలోని జియాగూడకు చెందిన శ్రీలత (26) వివాహం 2021లో జరిగింది. అప్పట్లో శ్రీలత తల్లిదండ్రులు మధురవేణి, రమేష్‌లు కట్నకా నుకలు ఇచ్చి ఘనంగానే వివాహం జరిపించారు. అయితే ఇటీవల నుండి బడంగ్‌పేట్ గాయత్రీ హిల్ స్‌లో కొత్తగా నిర్మించుకున్న ఇంట్లో సాయి భార్గవ కృష్ణ, శ్రీలత దంపతులు తమ చిన్నారి కూతురు శాన్వితో కలిసి ఉం టున్నారు. ఇదిలా ఉండగా అదనపు కట న్నం కోసం భర్తతో పాటు అత్త చేసే వేధింపులు భరించలేక శ్రీత ఇంట్లో సోమవారం ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. అయితే భర్త, అత్తల కారణంగా బల వర మ్రణానికి పాల్పడిన తమ కూతురు నాలుగు నెలల గర్భవతీ అనీ ఆమె మృతికి వారు అదనపు కట న్నం కోసం చేసిన వేధింపులే కారణమని శ్రీలత తల్లి పోలీ సులకు ఫిర్యాదు చేయడంతో ఇన్స్‌పెక్టర్ నాగ రాజు ఆధ్వర్యంలో పోలీసులు కేసును నమోదు



ప్రజావాణీలో ప్రజల నుంచి సమస్యలు తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా.చిన్నారెడ్డి.

## ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ..

### సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం: చిన్నారెడ్డి

**బేగంపేట ఆగస్టు 6,ప్రభాతవార్త:** ప్రజావాణీ కార్యక్రమానికి రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు జంటనగరాల పరిధిలోని వివిధ ప్రాంతాల నుంచి మహాత్మా జ్యోతీబా పూలే ప్రజాభవన్ లో మంగళవారం నిర్వహించిన ప్రజావాణీ కి పెద్ద సంఖ్యలో ప్రజలు తరలి వచ్చి తమ సమస్యలను వివరిస్తూ ఫిర్యాదులు అందజేసారు. ఈ కార్యక్రమంలో మొత్తం 465దరఖాస్తులు అందాయి. వీటిలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 117, పౌరసరఫరాల శాఖకు సంబంధించి 45, విద్యుత్ శాఖకు సంబంధించి 31, పంచాయితీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖకు సంబందించి 39, మైనార్టీ వెల్ఫేర్ శాఖకు సంబంధించి 58, ఇతర శాఖలకు సంబంధించి 175 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు డా.జి.చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు పాల్గొని దరఖాస్తులను స్వీకరించారు.

ఈ సందర్భంగా డా.జి.చిన్నారెడ్డి మాట్లాడుతూ ప్రజావాణీలో వివిధ సమస్యలపై ఇచ్చే ఫిర్యాదులను పరిశీలించి వారి సమస్యలు వీలైనంత వేగంగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని ఆయన తెలియజేసారు.

## మేడిగడ్డపై డ్రోన్ ద్వారా వీడియో చిత్రీకరించిన గుర్తు తెలియని వ్యక్తి

### కేసు నమోదు చేసిన మహదేవపూర్ పోలీసులు

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

అనుమతి లేకుండా మేడిగడ్డ బ్యారేజ్‌తో పాటు గోదావరి నది ప్రవాహ ప్రాంతాన్ని డ్రోన్ ద్వారా వీడియో చిత్రీకరించిన ఓ గుర్తు తెలియని వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు మహదేవపూర్ ఎస్సై పవన్ కుమార్ తెలిపారు. డ్రోన్ ఎగురవేయడం పట్ల ఇరిగేషన్ అధికారి ఫిర్యాదు చేయడంతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు, మరికొంత మందిపై కేసులు నమోదు అయినట్లు సమాచారం.గత నెల 26న బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటిఆర్ సహ బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు, నేతల బృందం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని మేడిగడ్డ బ్యారేజ్ పర్యటనకు రాగా వారి పర్యటనను, గోదావరి వరద దృశ్యాలను గుర్తు తెలియని వ్యక్తి డ్రోన్ ద్వారా చిత్రికరించి సామాజిక మాధ్యమాల్లో పోస్ట్‌చేసినట్లుగా సమాచారం. నిషేధిత ప్రాంతంకావ డంతో డ్రోన్ ఎగురవేయడంతో ఇరిగేషన్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా మహదేవపూర్ పోలీసులు కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## హర్‌ఘర్ తిరంగా..విజయవంతం చేయాలి

### రుణమాఫీపై కాల్ సెంటర్‌కు ఎక్కువ సంఖ్యలో రైతుల కాల్స్ చేస్తున్నారని వెల్లడి

### కిషన్‌రెడ్డి అధ్యక్షతన బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశం



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అధ్యక్షతన బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఈనెల 11 నుంచి 15 వరకు హర్ ఘర్ తిరంగా జరగనున్న కార్యక్రమం,ప్రస్తుత రాజకీయ పరిస్థితులు,రైతాంగ సమస్యలు,రుణమాఫీ కాకుండా బాధపడుతున్న రైతుల సమస్యలు,నిరుద్యోగ యువత సమస్యలు,మహిళా సమస్యలు, తదితర అంశాలపై చర్చించారు. ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర పదాధికారులు, జిల్లా అధ్యక్షులు, ముఖ్య నేతలు హాజరయ్యారు. బిజెపి రాష్ట్ర పదాధికారుల సమావేశంలో కిషన్‌రెడ్డి మాట్లాడుతూ 11వ సారి ఎర్రకోటపై ప్రధాని మోడీ జాతీయ పతాకాన్ని ఎగరవేయనున్నారని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణలో ప్రతి ఇంటి మీద జాతీయ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ అనేక హామీలు ఇచ్చిందని, ఏ ఒక్కటి అమలు చేయలేదని విమర్శించారు. రాష్ట్ర కార్యాలయంలో రుణమాఫీకి సంబంధించిన కాల్ సెంటర్ ఏర్పాటు చేశామని... రోజు వేల సంఖ్యలో రైతులు కాల్స్ చేస్తున్నారని చెప్పారు. మాకు రుణమాఫీ కాలేదు. ఎవరూ సహాయం చేయట్లేదని రైతులు ఆందోళన చెందుతున్నారని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఏ ప్రాతపదికన రుణమాఫీ చేస్తున్నారో అర్థం కావ ట్లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. కాల్స్ మాట్లాడటానికి మొదట్లో ఒక్కరిని పెట్టామని, రైతుల నుంచి రోజుకి వేల కాల్స్ వస్తుండటంతో ఇపుడు ఆరుగురిని పెట్టినా కాల్స్ లిఫ్ట్ చేయడానికి సమయం సరిపోవట్లే దన్నారు. వచ్చే నాలుగున్నరేళ్లు కష్టపడి పని చేయాలని నేతలకు సూచించారు. మనమీద ఆశతో ప్రజలు తెలంగాణలో 36శాతం ఓట్లు ఇచ్చారని పార్టీ నేతలకు దిశానిర్దేశంచేశారు. ప్రజలు ఇచ్చిన తీర్పును సవాలుగా తీసుకొని అంకిత భావంతో పని చేద్దామంటూ కిషన్‌రెడ్డి తెలిపారు. కేంద్ర బడ్జెట్ అన్ని వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. రేపు చేయాల్సింది ఈరోజే చేసేలా..ఈ రోజు చేయాల్సింది ఇప్పుడు చేసే విధంగా సన్నద్ధం కావాలన్నారు.

## గడువులోగా జాతీయ రహదారుల నిర్మాణాలు పూర్తి చేయాలి

### ఉన్నతస్థాయి అధికారుల సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల



**ఖమ్మం, ఆగస్టు 6, ప్రభాతవార్త:** వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, దాసరి హరిచందన, ప్రత్యేక కార్యదర్శి, రోడ్లు భవనాల శాఖతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణాల మంజూరు, ప్రగతిపై సమీక్షించారు. హైద్రాబాద్ విజయవాడ జాతీయ రహదారిపై ఖమ్మం నుండి సూర్యాపేట ఎంట్రీ వద్ద ఫ్లై ఓవర్ నిర్మాణ పనులు సత్వరమే ప్రారంభించాలని, ఖమ్మం దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులు ప్రగతి, ఖమ్మం దేవరపల్లి దంసలాపురంవద్ద ఎగ్జిట్/ ఎంట్రీ పాయింట్ల కోసం అయ్యే భూసేకరణ ఖర్చులు రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తుందని దానికి అనుగుణంగా ఎన్‌హెచ్‌ఏఐకి లేఖ రాయాలని, తదనుగుణంగా వెంటనే పనులు ప్రారంభమయ్యే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. అదే విధంగా ధంసలాపురం ఎగ్జిట్, ఎంట్రీ పాయింట్‌ల నుండి గ్రీన్‌ఫీల్డ్ హైవే వెంబడి నూతన కలెక్టరేట్ వరకు సర్వీస్ రోడ్డులను కూడా పూర్తి చేసినట్లయితే ఖమ్మంలో ట్రాఫిక్ నియంత్రణకు మరింత సహకరిస్తుందని తెలిపారు. కావున సర్వీస్ రోడ్డులను సత్వరమే మంజూరు చేయాలని కోరారు. అదే విధంగా ఉమ్మడి జిల్లాలో నిర్మాణంలో ఉన్న ఖమ్మం కురవి రోడ్డు, ఖమ్మం కోదాడ రోడ్డు పురోగతిపై సమీక్ష చేశారు. నెహ్రూనగర్ నుండి కొత్తగూడెం జాతీయ రహదారి టెండర్ల దశలో ఉందని, టెండర్ పూర్తికాగానే వాటి నిర్మాణ పనులు మొదలు పెడ్తామని దాసరి హరిచందన తెలియజేశారు. చిల్లకల్లు క్రాస్‌రోడ్డు నుండి బోనకల్లు వైరా తల్లాడ నుండి కొత్తగూడెం వరకు జాతీయ రహదారి మంజూరు కోసం కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు సమర్పించామని త్వరలోనే మంజూరు అవుతుందని మంత్రి తుమ్మల తెలియజేశారు.

## ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టువు గద్దర్: సిఎం రేవంత్‌రెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,ఆగస్టు6:** పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న కాలమా... పోరు తెలంగాణమా అంటూ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి ఆయువుపట్టువుగా నిలిచిన వ్యక్తి గద్దర్ అని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. గద్దర్ వర్ధంతిని పురస్కరించుకుని ఆయన సేవలను ముఖ్యమంత్రి స్మరించుకున్నారు. పేద కుటుంబంలో పుట్టి ఇంజనీరింగ్ విద్యను అభ్యసించిన గద్దర్ ఉన్నత కొలువుల వైపు దృష్టి సారించకుండా ప్రతి ఒక్కరికి కూడు,గూడు,నీడ లభించాలనే లక్ష్యంతో జీవితాంతం తన పాటలతో ప్రజలను చైతన్య పర్చారని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.



మంగళవారం మీడియా సమావేశంలో మాట్లాడుతున్న రవీంద్రనాయక్

## సోయం బాబు రావుపై బిజెపి చర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 6 ప్రభాతవార్త:** బిజెపి నాయకుడు సోయం బాబురావు షెడ్యూల్ట్ కులాల (ఎస్టీ) రిజర్వేషన్‌లలో లంబాడీలను తొలగించాలని చేసిన అనుచిత వ్యాఖ్యలను పార్లమెంట్ మాజీ సభ్యుడు రవీంద్రనాయక్ తీవ్రంగా ఖండించారు. తన సొంత ప్రయోజనాల కోసం బాబురావు లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని కోరుతున్నారని ఆయన ఆరోపించారు. మంగళవారం ఎస్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆయన వ్యాఖ్యలు లక్షలాది మంది లంబాడీలకు తీరని అన్యాయం జరుగుతుందని, తక్షణమే బిజెపి కేంద్ర నాయకత్వం ఆయనపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇటీవల సుప్రీం కోర్టు ఎస్సీ, ఎస్టీల రిజర్వేషన్‌ల వర్గీకరణపై ఇచ్చిన తీర్పు నేపధ్యంలో లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని వ్యాఖ్యానించడం దారుణమన్నారు.

## గద్దరన్న ఆలోచనా విధానాన్ని ప్రభుత్వం ఆచరిస్తుంది

### నెక్లెస్‌రోడ్డులో గద్దరన్న స్మృతివనం కోసం ఎకరం స్థలం: ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క



మంగళవారం రవీంద్రభారతిలో గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలి సమర్పించి జ్యోతిప్రకాసనం చేసి నివాళులర్పిస్తున్న భట్టి విక్రమార్క, సీతక్క, మధుయాష్కీ, శాంతాసిన్హా, అల్లంనారాయణ తదితర అతిథులు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 6 ప్రభాతవార్త :** గద్దరన్న ఆలోచనా విధా నాన్ని ప్రభుత్వం తప్పక ఆచరిస్తుందని ఉపముఖ్యమంత్రి భట్టు విక్రమార్క హామీనిచ్చారు. ఆలోచనలమీద పరిశోధనలు జరుపుతూనే ఉండాలని పిలు పునిచ్చారు. ఫౌండేషన్ చేసే వివిధ కార్యక్రమాల కోసం 3 కోట్ల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తామని ప్రక టించారు. రాష్ట్ర సాకార పోరాటంలో మొదటి పాదయాత్ర చేసింది గద్దరన్ననే అన్నారు. పొడుస్తున్న పొద్దుమీద నడు స్తున్న కాలమా అన్న పాటొక్కటే తెలంగాణ సమాజాన్ని కదిలించి ఉద్య మదిశగా నిడిపించి రాష్ట్రసాకారానికి కారణమైం దన్నారు. సాంస్కృతికరంగంలో సినిమారంగానికి ఇచ్చే ప్రతిష్టాత్మక అవార్డులను గద్దరు పేరుమీద ఇచ్చేందుకు ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకొని ప్రకటించారని గుర్తుచేశారు. గద్దర్ స్ఫూర్తి_వనం- మ్యూజియం కోసం, ఆయన ఆలోచనలు అమలు చేయడానికి, స్మృతివనం కోసం నెక్లెస్ రోడ్డులో ఎకరం స్థలాన్ని కేటాయిస్తామన్నారు. మంత్రి సీతక్క మాట్లాడుతూ గద్దర్ ఉద్యమనేత, ఉద్యమకారుడు, సాంస్కృతిక పోరాటవారధి.. ఇప్పుడు లేకపోవడం బాధాకరమని ఘననివా ళులర్పించారు. తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సౌజన్యంతో గద్దర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రవీంద్రభారతిలో మంగళవారం మధ్యాహ్నం 2నుండి రాత్రి 10వరకు గద్దర్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని మీ జ్ఞాప కాలతో ముందు కుసాగుతూ గద్దరన్న యాదిలో ఘనంగా సాగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ మాజీ ఛైర్మన్ అల్లం నారాయణ నిర్వహణలో ముఖ్యఅతిథులుగా రాష్ట్ర ఉపముఖ్య మంత్రి భట్టి విక్రమార్క, మంత్రి సీతక్కలు, విశిష్ట అతిథులుగా వివేక్, సిపిఐ నారాయణ, బిజెపి మాజీ ఎమ్మెల్సీ రామచంద్రరావు, అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు, కోదండరామ్, బెల్లయ్యనాయక్, మధు యాష్కీ, సునీత మహేందర్‌రెడ్డి, తమిళనాడు నుండి ఎంపి, గద్దర్ ఫౌండేషన్ ఛైర్మన్ శాంతాసిన్హా, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారులు గద్దర్ చిత్రపటానికి పుష్పాంజలితో ఘననివాళులు జోహార్లు అర్పించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన అజ్ఞాతంలో ఉన్న4సంవత్సరాల్లో వ్రాసిన కవిత్వాన్ని, లష్కర్,బోనాల గురించి వ్రాసిన పాటల పుస్త కాన్ని గద్దర్‌ఫౌండేషన్ పుస్తకరూపం తెచ్చిన రెండు పుస్తకాలతోపాటు సుంకర్ భిక్షపతి, జగన్‌రెడ్డి క్రాంతి కుమార్ సహకారంతో గద్దర్‌పై వ్రాసిన భారత దేశ ప్రజాకవి గద్దర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు.

## వేగంగా పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పనులు

### ట్రయల్‌రన్‌కు మరో రెండు మోటార్లు సిద్ధం

**హైదరాబాద్,ఆగస్టు 6,ప్రభాతవార్త:** దక్షిణ తెలంగాణ జిల్లాలకు వరప్రదాయిని పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం పనులు వేగంగా జరుగుతున్నాయి. రూ.32,500 కోట్ల అంచనాలతో 2015లో పిఆర్ఎల్ఐ పనులు ప్రారంభించగా ఆ తరువాత అంచనా వ్యయాలు రూ.55 వేల కోట్లకు సవరించారు. 2023 డిసెంబర్ నాటికి 43శాతం వరకు పనులు పూర్తిచేయబడినాయి. రూ.24వేల కోట్ల రూపాలయు ఖర్చుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఆరు ప్రాధాన్యత ప్రాజె క్టులను2025 మార్చి31లోగా పూర్తి చేయాలని మిగితా 20 ప్రాజెక్టులను డిసెంబర్ 2025నాటికి పూర్తిచేయాలని నిర్ధేశించారు పాలమూరు రంగారెడ్డి ద్వారా 12లక్షల 30వేల ఎకరాలకు నీరు అందించాలని ఇటీవల ముఖ్యమంత్రిరేవంత్‌రెడ్డి నీటిపారుదలశాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పాలమూరులో జరిపిన సమీక్షలో ఇంజనీర్లను ఆదేశించారు. అంతేకాదు రూ.1248కోట్లు కూడా కేటాయించడంతో పనులలో వేగం పుంజుకొంది. నార్లాపూర్ పంపు హౌజ్‌లో 9మోటార్లు ఏర్పాటు చేయాల్సి ఉండగా ఇప్పటికే ఆనాటి బిఆర్ఎస్ పాలకులు ప్రారంభించారు. రెండు, మూడు మోటార్లు డ్రైరన్ కోసం సిద్ధం చేశారు. నాలుగో మోటారు అక్టోబర్ వరకు సిద్ధం చేయనున్నారు. ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ తెలిపితే రెండో మోటార్ ట్రయల్ రన్ చేపట్టే అవకాశం ఉంది.

# 'కమిటీ కుర్రోళ్లు' ప్రీ రిలీజ్ ఈవెంట్

నిహారిక కొణిదెల సమర్పణలో పిక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్‌పి. శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై రూపొందిన 'కమిటీ కుర్రోళ్లు' సినిమాకు యదు



వంశీ దర్శకుడు. అంతా కొత్తవారితో చేస్తున్న ఈ చిత్రం ఇప్పటికీ అందరిలోనూ అంచనాలు పెంచేసింది. ఆగస్టు 9న రిలీజ్ కాబోతోన్న కమిటీకుర్రోళ్ళు చిత్రాన్ని తెలుగు రాష్ట్రాల్లో వంశీనంది పాటి విడుదల చేస్తున్నారు. ఇదివరకు రిలీజ్ చేసిన ట్రైలర్, టీజర్, సాంగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈ మూవీ ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించారు. ఈ ఈవెంట్‌కు మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్, సుప్రీమ్ హీరో సాయి దుర్గతేజ్, అడవిశేష్, వెంకీ అట్లూరి వంటివారు గెస్ట్‌గా విచ్చేశారు. అనంతరం ఈ కార్యక్రమంలో.. వీడియో సందేశంలో మెగాస్టార్ చిరంజీవి మాట్లాడుతూ, 'మా నిహారిక నిర్మించిన కమిటీకుర్రోళ్లు ఆగస్టు 9న రాబోతోంది ఈ చిత్రాన్ని చూశాను. చాలా బాగుంది. మా నిహారిక మల్టీ లాటెంట్. మంచి చిత్రాలు నిర్మిస్తూ తన అభిరుచిని చాటుకుంటోంది. మంచి కథ,కొత్త కాన్సెప్ట్ చిత్రానలు తెలుగు ఆడియెన్స్ ఆదరిస్తూనే ఉంటారు. ఈ చిత్రం ప్రేక్షకుల్ని అలరిస్తుంది. సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ మంచి పేరు వస్తుంది. సినిమా టీంకు ఆల్‌దిబెస్ట్ అని అన్నారు. నాగబాబు మాట్లాడుతూ, నాస్నేహితుడు ఫణికి సినిమాలు అంటే ఫ్యాషన్. నిహారికతో కలిస సినిమా చేస్తాను అని అన్నాడు. ఈ కథ అందరికీ నచ్చింది. ఇందులో ఎన్నోఎమోషన్స్ ఉంటాయి. ఆగస్టు 9న రాబోతోన్న ఈ చిత్రాన్ని అందరూ చూసి ఆదరించండి అని అన్నారు. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ, ఇలాంటి చిత్రం చూసి చాలా ఏళ్లయింది. నాకు పాతరోజులు గుర్తుకొచ్చాయి. ప్రతీ కుర్రాడికి కథ నచ్చుతుంది. ఇంతమంది లాలెంటెడ్ ఆర్టిస్టులను అందిస్తున్న మా చెల్లి నిహారికను చూస్తుంటే గర్వంగా ఉంది. ఆగస్టు 9న చిత్రం దద్దరిల్లబోతోందిఅని అన్నారు. సాయిదుర్గాతేజ్ మాట్లాడుతూ,కమిటీ కుర్రోళ్లు టైటిల్ విన్నప్పుడు నాకు చిన్ననాటి రోజులు గుర్తుకువచ్చాయి. ట్రైలర్ చూసినప్పుడు చాలా నచ్చింది అన్నారు. అడవిశేష్ మాట్లాడుతూ,ఈచిత్రం కోసం అందరూ కమిటెడ్‌గా పనిచేశారని అర్థమవుతోంది. నాక ట్రైలర్ చాలా నచ్చింది. ఈ చిత్రంలో అన్ని అంశాలను చూపించారు. నిహారిక, ఫణికి మంచి సక్సెస్ రావాలి అన్నారు. వెంకీ అట్లూరి మాట్లాడుతూ, సాయి, వరుణ్ నిహారికలే నాకు లైఫ్ ఇచ్చారు. ఇలాంటి ప్రాజెక్ట్ నిర్మించిన నిహారిక, ఫణిగార్లకు థాంక్స్. నిహారిక కొణిదెల మాట్లాడుతూ, ఆరోగ్యం బాగా లేకపోయిన అడిగిన వెంటనే వచ్చిన అడవి శేష్‌కు థాంక్స్ అన్నారు.

# ఎంటర్‌టైన్‌మెంట్ మూవీ 'ఆయ్'

**కడుపుబ్బా నవ్వుకునే**

కామెడీ సినిమాలు రావటం అరుదుగా మారుతున్న తరుణంలో, కుటుంబమంతా కలిసి నవ్వుకునేలా, నవ్వుల పండుగను 'ఆయ్' చిత్రంతో ప్రేక్షకులకు అందించటానికి సిద్ధమైంది ప్రెస్టీజియస్ బ్యానర్ జీఎ2 పిక్చర్స్. ఎనర్జిటిక్ హీరో నార్నే నితిన్, నయన్ సారిక జంటగా నటిస్తున్నారు. అంజి కె.మణిపుత్ర ఈ చిత్రంతో దర్శకుడిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఏస్‌ప్రొడ్యూసర్ అల్లు అరవింద్ సమర్పణలో టాలెంటెడ్ యంగ్ ప్రొడ్యూసర్స్ బన్నీ, విద్యా కొప్పినీడి ఈ ఫన్ ఎంటర్‌టైనర్‌ను నిర్మిస్తున్నారు. ఆగస్టు 15న రిలీజ్ అవుతోన్న ఈ సినిమా ట్రైలర్‌ను చిత్ర యూనిట్ పిఠాపురంలో విడుదల చేసింది. ఆయ్ ట్రైలర్‌ను టీడీపీ నాయకులు వర్మ, మర్రెడ్డి శ్రీనివాస్ విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో.. హీరో నార్నే నితిన్, నయన్‌సారిక, నిర్మాత బన్నీవాస్, డైరెక్టర్ అంజి కె. మణిపుత్ర, కో ప్రొడ్యూసర్ బాలు, టీడీపీ నాయకుడు వర్మ, ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా.. మాజీ ఎమ్మెల్యే వర్మ మాట్లాడుతూ, 'నార్నే నితిన్ జూనియర్ ఎన్టీఆర్‌కి బావమరిది. తను హీరోగా నటిస్తోన్న మూవీ 'ఆయ్'. బన్నీవాస్ ఇప్పటికే పదికిపైగా సినిమా నిర్మించారు. వారి నిర్మాణంలో 'ఆయ్' సినిమా ఆగస్ట్ 15న వస్తుంది. ఈ సినిమా పెద్ద సక్సెక్ కావాలని కోరుకుంటున్నానుని అన్నారు. ఏపీ తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆయ్ సినిమా పెద్ద సక్సెస్ కావాలి. ఈ సినిమా పెద్ద సక్సెస్ కావాలి బన్నీవాన్‌కి ఆర్థికంగా పెద్ద సక్సెస్ తెచ్చిపెట్టాలి. సినిమాలో నటించిన నటీనటులు, సాంకేతిక నిపుణులకు అభినందలని అన్నారు. నిర్మాత బన్నీవాన్ మాట్లాడుతూ, 'ఆయ్'.. ఇది పక్కా గోదావరి జిల్లాల సినిమా. సినిమా థియేటర్‌నుంచి బుగ్గలు, పొట్ట నొప్పితో బయటకు వస్తారని గ్యారంటీగా చెప్పగలను. పిఠాపురంలో సినీవేడుకను నిర్వహించి కొత్త అడుగుకి వేశాం. రామ్‌మిర్యాల నాయకి అనే సాంగ్‌తోపాటు మరోసాంగ్ అద్భుతంగా కంపోజ్ చేశారు. హీరోయిన్ నయసారిక మాట్లాడుతూ, గోదావరి జిల్లాల్లో అన్నీ ఎమోషన్స్ అన్నీ ఈ సినిమాలోఉన్నాయి. సినిమాని కచ్చితంగా ఎంజాయ్‌చేస్తారు. అది మా టీమ్ చేస్తోనన ప్రామిస్ అన్నారు. నటుడు అంకిత్ మాట్లాడుతూ, ఓ దేశ రాజధానికున్న అటెన్షన్‌ను ఈ రోజు పిఠాపురం సంపాదించకుంది. దర్శకుడు అంజి కె. మణిపుత్ర మాట్లాడుతూ,'ఆయ్' ట్రైలర్‌లో ఎంతగా నవ్వించామో, సినిమా అంతా అలాగే ఎంజాయ్ చేస్తారో. నవ్వుతూనే చిన్న చిన్న ఎమోషన్స్ చూపించాం. నిర్మాత బన్నీవాన్ ఎంతో సపోర్ట్ అందించారు. రామ్ మిర్యాలకిథాంక్స్. సినిమా కో ప్రొడ్యూసర్స్ రియాజ్, భాను ప్రతాప్, నిర్మాత విద్యాకొప్పిడికి, చిత్ర సమర్పకులు అల్లు అరవింద్‌కి థాంక్స్ అన్నారు. కోప్రొడ్యూసర్ భానుప్రతాప్ మాట్లాడుతూ, పిఠాపురం పేరులో పవర్‌ఉంది. మీరందూ కలిసి ఈ సినిమాకు ఇంకా పవర్‌ను ఇవ్వాలని కోరుకుంటున్నాను అన్నారు. హీరో నార్నే నితిన్ మాట్లాడుతూ, 'ఆయ్' ట్రైలర్ అందరికీ నచ్చేలా ఉంటుందని అనుకుంటున్నాను. ఈ సినిమాను చూసి అందరూ ఆదరించాలని కోరుకుంటున్నాను అన్నారు. రాజ్‌కుమార్ కసిరెడ్డి మాట్లాడుతూ, 'ఆయ్' ట్రైలర్ అందరికీ నచ్చేలా ఉంటుంది.




## పుష్ప-2 ది రూల్

ఐకాన్ స్టార్ అల్లుఅర్జున్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పుష్ప-2. ది రూల్ బ్రిలియంట్ డైరెక్టర్ సుకుమార్ దర్శకత్వంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన పాన్ ఇండియా చిత్రంగా ఈ చిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ అసోసియేషన్ విత్ సుకుమార్ రైటింగ్స్ బ్యానర్స్‌పై నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మిస్తున్నారు. డిసెంబరు 6న చిత్రం ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకు రానుంది. అయితే ఈ చిత్రానికి సంబంధించిన విడుదలైన ప్రతి ప్రమోషన్ కంటెంట్ అందరిలోనూ అంచనాలు పెంచేస్తున్నాయి. టీజర్‌తో



పాటు విడుదలైన రెండుపాటలకు అనూహ్య స్పందన వచ్చింది. దేవిశ్రీ ప్రసాద్ అత్యద్భుతమైన సంగీతానికి, చంద్రబోస్ సాహిత్యానికి.. ఆ పాటల్లో హీరో స్టెప్స్ అందరూ ఫిదా అవుతున్నారు. రోజు రోజుకు అంచనాలు పెంచు కుంటున్న ఈ చిత్రం గురించి ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఎదురు చూస్తున్నారు. కాగా ప్రస్తుతం ఈ చిత్రం షూటింగ్ ఆర్‌ఎఫ్‌సీలో భారీ వ్యయంతో వేసిన సెట్‌లో చాలా లావిష్‌గా జరుగుతుంది. ప్రస్తుతంపతాక సన్నివేశాలు అత్యంత అద్భుతంగా చిత్రీకరించే పనిలో వున్నారు. హీరోతోపాటు సినిమాలోని కీలకనటులు పాల్గొంటున్నారు. సినిమాకు ఈ సన్నివేశాలు ఎంతో హైలైట్‌గా వుండబోతున్నాయని అంటున్నారు. అంతేకాదు. రేపు థియేటర్‌లో ఈ పతాకసన్నివేశాలు గూజ్ బంప్స్ వచ్చే విధంగా వుంటాయని అంటున్నారు. సో. అల్లుఅర్జున్ అభిమానులు మరో బ్లాక్‌బస్టర్ కోసం వేయిట్ చేయడమే తరువాయి అంటున్నారు.

# 'మిస్టర్ బచ్చన్' థియేట్రికల్ ట్రైలర్



మాస్ మహారాజా రవితేజ, మాస్ డైరెక్టర్ హరీష్‌శంకర్ హైలీ యాంటిసిపేటెడ్ మూవీ 'మిస్టర్ బచ్చన్' అన్ని కమర్షియాల్ ఎలిమెంట్స్‌తో హ్యూజ్ బజ్ క్రియేట్ చేస్తోంది. సినిమా షూట్ పూర్తి చేసుకుని ఆగస్టు 15న రిలీజ్ అవుతుండగా, అంచనాలను పెంచేలా ప్రమోషనల్ క్యాంపెయిన్ జరుగుతోంది. మేకర్స్ తాజా రవితేజ, భాగ్యశ్రీ బోర్స్ రొమాంటిక్ పోస్టర్‌ని విడుదల చేశారు. ఈ పోస్టర్ లీడ్ పెయిర్ ఇంటిమిటేట్ మూమెంట్‌ని ప్రజెంట్ చేస్తోంది. ఈ రొమాంటిక్ పోస్టర్ ప్రేక్షకులను చాలా ఎట్రాక్ట్ చేసింది. ట్రైలర్ లాంచ్‌కు బజ్‌ని క్రియేట్ చేసింది. ఆగస్టు7న విడుదల కాన్ను ట్రైలర్, రొమాంటిక్, యాక్షన్ - ప్యాక్ట్ ఎలిమెంట్స్ రెండిటినీ బ్లెండ్ చేస్తూ సినిమా నెరేటివ్ పై ఇన్‌సైట్ అందజేస్తుందని భావిస్తున్నారు. నిర్మాత టి.జి.విశ్వ ప్రసాద్ పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై అత్యద్భుతమైన గ్రాండియర్‌తో ఈ సినిమాని నిర్మిస్తున్నారు. మిక్కి జే మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు. సినిమాటోగ్రాఫర్ అయాంకబోస్ అద్భుతమైన విజువల్స్ అందిస్తున్నారు. బ్రహ్మకడలి ప్రొడక్షన్ డిజైన్ టాప్ క్లాస్‌లో వుండబోతోంది. ఈ చిత్రానికి ఉజ్వల్ కులకర్ణి ఎడిటర్. తారాగణం: రవితేజ, భాగ్యశ్రీ, జగపతిబాబు, సచిన్‌ఖేడేకర్, సత్య, నెల్లూరు సుదర్శన్, తదితరులు.

సాంకేతిక సిబ్బంది: రచన, దర్శకత్వం: హరీష్ శంకర్, నిర్మాత: టీజీ విశ్వప్రసాద్, బ్యానర్: పీపుల్ మీడియా ఫ్యాక్టరీ, సమర్పణ: పనోరమ స్టూడియోస్ అండ్ టి-సిరీస్, సంగీతం: మిక్కీ జె మేయర్, డీవోపీ: అయాంక బోస్, సహనిర్మాత: వివేక్ కూచిభొట్ల, పొడక్షన్ డిజైనర్: బ్రహ్మ కడలి, ఎడిటింగ్: ఉజ్వల్ కులకర్ణి, పీఆర్వో: వంశీ-శేఖర్, మార్కెటింగ్: ఫస్ట్ షో, మేకప్ చీఫ్: ఐ శ్రీనివాస్ తదితరులు.

# 'దేవర' 'చుట్టమల్లె' సాంగ్ అదుర్స్



మ్యాన్ ఆఫ్‌మాసెస్ ఎన్టీఆర్ టైటిల్ పాత్రలో నటిస్తోన్న భారీ బడ్జెట్ పాన్ ఇండియా చిత్రం 'దేవర'. కొరటాల శివ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న ఈ చిత్రం ప్రపంచ వ్యాప్తంగా సంచలనాలను సృష్టిస్తోంది. నందమూరి కళ్యాణ్‌రామ్ సమర్పణలో భారీ అంచనాలతో ఎన్టీఆర్ ఆర్ట్స్, యువసుధ ఆర్ట్ పతాకాలపై మిక్కిలినేని సుధాకర్ హరికృష్ణ.కె సినిమాను అన్‌కాంప్రమైజ్డ్‌గా నిర్మిస్తున్నారు. బాలీవుడ్ బ్యూటీ జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తోన్న ఈ చిత్రంలో మరో బాలీవుడ్ స్టార్ సైఫ్ అలీఖాన్ కీలకపాత్రలో నటిస్తున్నారు. రీజెంట్‌గా మేకర్స్ 'దేవర' నుంచి మ్యూజికల్ ప్రమోషన్స్ నుస్టార్ట్‌చేశారు. అందులో భాగంగా ఇప్పటికే విడుదలైన 'పియర్ సాంగ్..' సెన్సేషన్ క్రియేట్ చేసింది.తాజాగా సినిమా రెండో పాటను విడుదల చేశారు. 'చుట్టమల్లె..' అంటూ సాగే ఈ రొమాంటిక్ సాంగ్, అందులోని విజువల్స్ ఫ్యాన్స్‌కి, ప్రేక్షకులకు పెద్ద ట్రీట్‌లా ఉంది. ఎన్టీఆర్ స్టైలిష్ లుక్‌లో కనిపిస్తున్నారు. జాన్వీ కపూర్ అందం వావ్ అనిపిస్తోంది. ఇద్దరి జోడీ, మ్యూజిక్‌కి తగినట్లు వారు వేసిన డ్యాన్స్ మూమెంట్స్‌తో ఇంటర్నెట్ పాట వైరల్ అవుతోంది. హీరోపై తనకున్న ప్రేమ హీరోయిన్ చెప్పటమే ఆ సాంగ్. పాటను రామజోగయ్యశాస్త్రి అద్భుతంగా రాశారు. ఎన్టీఆర్, జాన్వీ జంట పాటలో రొమాంటిక్‌గా కనిపించటంఅభిమానులకు కనువిందుగాఉంది. ఇద్దరిమధ్య కెమిస్ట్రీఅద్భుతంగాఉంది. బీచ్‌తీరంలో ఎన్టీఆర్ డాన్స్, జాన్వీకపూర్ గ్లామర్ అవతార్‌లో కనిపిస్తూ, మనసును హత్తుకుంటోంది.

మీనాక్షి చౌదరి నయా లుక్



# 15న 'తంగలాన్' రిలీజ్

చియాన్ విక్రమ్ హీరోగా నటిస్తున్న పీరియాడిక్ యాక్షన్ మూవీ 'తంగలాన్'. ఈ చిత్రాన్ని దర్శకుడు పా రంజిత్ రూపొందిస్తున్నారు. నీలమ్ ప్రొడక్షన్స్‌తో కలిసి స్టూడియో గ్రీన్ ఫిలింస్ బ్యానర్‌పై ప్రముఖ నిర్మాత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మిస్తున్నారు. 'తంగలాన్' సినిమాలో పార్వతీ తిరువోతు, మాళవిక మోహన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. కోలార్ గోల్డ్ ఫీల్డ్ ఫీల్డ్స్ నేపథ్యంలో యదార్థ ఘటనల ఆధారంగా ఈ సినిమా రూపొందింది. 'తంగలాన్' సినిమా స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఈ నెల 15న వరల్డ్‌వైడ్‌గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. తెలుగులో ఈ చిత్రాన్ని మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూషన్ రిలీజ్ చేస్తోంది. ఈ రోజు 'తంగలాన్' చిత్ర ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హీరో విక్రమ్ మాట్లాడుతూ, పా రంజిత్ నా ఫేవరేట్ డైరెక్టర్. ఆయన తీసిన ప్రతి సినిమా నాకు ఇష్టం. ఆయనతో మూవీ చేయాలని ఎప్పటి నుంచో ఉండేది. ఆయన 'తంగలాన్' కథ నా దగ్గరకు తీసుకొచ్చినప్పుడు చాలా హ్యాపీగా ఫీలయ్యా. ఇది తెలుగు, కన్నడ అని కాదు ప్రతి ఒక్కరికీ రిలేట్ అయ్యే స్టోరీ .ఈ సినిమా కథ మిమ్మల్ని ఆకట్టుకుంటుంది. తంగలాన్ అనేది తెగపేరు. ఈ సినిమాలో నా క్యారెక్టర్ లుక్స్ చూసినప్పుడు ఒక్కోసారి ఒక్కో అంచనాలు ఏర్పడ్డాయి. ఫస్ట్‌లుక్ రిలైజ్ చేసినప్పుడు ఇది కేజీఎఫ్‌లా ఉంటుందా అని అన్నారు. నాయుకుడి గెటప్ రిలీజ్‌చేసినప్పుడు ఇది రా అండ్ రస్టిక్‌గా వుంటుందని అన్నారు. కానీ 'తంగలాన్' లో అన్ని అంశాలున్నాయని అన్నారు. హాలీవుడ్ నటుడు డేనియల్ మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమాకోసం పా రంజత్ అప్రోచ్ అయ్యారు. నేను ఆయన సినిమాలు చూసి ఇంప్రెస్ అయ్యాను. ఇండియా సినిమా ఎనర్జీ, స్పాన్ చాలా పెరిగింది. హాలీవుడ్‌ను ఇండియన్ సినిమా దాటేందుకు ఒక్క అడుగు దూరంలో వుంది. అంతర్జాతీయంగా అందరికీ కనెక్ట్ అయ్యే స్టోరీస్ చేస్తే ఇండియన్ సినిమా హాలీవుడ్‌ను దాటేస్తుందని అన్నారు. హీరోయిన్ మాళవిక మాట్లాడుతూ, నేనెప్పుడు నన్ను నేను ప్రూఫ్ చేసుకునే కథల్లో, క్యారెక్టర్లో నటించాలని కోరుకుంటున్నాను.'తంగలాన్' సినిమాతో అలాంటి అవకాశం దక్కడం సంతోషంగా ఉంది. ఈ చిత్రంలో ఆరతి అనే క్యారెక్టర్‌లో నటించారు.ఈ క్యారెక్టర్ మిమ్మల్ని సర్‌ప్రైజ్ చేసుంది. విక్రమ్‌తో కలిసి నటించడం కొత్త ఎక్స్‌పీరియన్స్ ఇచ్చిందని అన్నారు.



హీరోయిన్ పార్వతీ తిరువోతు మాట్లాడుతూ, 'తంగలాన్' సినిమాలో మేమంతా మా క్యారెక్టర్స్ చేశాం. నటీనటులుగా మా పని ఫినిష్ చేశాం. ఇక ప్రేక్షకుల తీర్పు కోసం వేచి చూస్తున్నాం. అందరికీ రిలేట్ అయ్యేలా ఉంటుంది. ఆడియెన్స్ మమ్మల్ని ఈ మూవీతో ఎంతో ఆదరిస్తారని చూడాలని కోరుకుంటున్నాని అన్నారు.

# 'బేబీ' మీట్ ది ప్రెస్

ఆనంద్ దేవరకొండ, విరాజ్‌అశ్విన్, వైష్ణవి చైతన్య ప్రధాన పాత్రల్లో మాస్ మూవీ మేకర్స్ బ్యానర్‌పై ఎస్‌కేఎన్ నిర్మాణంలో దర్శకుడు సాయి రాజేశ్ రూపొందించిన కల్ట్ బ్లాక్ బస్టర్ బేబీ మరో హిస్టారిక్ ఫీట్ చేసింది. తాజాగా జరిగిన ఫిల్మ్ ఫేర్ సౌత్ 2024 అవార్డ్స్‌లో బేబీ సినిమాకు 5 అవార్డ్స్ దక్కాయి. 8 నామినేషన్స్‌లో 5 అవార్డ్స్ గెల్చుకుంది బేబీ. ఈ నేపథ్యంలో మీడియాతో ప్రత్యేకంగా మాట్లాడారు మూవీ టీమ్. ఈ కార్యక్రమంలో.. లిరిసిస్ట్ అనంత్ శ్రీరామ్ మాట్లాడుతూ, నా కెరీర్‌లో దక్కిన రెండో ఫిలిం ఫేర్ అవార్డ్ ఇది. పుష్కరకాలం తర్వాత ఫిలిం ఫేర్ అవార్డ్ రావడం హ్యాపీగా ఉంది. ఈ వేదిక మీదున్నఏ ఒక్కరు లేకున్నా నాకు ఈఅవార్డ్ వచ్చేది కాదు. విజయ్ బుల్గానరి బ్యూటిఫుల్ ట్యూన్ చేశారు. మీ అందరి కృషి వల్లే మేఘాలిలా పాటకు ఫిలింఫేర్ అవార్డ్ దక్కింది అన్నారు. సింగర్ శ్రీరామ్ చంద్ర మాట్లాడుతూ, బేబి సినిమాలో నేను పాడిన ఓ రెండు మేఘలిలా పాటకు బెస్ట్ సింగర్‌గా ఫిలింఫేర్ అవార్డ్ దక్కడంతో సంతోషంగా ఉంది. ఇది నా కెరీర్‌లో దక్కిన మొదటి ఫిలిం ఫేర్. ఈ పాట పాడే అవకాశమిచ్చిన రాజేష్, ఇతర టీమ్ అందరికీ థాంక్స్. సంగీత దర్శకుడు విజయ్ బుల్గానిన్ మాట్లాడుతూ, నేనొక మంచి మూవీ చేయాలని.. కెరీర్‌లో ఒక్కసారైనా ఫిలింఫేర్ అందుకోవాలనే రెండు కోరికలు నాకు ఉండేవి ఈ రెండూ బేబి సినిమాతో తీరడం సంతోషంగా వుంది. ఈ సినిమాకు వర్క్ చేసే అవకాశం ఇచ్చిన డైరెక్టర్ సాయిరాజేశ్‌ని మర్చిపోలేనని అన్నారు. కోప్రొడ్యూసర్ ధీరజ్ మొగిలినేని మాట్లాడుతూ, బేబీ సినిమాతో మా జర్నీ మర్చిపోలేనిది. బేబీ చిత్రానికి 5 ఫిలింఫేర్ సౌత్ అవార్డ్ దక్కడం సంతోషంగా ఉంది. టీమ్ మెంబర్స్ అందరికీ కంగ్రాట్స్ చెబుతున్నా.మా సినిమా నేషనల్ అవార్డ్స్ అందుకోవాలని అన్నారు. హీరోయిన్ వైష్ణవి చైతన్య మాట్లాడుతూ,ఫిలింఫేర్‌లో బేబీ సినిమాకు నేను బెస్ట్ యాక్ట్రెస్‌గా పురస్కారం అందుకోవడం, మా మూవీకి అవార్డ్స్ దక్కడం సంతోషంగా ఉంది. నాకు ఇలాంటి గొప్ప మూవీలో నటించే అవకాశం ఇచ్చిన నిర్మాత ఎస్‌కేఎన్ డైరెక్టర్ సాయి రాజేశ్, మాకు సపోర్ట్‌గా ఉన్న మారుతికి థాంక్స్ అని అన్నారు. డైరెక్టర్ సాయి రాజేశ్ మాట్లాడుతూ, మా బేబి సినిమాకు ఫిలింఫేర్‌లో 8 నామినేషన్స్‌కు 5 అవార్డ్సు దక్కడం సంతోషంగా వుంది.మా అందరికీ ఇది ఫస్ట్ ఫిలింఫేర్. మా సినిమాకు క్రికెట్స్ మెచ్చిన బెస్ట్ మూవీ అవార్డ్ దక్కింది అన్నారు.



# రోజుకో గంట చదివి లక్షల జీతం ..



నెల తిరిగేసరికి ఇంటి అద్దె కట్టడానికి నాన్న పడుతుననన కష్టాన్నీ.. ఇద్దరమ్మాయిలే ఎలా నెట్టుకొస్తామో ఈ జీవితాన్ని అని అమ్మ పడుతున్న ఆవేదనను కళ్లారా చూసింది. కోచింగ్ ఊసే లేకుండా నాలుగేళ్లపాటు రోజుకో గంట సాధన చేసి కోడింగ్‌పై పట్టు పెంచుకుంది. పే-పాల్ కంపెనీలో రూ.34 లక్షలకుపైగా వార్షిక వేతనానికి ఎంపికయింది. కన్నవాళ్ల కలల్నీ, ఇబ్బందుల్నీ తీర్చాలను కుంటోంది. ఆమే హుజూరాబాద్‌కి చెందిన యాల్ల కృష్ణవేణి.

పేదింటి ఆడబ్డిని.. అమ్మానాన్నల కష్టాలు చూస్తూ పెరిగా. ఇంజినీరింగ్ పూర్తయ్యేసరికి ఎలాగైనా మంచి ప్యాకేజీతో ఉద్యోగం అందుకోవాలననది నా లక్ష్యం. దాన్ని సాధించగలిగా, అయితే, ఈ విజయం అంత సులవుగా మాత్రం రాలు. మాది హనుమకొండ జిల్లా పెంచికల్‌పేట. నాకు ఊహ తెలిసేనాటికే అమ్మానాన్నలు ఉపాధి కోసం హుజూరాబాద్‌కు వచ్చేశారు. నాన్న సదిరెడ్డి ప్రైవేటు చిట్‌ఫండ్‌లో ఉద్యోగి. అమ్మ అంజలి గృహిణి. చెల్లె హరిప్రియ మెడిసిన్ చదువుతోంది. అమ్మానాన్నలు మాకోసం ఎంతో కష్టపడుతున్నారని చిన్నప్పుడే అర్థమైంది. ఆ ఇబ్బందుల నుంచి గట్టెక్కాలంటే చదువు తప్ప మరో దారి లేదని భావించా. అందుకే, ఏ తరగతైనా నేనే ఫస్ట్ బిటెక్ హనుమకొండ సమీపంలోని ఎస్సార్ కళాశాలలో సిఎస్ఇలో ఏరాను.

**ఆ భయం వెంటాడటంతో....** ఓ పక్క ఇంజినీరింగ్ పూర్తయినా ఉద్యోగాలు దొరక్క ఇబ్బందిపడుతోన్న సీనియర్ల పరిస్థితి ఆందోళన కలిగిస్తే, మరో పక్క ఇంటి అద్దె చెల్లించలేని నాన్న స్థితి కలవరపెట్టింది. దీంతో అందరికంటే భిన్నంగా చదివితేగానీ అనుకున్న లక్ష్యం చేరుకోలేనని అర్థమైంది. అందుకే, చదువుతో పాటు ఇతర నైపుణ్యాలపైనా పట్టు తెచ్చుకోవాలనుకున్నా. ఇందుకోసం రోజూ ఒక గంటపాటు కోడింగ్‌పై పట్టు పెంచుకోవడం ఆరంభించా. మధ్యమధ్యలో సినిమాలు, రీల్స్.. వంటి వాటి గురించి స్నేహితులు చెప్పినా.. నాకు మాత్రం నా లక్ష్యమే గుర్తొచ్చేది. అవి చూసేత కాసేపు ఆనందంగా అనిపించొచ్చు కానీ, నేను ఎంచుకున్న పంథాలో విజేతగా నిలిస్తే ఎప్పటికీ సంతోషమే నా వెంట ఉంటండదని నాకు నేను సర్దిచెప్పుకొనేదాన్ని.


**ఎప్పటికప్పుడు అప్‌డేటెడ్‌గా...** ఇలా బిటెక్ మొదటి ఏడాది నుంచి ఫైనల్ ఇయర్ వరకు రోజూ కచ్చితంగా ఫోన్ ల్యాప్‌టాప్‌లను కేవలం కోడింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నైపుణానయల్ని నేర్చుకునేందుకే వాడా. తాజాగా వచ్చిన చాట్‌జీపిటీలో ప్రతిభ చూపించి మూడునెలల పెయిడ్ ఇంటర్న్‌షిప్ అవకాశం దక్కించుకున్నా. తరవాత జరిగిన క్యాంపస్ ఇంటర్వ్యూలో పే-పాల్ కంపెనీలో రూ.34.40 లక్షల ప్యాకేజీతో ఉద్యోగానికి ఎంపికాయ్య. అంటే నెలకు సగటున 2,86 లక్షల జీతాన్ని ఒదుకోబోతున్నా. నాన్న ఇప్పటికీ రూ.15 వేల కోసం పడుతున్న కష్టం చూసి.. నా శ్రమ ఫలించిందనే సంతోషం ఇప్పుడు మనస్ఫూర్తిగా కలుగుతుంది. ఎవరికైనా నేనొకటే చెబుతా.. ఎంత కష్టమైనా ఇష్టమైన దాని కోసం కష్టపడితే కచ్చితంగా విజయం సాధించగలమనడానికి నేనే ఓ ఉదాహరణ. □

# సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్



మిలిటరీలో చేరాలనుకోవడమే ఓ సాహసమనుకుంటే.. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రం సియాచిన్‌లో విధులు నిర్వర్తించాలనుకోవడం ప్రాణాలను ఫణంగా పెట్టడమే! ఏ కాలమైనా-50 డిగ్రీల ఉష్ణోగ్రత, మంచు దుప్పటి కప్పుకొన్న కొండలు, ప్రమాదకరంగా విరిగిపడే కొండ చరియలు, శత్రుమూకలు ఎప్పుడు.. ఎటు నుంచి దాడి చేస్తాయో తెలియని పరిస్థితులు.. చేస్తే ఇలాంటి చోటే ఉద్యోగం చేయాలనుకుంది కెప్టెన్ సుప్రీత సిటీ. దేశ సేవకే తన జీవితాన్ని అంకితమివ్వాలని మూడేళ్ల క్రితం ఇండియన్ ఆర్మీలో చేరిన ఆమె. ఇటీవలే తన కలను నెరవేర్చుకుంది. ఆర్మీ ఎయిరడ్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న చరిత్ర సృష్టించింది. సుప్రీతది మైసూరు. బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో డిగ్రీ పూర్తిచేసిన ఆమె.. అక్కడి జెఎస్ఎస్ లా కాలేజీలో న్యాయవిద్యను అభ్యసించింది. చిన్నతనం నుంచి ఆమెకు దేశభక్తి ఎక్కువ. దీనికి తోడు ఆమె కుటుంబంలో చాలామంది ప్రభుత్వోద్యోగాల్లో స్థిరపడిన వారే! ఇదే తనను దేశసేవ వైపు వచ్చేలా ప్రేరేపించిందంటోందామె.

**ఎన్‌సిసిలో చేరి...** నాది ప్రభుత్వోద్యోగ నేపథ్యం ఉన్న కుటుంబం. నాన్న తిరుమలేశ్. సబ్ స్పెక్టర్‌గా పనిచేస్తున్నారు. అమ్మ నిర్మల గృహిణి. మా తాతముత్తాతలూ ప్రజా సేవ చేసిన వారే. ఇలా వీళ్లను చూస్తూ పెరిగిన నేనూ.. పబ్లిక్ సర్వీస్‌లోకి రావాలను కున్నా. పైగా నాకు చిన్నతనం నుంచి దేశ సేవ చేయడమంటే ఇష్టం. ఈ మక్కువతోనే స్కూల్లో ఉన్నప్పుడే ఎన్‌సిసిలో చేరాను. ఎన్‌సిసి ఎయిర్ వింగ్-సి' సర్టిఫికెట్ కూడా పొందాను. ఎన్‌సిసి క్యాడెట్‌గా పలుమార్లు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని కర్తవ్య పథ్‌లో 'కర్ణాటక-గోవా' దళానికి నాయకత్వం వహించా. 2016లో ఆలిండియా వాయు సైనిక్ క్యాంపునకూ ప్రాతినిథ్యం వహించా..' అంటోన్న సుప్రీతకు ఆటలన్నా భలే ఇష్టమట! ఈ క్రమంలోనే స్కూల్లో ఉన్నప్పుడే పలు క్రీడల్లో పాల్గొని సతా చాటిందామె.



**కఠోర శిక్షణతో రాటుదేలి..!** దేశ సేవ చేయాలన్న మక్కువతో 2021లో ఇండియన్ ఆర్మీలో చేరిన సుప్రీత.. లెఫ్టినెంట్‌గా తొలి బాధ్యతలందుకుంది. అయితే అంతకంటే ముందు చెన్నైలోని ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీలో కఠోర శిక్షణ తీసుకుందామె. రక్షణ రంగంలోకి వచ్చాకా ఆమె దృష్టంతా సియాచిన్ యుద్ధక్షేత్రం పైనే ఉండేది. అందుకే ఎప్పటికైనా ఇక్కడ విధులు నిర్వర్తించాలని లక్ష్యంగా పెట్టుకున్న సుప్రీత.. ఇక్కడి ప్రతికూల పరిస్థితుల్ని తట్టుకునేలా తన శిక్షణను కొనసాగించింది. ఇలా ఆమె ధైర్యసాహసాలు, సంకల్పానికి తగినట్లే అనంత్‌నాగ్, జబల్‌పూర్, లేహ్.. వంటి వ్యూహాత్మక ప్రదేశాల్లో శిక్షణ నిమిత్తం ఆమెను పంపించారు. ఆర్మీ అధికారులు, ఓ వైపు వాళ్ల అంచనాల్ని నిజం చేస్తూనే.. మరోవైపు విధుల్లో తెగువను ప్రదర్శించేదామె. ఇదే ఆమెను సియాచిన్ యుద్ధక్షేత్రంలో ఆఫీసర్ నియమించేలా చేసింది. తద్వారా 'ఆర్మీ ఎయిర్ డిఫెన్స్ దళం' నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం దక్కించుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా చరిత్ర సృష్టించింది సుప్రీత. ప్రపంచంలోనే అతి ఎత్తైన యుద్ధక్షేత్రంగా పిలిచే ఈ ప్రదేశంలో అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితులుంటాయి. వీటికి తోడు శత్రు దాడులూ ఎక్కువే! ఇలాంటి ప్రదేశంలో పనిచేసినప్పుడే మన సత్తా ఏంటో తెలుస్తుందంటోంది డేరింగ్ ఆఫీసర్. ఇక గతంలో ఆర్మీలోని 'ఫైర్ అండ్ ఫ్యూరీ' దళానికి చెందిన కెప్టెన్ శివ ఛౌహాన్.. ఆ దళం నుంచి సియాచిన్ గ్లేసియర్‌లో విధులు నిర్వర్తించే అవకాశం అందుకున్న తొలి మహిళా ఆఫీసర్‌గా నిలిచింది.



**తొలి జంటగా ఘనత...** సుప్రీత భర్త జెర్రీ బ్లెయిజ్ ఇండియన్ ఆర్మీలో మేజర్‌గా పనిచేస్తున్నారు. అయితే ఈ ఏడాది రిపబ్లిక్ డే సందర్భంగా కర్తవ్య పథ్‌లో నిర్వహించిన కవాతులో వేర్వేరు బృందాల్లో సభ్యులుగా ఈ భార్యాభర్తలిద్దరూ పాల్గొన్నారు. తద్వారా ఈ ఘనత సాధించిన తొలి ఆర్మీ కపుల్‌గా నిలిచారు. గతేడాది జూన్‌లో వివహం చేసుకున్న వీరిద్దరూ గతంలో ఎన్‌సిసికానయడెటుగానూ కర్తవ్య పథ్ కవాతులో పాల్గొన్నారు. ఉద్యోగ రీత్యా వేర్వేరు ప్రదేశాల్లో విధులు నిర్వర్తిస్తోన్న మేము రిపబ్లిక్ పరేడ్‌లో భాగంగా కలిసి సాధన చేశాం.. మేమిద్దరం జీవితంలోనే కాదు.. దేశ సేవలోనూ భాగస్వాములవడం సంతోషంగా ఉంది.. అంటున్నారీ ఆర్మీ కపు.. అప్పట్లో ఈ జంట ఫొటోలు సోషల్ మీడియాలో వైరలయ్యాయి. □

# ఇండోర్ మొక్కలకు వర్షం నీరు

**ఇంట్లో డైనింగ్ టేబుల్ లేదా కిటికీలో ఉండే ఇండోర్ మొక్కలకు ఈ సీజన్‌లో వర్షపు నీటిని అందేలా చేయొచ్చు. అలాగని భారీ వర్షంలో కాకుండా చిన్న చిన్నకులు పడే చోట వీటిని ఉంచితే అవి చక్కగా పెరుగుతాయి.**

వర్షపునీరు మొక్కలకు పలు ప్రయోజనాలనిస్తుంది. సాధారణంగా పంపు నీటిలో లవణాలు, ఖనిజాలుంటాయి. ఈ నీటిని మొక్కలకు పోయడంవల్ల ఇవన్నీ తొట్టెలలోని మట్టిలో కరిగి ఉంటాయి. ప్రత్యేకంగా కాల్షియం, మెగ్నీసియం ఎక్కువగా చేరిపోతయాఇ. దాంతో మట్టిపై కాల్షియం కార్బొనేట్ పొర ఏర్పడుతుంది. ఫలితంగా మట్టి ఎండిపోయినట్లు అయ్యి నీటిని పీల్చుకోదు. మొక్కకు ఆక్సిజన్ అందనివ్వదు. అయితే వర్షపునీరు సహజంగా మృదువైంది. ఇది తొట్టెలో పేరుకున్న ఖనిజాలను బయటకు పంపడంలో సహచపడి, మొక్క ఆరోగ్యంగా పెరిగేలా చేస్తుంది. ఆకులపై ఉండే రంధ్రాలను వర్షపునీరు తెరిచేలా చేస్తుంది. దీంతో కిరణజన్య సంయోగక్రియ కోసం కార్బన్ డయాక్సైడ్, పోషకాలను తీసుకునే సామర్థ్యాన్ని మెరుగుపడేలా చేస్తుంది. దీంతో మొక్క ఎదుగుదల బాగుంటుంది.



**.. ఏం చేయాలి....** సాధారణంగా ఇండోర్ మొక్కల తొట్టెల్లోని మట్టి చెమ్మగా ఉంటుంది. వీటిని గాలి ఎక్కువగా వీచకుండా చిన్నగా పడుతున్న వర్షంలో ఉంచితే దెబ్బ తినవు. వర్షపునీరులో ఎక్కువ ఆక్సిజన్ ఉంటుంది. దీంతో తొట్టెలో నీరు నిండపోయినా మొక్కకు అంతగా ప్రమాదం ఉండదు. అలాగని ఎక్కువ వర్షంలో లేదా ఎక్కువ సేపు మాత్రం ఇండోర్ మొక్కలను ఉంచకూడదు. అలాగేరాత్రి సమయాల్లో బయట వదిలేయకుండా ఇంట్లోకి తేవడం మంచిది. పగటిపూట వర్షం వెలిసిన తర్వాత కూడా మొక్కను బయట ఉంచకూడదు. వర్షం తర్వాత వచ్చే ఎండ తీవ్రత ఎక్కువగా ఉండటంవల్ల మొక్క దెబ్బతినే ప్రమాదం ఉంటుంది. ఈ వర్షాకాలంలో తగినంత వర్షపాతాన్ని గుర్తించి మీ ఇండోర్ మొక్కలనూ మరింత ఆరోగ్యంగా ఎదిగేలా చేయండి. □

# నువ్వుల లడ్డు విరగకుండా !



**ఈ లడ్డూలు చలిలో** ఆరోగ్యాన్నీ, రుచినీ ఇస్తాయి. వీటిల్లో క్యాల్షియం, ఐరన్, పొటాషి యం, పీచు ఉంటాయి. కాబట్టి పిల్లల ఆరోగ్యానికి చాలా మంచిది. వీటి కోసం పావు కప్పు పల్లీలు, మూడోవంతు కప్పు తెల్ల నువ్వులు, పావు కప్పు కొబ్బరిపొడి, అర కప్పు బెల్లం తురుము, పావుచెంచా యాలకులపొడి, రెండు చెంచాల నెయ్యి తీసుకోవాలి. మందపాటి అడుగున్న కడాయిలో మొదట నువ్వులు , తర్వాత పల్లీలు దోరగా వేయించుకోవాలి. వాటిని చల్లారనిచ్చి.. ఈ లోపు కొబ్బరి పొడిని బంగారు రంగు వచ్చేంతవరకూ వేయించుకోవాలి. పల్లీల పొట్టు తీసి బరకగా మిక్సీ పట్టుకోవాలి. ఒక పాత్రలో యాలకుల పొడి, పల్లీల పొడి, నువ్వులు వేసి కలపాలి. స్టౌపై కడాయి పెట్టి దానిలో బెల్లం తురుము వేసి నాలుగు చెంచాల నీళ్ల పోసుకోవాలి. బెల్లం పూర్తిగా కరిగే సమయానికి నువ్వులు, ల్లీలు, కొబ్బరి, యాలకులపొడి వేసుకొని బాగా కలపాలి. చేతికి నెయ్యి రాసుకుని పొయ్యిమీద పెట్టండి. పాకం ముదిరి చక్కని లడ్డూలు వేయించిన జీడిపప్పు పలుకులు కలిపినా కూడా కరకలాడుతూ రుచిగా ఉంటాయి. □

# ఎలాంటి పుస్తకం కొంటున్నారు?



**కొంతమంది తల్లిదండ్రులు పిల్లలకు కానుకగా పుస్తకాలు ఇస్తారు. వారిలో ఒకరు బాబు పుస్తకంపై ఆసక్తి చూపించడు. మరొకరు అమ్మాయి పుస్తకంపై నిరాసక్తతగా చూపుతుంది. ఎందుకంటే అవి వాళ్లకి పెద్దగా నచ్చవు. అందుకే పిల్లల పుస్తకాల ఎంపికలో ఈ విషయాలు గుర్తు పెట్టుకోవాలి.**

ముందుగా వయసు, పట్టి స్థాయిని పరిగణనలోకి తీసుకోవాలి. ఊహాశక్తిని పెంచేలా, వాళ్ల మనసును దోచేలా పుస్తకం ఉండాలి. ముఖ్యంగా వారి అభిరుచి కనిపెట్టాలి. పసిపిల్లలు పదాలు లేకుండా కేవలం బొమ్మలతో ఆకర్షణీయంగా ఉండే పుస్తకాలపైనే ఆసక్తి చూపిస్తారు. ఇక, అయిదారేళ్ల పిల్లలైతే సాధారణంగా వారికి తెలిసిన, రోజూ వాడే పదాలుంటే ఇష్టపడతారు. వారికి తెలిసిన బొమ్మలతో కథ చెప్పినట్లుంటే వాటిపై మక్కువ చూపిస్తారు. 8-9 ఏళ్ల వయసువారికి చిన్న కథల సంపుటి లేదా వాస్తవిక ప్రపంచాన్ని చూపించే కథ ఉండాలి. ఫాంటసీ, సాహసం, స్నేహంవంటి టాపిక్స్‌ను వీళ్ల ఇష్టపడతారు. పదేళ్ల దాటినవారు మెదడుకు పదను పెట్టేవాటిపై ఆసక్తి చూపిస్తారు. దీన్ని పిక్చర్ వాక్ అంటారు. బొమ్మలని చూసి గీసేవీ, వాటిని చూసి కథ చెప్పేలాంటివి వాళ్లకి ఆసక్తిని కలిగిస్తాయి.

**ఏం చేయాలంటే...** ఇంట్లో పిల్లల అభిరుచులతోపాటు మిగతా పిల్లలు వేటిని ఎంచుకుంటున్నారో కూడా తెలుసుకోవాలి. దీని కోసం సమీక్షలు చదవడం, స్నేహితులు, టీచర్స్‌తో మాట్లాడటం మంచిది. అలాగే లైబ్రేరియన్ల వద్ద కూడా ఏ తరగతి పిల్లలు ఎటువంటి పుస్తకాలను ఆసక్తిగా చదువుతున్నారో అడగొచ్చు. వారి వద్ద సలహాలూ పొందొచ్చు. ప్రస్తుతం పిల్లలు అనుసరిస్తున్న సోషల్‌మీడియా ప్రపంచంలోనూ వారికిష్టమైన అంశాలను గ్రహించొచ్చు. పుస్తకలు ర్యాకులు ఆన్‌లైన్ స్టోర్స్‌లోనూ ఎక్కువగా సేల్ అయ్యేవాటి గురించి తెలుసుకోవచ్చు. □

# తులసిదళం విశిష్టత!



మహిళలు భక్తి శ్రద్ధలతో తులసి మాతను పూజిస్తారు. ఈ తులసి శ్రీ మహావిష్ణువుకు ప్రీతికరమైనది. అందుకే శ్రీ మహా విష్ణువును పూజించడానికి తులసిదళం ఉపయోగిస్తారు. దేవతారాధనలో తులసి ఎంతో విశిష్టమైన స్థానం వున్నది. తులసి మొక్కలు పెరటిలో పెంచుతారు. అక్కడ పవిత్రంగా ఉంచాలి. అపరిశుభ్రత ఉండరాదు. తులసి ఆకులను మాత్రమే తుంచాలి. కొమ్మలను విరువకూడదు. పవిత్రమైన మొక్క తులసి మొక్కగా భావించాలి. సమస్త తీర్థాలు, పవిత్ర నదులు, దేవతలు అందరూ తులసి దళాల్లోనే నివసిస్తారు. అనిపురాణాలు చెబుతున్నాయి. గోదాదేవి కళ్యాణం తులసి అలంకరణతోనే జరగడం విశేషం. గంగానదిలో స్నానం చేస్తే ఎంత ఫలితం కలుగుతుందో అంతట ఫల తులసిని పూజిస్తే కలుగుతుంది. పెళ్లికాని యువతులు తులసికోటని ప్రతి నిత్యం పూజిస్తే చక్కటి ఫలితం లభిస్తుంది. తులసి పరిమళం పవిత్రంగా ఉంటుంది. భక్తి శ్రద్ధలతో తులసిని పూజిస్తే చేసిన పాపాలన్నీ పోతాయి ఓమ్‌నమో నారాయణాయ అని తలచి తులసి ఆకు తుంచాలి. తులసి కోట వద్ద సంధ్యా దీపం వెలిగిస్తే శివకేశవులు కొలువుంటారు. శ్రీ కృష్ణుడు, శ్రీ మహావిష్ణువు ఆరాధనలో తులసి దళం వాడకం విశిష్టమైనది. తులసి దళం ప్రాముఖ్యత గురించి విష్ణుపురాణంలో వివరించడం జరిగింది. అనవసరంగా ఎప్పుడు పడితే అప్పుడు తులసి దళాలు తుంచరాదు. పవిత్రమైన తులసి దళాలు తిరుమల శ్రీవారి అలంకారములలో తులసి దళం ఉపయోగిస్తాం. ఇంటి వాకిట తులసి కోట కళకళ లాడుతూ ఉండాలి. ప్రతి నిత్యం అలికి ముగ్గు వేసి పరిశుభ్రత పాటించాలి. ఆయుర్వేదంలో తులసి ప్రాముఖ్యత అద్భుతంగా వివరించారు. రోజూ రెండు తలసి ఆకులనుతింటే మంచిది ఆరోగ్యకరం.



ఆధ్యాత్మికం

- ఎల్. ప్రఫుల్ల చంద్ర.

# అందాన్ని పెంచే బాదం నూనె ..



బాదం పప్పులు శరీరానికి ఎంతో మేలు చేస్తాయి. అలాగే బాదం నూనెలో కూడా అందానికి మేలు చేసే గుణాలెన్నో ఉన్నాయి. ఇందులో ఉండే విటమిన్'ఇ' మెనోశ్చాచురేటెడ్ ఫ్యాటీ ఆమ్లాలలు, మాంసకృత్తులు, పొటాషియం, జింక్.. వంటి పోషకాలు అందాన్ని ఇనుమడింపజేస్తాయి. మరి బాదం నూనె వల్ల కలిగే సౌందర్య ప్రయోజనాలేంటో తెలుసుకుందాం..

- జుట్టు చివర్లు చిట్లడం, పొడిబారడం వంటి సమస్యలు కొందరిని ఇబ్బంది పెడుతుంటాయి. ఇలాంటప్పుడు బాదం నూనె, ఆముదం, ఆలివ్ నూనెల్ని సమపాళ్లలో తీసుకొని కలిపి.. ఈ మిశ్రమంతో కుదుళ్లను మర్దనచేసుకోవాలి. ఇలా కనీసం వారంలో రెండుసార్లు చేస్తే జుట్టు ఆరోగ్యంగా పెరుగుతుంది.
- స్నానం చేయడానికి ముందు శరీరానికి బాదం నూనె రాసుకొని బాగా మర్దన చేసుకోవాలి. ఇందులోని పోషకాలు చర్మానికీ తేమనందిస్తాయి.
- కళ్ల కింద నల్లటి వలయాలు ఇబ్బంది పెడుతున్నాయా? అయితే రాత్రి పడుకునే ముందు కొన్ని చుక్కల బాదం నూనెనుకళ్ల కింద అప్లై చేసుకొని మృదువుగా మర్దన చేసుకోవాలి. ఇలా రోజూ చేస్తుంటే మార్పుక కనిపిస్తుంది.



- . చిన్న వయసులోనే వృద్ధాప్య ఛాయలు ఇబ్బంది పెట్టే వారికి బాదం నూనె మేలు చేస్తుంది. ఇందులోని పోకాలు యాంటీ ఏజింగ్ కారకాలుగా పనిచేస్తాయి. దీన్ని తరచూ రాసుకోవడం వల్ల ముడతలు కూడా మాయమవుతాయి.
- దుమ్ము, ధూళి వంటివి చర్మాన్ని నిర్జీవంగా మారుస్తాయి. రెండు చెంచాల పెసరపిండిలో సరిపడా బాదం నూనె కలుపుకొని పేస్ట్‌లా చేసుకోవాలి. దీన్ని చర్మానికి నలుగులా రాసుకుంటే మృతకణాలు తొలగిపోతాయి. చర్మం తాజాగా మారుతుంది
- బాదం నూనె సహజసిద్ధమైన సన్‌స్క్రీన్‌లా పనిచేస్తుంది. ఎండ వల్ల కమిలిన చర్మాన్ని సహజ రంగులోకి తీసుకొస్తుంది.
- పొడిబారి గరుకుగా మారిన చర్మానికి, పగిలిన మడమలకు ఈ నూనెను పట్టించి బాగా మర్దన చేస్తే మార్పు కనిపిస్తుంది. □

# అలసట లేకుండా పని చేయాలంటే !



**ఉదయాన్నే నిద్ర లేచింది మొదలు.. ఊపిరి సలపని పనులు.. క్షణం తీరి కుండదు.. ఒత్తిడి, అలసట.. ఈ విధంగా అలసట రాకుండా ఉండాలంటే శరీరంలో తగినంత శక్తి ఉండాలి. మరి ఆ శక్తి రావాలంటే ఏం చేయాలి?**

ప్రొటీన్లు మెండుగా ఉండే ఆహార పదార్థాలను ఎక్కువగా తీసుకోవాలి. ఇలా చేయడం వల్ల శరీర కండర వ్యవస్థ దృఢమవుతుంది. దీంతో ఎలాంటి అలసట లేకుండా సునాయాసంగా పనులు చేసుకోవడం సాధ్యమవుతుంది. అలాగే ప్రొటీన్లు గుండె బలంగా ఉండేందుకు, రోగ నిరోధకశక్తిని పెంపొందించేందుకూ దోహదం చేస్తాయి. అవసరమైన మేరకు ప్రొటీన్లు లభించే ఆహారం తీసుకుంటే తక్కువ క్యాలరీలతోనే కడుపు నిండిన భావన కూడా కలుగుతుంది.



**నట్స్...** ప్రొటీన్లతో నిండిన బాదం పప్పు, పిస్తా, అక్రోట్ వంటి గింజలను ప్రతిరోజూ పరిమితంగా తీసుకోవడం మంచిది. అవి గుండెకు మేలు చేస్తాయి. సలాడ్లు కూరగాయలతో కూడా వీటిని కలుపుకొని తినొచ్చు. అయితే నట్స్‌లో క్యాలరీలు కూడా ఎక్కువగానే ఉంటాయి కాబట్టి మితంగానే తీసుకోవాలి.

**పాలు, పాట పదార్థాలు ...** ...కండరాల నిర్మాణానికి తోడ్పడే ప్రొటీన్లు పాల పదార్థాల్లో పుష్కలంగా ఉంటాయి. ఇవి రక్తపోటు తగ్గటానికి తడ్పడతాయి. ఈ క్రమంలో తక్కువ కొవ్వు ఉండే పాల పదార్థాలను తీసుకోవాలి.



**సోయాబీన్స్ ..**
సోయాబీన్స్‌లో ప్రొటీన్ల మెతాదు ఎక్కువ. వీటిని సోయా పాలు, సోయా పేస్ట్, టోఫూ రూపంలోనూ తీసుకోవచ్చు. మామూలు పాలలో మాదిరిగానే సోయా పాలలోనూ ప్రొటీన్ ఉంటుంది. అయితే ఇవి కొంతమంది పడకపోవచ్చు. అలాంటి తీసువకునే విషయంలో వైద్యులను సంప్రదించాలి.

- ✦. అలాగే బఠానీలు, రాజ్మా, బీన్స్, చిక్కుళ్లు, ఇతర కూరగాయల్లోనూ ప్రొటీన్ ఉంటుంది.
- ✦ చేపల్లో ప్రొటీన్లతో పాటు గుండెకు మేలు చేసే ఒమేగా కొవ్వు ఆమ్లాలూ ఎక్కువగానే ఉంటాయి.
- ✦ ఇతర మాంసాహార పదార్థాల్లో కూడా ప్రొటీన్లు దండిగా ఉంటాయి. అయితే వీటిల్లో కొవ్వు కూడా ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మితంగానే తినాలి. ఈ క్రమంలో చర్మం తీసేసిన చికెన్ తీసుకోవడం మంచిది. అలాగే కోడి గుడ్డులో కూడా ప్రొటీన్ ఉంటుంది.కానీ కొలెస్ట్రాల్ ఎక్కువగా ఉన్నవారు, గుండెజబ్బు, మధుమేహం వంటి సమస్యలు ఉన్నవారు డాక్టర్ల సలహా మేరకే ఎన్ని గుడ్లను తినొచ్చో నిర్ణయించుకోవాలి.



# పతకాల వేటలో భారత్ అథ్లెట్ల మిశ్రమ ఫలితాలు



## స్టీపుల్ ఛేజర్స్ ఫైనల్స్‌కు అవినాశ్

## మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సంచలన విజయం

## పసిడి పతక రేసులో జావెలిన్ త్రోలో నీరజ్ చోప్రా

## భారత్ స్టార్ రెజ్లర్ నిషా దహియా ఓటమి

## టేబుల్ టెన్నిస్ క్వార్టర్ ఫైనల్లోకి భారత్ మహిళా టీమ్

**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్‌లో పాతకాల వేటలో భారత్ అథ్లెట్లలో మిశ్రమ ఫలితాలు వెల్లడవుతున్నాయి. మంగళవారం నాటి ఒలిపింక్స్ క్రీడల్లో వివిధ విభాగాల్లో జరిగిన పోటీల్లో భారత్ అథ్లెట్లు కొందరు నిరాశ పరచగా, మరి కొందరు పతకాలపై ఆశలు రేకెత్తించారు. తాజాగా ఇండియా స్టీపుల్ ఛేజర్ అవినాశ్ సాబ్లే మెన్స్ ఫైనల్స్‌కు చేరడంతో పాటు, ఓ అరుదైన రికార్డును అందుకున్నాడు. 3 వేల మీటర్ల స్టీపుల్ ఛేజ్‌లో ఫైనల్స్‌కు చేరి ఈ ఫీట్ సాధించిన తొలి భారతీయ అథ్లెట్‌గా రికార్డుకెక్కాడు. 15.43 సెకండ్ల రికార్డుతో 5వ స్థానాన్ని కైవసం చేసుకుని ఫైనల్స్‌కు దూసుకెళ్లాడు. అయితే గత నెలలో పారిస్ డైమండ్ లీగ్‌లోనూ సాబ్లే నమోదు చేసిన రికార్డు 8:09.91 నిముషాల కంటే చాలా తక్కువగా ఉంది. మరోవైపు మొరాకోకు చెందిన మహ్మద్ టిండౌస్ట్ 8:10.62 నిముషాలతో గెలుపొందగా, ఇథియోపియాకు చెందిన సామ్యూల్ ఫైర్వు 8:11.61 నిముషాలు, కెన్యా అథ్లెట్ అబ్రహం కిబివోట్ 8:12.02 నిముషాలు, జపాన్ ప్లేయర్ ర్యాజీ మియురా కూడా 8:12.41 నిముషాల్లో ఈ ఫీట్‌లో అర్హత సాధించారు. కాగా మొత్తం 15 మంది ఫైనలిస్టుల టైమ్‌ను పరిగణలోకి తీసుకుంటే సాబ్లే తన రికార్డుతో 5వ స్థానంలో ఉన్నాయి. కానీ రెండో హీట్ క్వాలిఫైయర్‌లో సాబ్లే నమోదు చేసిన బెస్ట్ టైమింగ్ అతడిని ఫైనల్‌కు చేరింది.

**వరల్డ్ నెంబర్ 1ను ఓడించిన రెజ్లర్ వినేశ్ ఫొగాట్**

ప్యారిస్ ఒలింపిక్స్-2024లో భారత్ మహిళా రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సంచలన విజయం సాధించింది. అనూహ్య పరిణామాల నేపథ్యంలో ప్రపంచ దిగ్గజాన్ని మట్టికరింపించింది. మహిళల 50 కేజీల ఫ్రీస్టయిల్ విభాగం ప్రి క్వార్టర్స్‌లో భారత్ మహిళా రెజ్లర్ ఫొగట్ ఈ విజయాన్ని కైవసం చేసుకుంది. వరల్డ్ నెంబర్ వన్, టోక్యో ఒలింపిక్స్ పసిడి పతక విజేత యీ సుసాకీని 3-2తో ఓటమిపాల్జేసింది. ఈ జపాన్ రెజ్లర్‌పై పైచేయి సాధించి చారిత్రాత్మక విజయంతో సగర్వంగా క్వార్టర్ ఫైనల్స్‌లోకి వినేశ్ ఫొగట్ అడుగు పెట్టింది. తదుపరి క్వార్టర్స్‌లో ఉక్రెయిన్‌కు చెందిన ప్రపంచ ఎనిమిదో సీడ్ ఒక్సానా లివాచ్‌తో వినేశ్ తలపడనుంది.

**ఫైనల్స్‌లోకి నీరజ్ చోప్రా**

ఒలింపిక్స్‌లో భారత్ జావెలిన్ త్రోయర్ నీరజ్ చోప్రా శుభారంభం చేశాడు. జావెలిన్ త్రో క్వాలిఫయింగ్ పోటీల్లో సత్తా చాటి ఫైనల్లోకి అడుగు పెట్టాడు. సీజన్‌లోనే అత్యుత్తమంగా 89.34 మీటర్ల దూరం బల్లెం విసిరి మరోసారి పడిసి పతక రేసులో నిలిచాడు. ఈ గోల్డెన్ బాయ్ గ్రూప్ బి నుండి తొలి ప్రయత్నంలోనే అత్యుత్తమ ప్రదర్శనతో ఫైనల్‌కు అర్హత సాధించాడు. కాగా టోక్యో ఒలిపిక్స్-2020లో నీరజ్ చోప్రా స్వర్ణ పతకం గెలిచిన విషయం తెలిసిందే. మరోవైపు నీరజ్ చోప్రా గతి పోటీగా భావిస్తున్న పాకిస్థాన్ స్టార్ అర్షద్ నదీమ్ కూడా ఫైనల్‌కు చేరుకున్నాడు. అతడు 86.59 మీటర్ల దూరం బల్లెం విసిరాడు. ఇదిలా ఉండగా భారత్ నుండి ప్యారిస్ బరిలో దిగిన మరో జావెలిన్ త్రోయర్ కిషోర్ కుమార్ జెనా నిరాశపరిచాడు. గ్రూప్ ఎలో ఉన్న ఈ ప్లేయర్ నేరుగా ఫైనల్‌కు అర్హత సాధించలేక వెనుదిరిగాడు.

**ఉత్తర కొరియా చేతిలో రెజ్లర్ నిషా ఓటమి**

ప్యారిస్ ఒలింపిక్స్ 68 కిలోల విభాగం క్వార్టర్ ఫైనల్లో భారత్ స్టార్ రెజ్లర్ నిషా దహియా పరాజయం చవిచూసింది. ఉత్తర కొరియా రెజ్లర్ పాక్ సోల్ గుమ్‌తో నిషా దహియా తలపడగా, చివరి వరకూ పోరాడినా ఓటమి తప్ప లేదు. గేమ్ ఆరంభం నుంచే ప్రత్యర్థిపై నిషా దహియా ఆధిపత్యం చెలాయించింది. ఆట మరో 90 సెకన్లలో ముగియనుండగా, అప్పటికే 8-1తో స్పష్టమైన ఆధిక్యంలో ఉన్న నిషా విజయం ఖాయమనుకుని అందరూ భావించారు. అయితే సరిగా అదే సమయంలో ఆమెను దురదృష్టం వెంటాడింది. అనూహ్యంగా దమియా కుడి చేతి వేలికి గాయమై నొప్పితో విలవిల్లాడింది. తక్షణమే స్పందించిన వైద్యులు నిషాకు చికిత్స అందించారు. ఓ వైపు గాయంతో బాధపడుతున్నప్పటికీ పతకం సాధించాలనే పట్టుదలతో కసిగా దహియా పోరాడింది. కానీ గాయం తర్వాత ప్రత్యర్థికి అనుకున్నంత గట్టి పోటీ ఇవ్వలేకపోయింది. ఈ క్రమంలో ప్రత్యర్థి పుంజుకుని వరుసగా 9పాయింట్లు సాధించి 10-8 తేడాతో నిషాను ఓడించింది.

**టేబుల్ టెన్నిస్‌లో భారత్ మహిళల టీమ్ శుభారంభం**

ఒలింపిక్స్ టేబుల్ టెన్నిస్‌లో మహిళల టీమ్ ఈవెంట్‌లో భారత్ జట్టు శుభారంభం చేసింది. తొలి రౌండ్ మ్యాచ్‌లో భారత్ 3-2తో రొమేనియా జట్టును బోల్తా కొట్టించింది. ఈ గెలుపుతో టీమిండియా క్వార్టర్ ఫైనల్లోకి అడుగు పెట్టింది. ప్రధానంగా భారత్ స్టార్ ప్లేయర్ మనిక బత్రా రెండు మ్యాచ్లల్లో గెలిచి భారత్ విజయంలో కీలకంగా వ్యవహరించింది. తొలి మ్యాచ్‌లో తెలంగాణ అమ్మాయి ఆకుల శ్రీజ-అర్చనా కామత్ జోడీ 11-9, 12-10, 11-7తో రొమేనియాకు చెందిన అదీనా దియాకోను ఎలిజబెటా సమారా జంటను ఓడించి భారత్‌కు 1-0 ఆధిక్యాన్ని అందించింది. రెండో మ్యాచ్‌లో మనిక 11-5, 11-7, 11-7తో బెర్నాడెట్టె జాక్స్‌పైగెలిచింది. దాంతో భారత ఆధిక్యం 2-0కుపెరిగింది. మూడోమ్యాచ్‌లో భారత్ నవంబర్ వన్ శ్రీజ 11-8, 4-11, 11-7, 6-11, 8-11తో ఎలిజబెటా సమారా చేతిలో ఓడిపోయింది. నాలుగో మ్యాచ్‌లో అర్చన 5-11, 11-8, 7-11, 9-11తో బెర్నాడెట్టే జాక్స్ చేతిలో పరాజయం చెందింది. దాంతో స్కోరు 2-2తో సమమైంది. నిర్ణయాక ఐదో మ్యాచ్‌లో మనిక 11-5, 11-9, 11-8తో అదీనా దియకోనుపై గెలిచి భారత్‌కు 3-2తో విజయాన్ని అందించింది.





# గౌతం గంభీర్ స్ట్రాటజీ వైఫల్యం

## శ్రీలంక చేతిలో వరుస ఓటమి

## దెబ్బతీసిన టీమ్ మేనేజ్‌మెంట్ మార్పులు

**న్యూ ఢిల్లీ:** టీమిండియా ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ స్ట్రాటజీ ఘోరంగా విఫలమవుతోంది. గంభీర్ తీసుకున్న ఏకపక్ష నిర్ణయాలు, తమ వారు అనుకున్న ప్లేయర్లకే పెద్ద పీట వేయడం వంటి పరిణామాల నేపథ్యంలో టీమిండియా సమస్యల్లో మునుగుతోంది. 27 ఏళ్లుగా శ్రీలంకతో వన్డే సిరీస్‌ను కోల్పోని రికార్డు భారత్‌కు ఉంది. కానీ శ్రీలంకతో ప్రస్తుతం జరుగుతున్న వన్డే సిరీస్‌లో టీమిండియా ఘోర వైఫల్యం చవిచూస్తోంది. మొదటి వన్డే టై కాగా, రెండో వన్డేలో భారత్ 32 పరుగుల తేడాతో ఓటమి పాలైంది. ఈ నెల 7వ తేదీన జరిగే మూడో మ్యాచ్‌లోనూ ఇలాగే ఆడినట్లయితే 27 ఏళ్ల క్రితం జరిగిన ఘటనలు మళ్లీ రిపీటయ్యే ప్రమాదం ఉందనే ఆందోళన భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డును సైతం వెంటాడుతోంది. గంభీర్ రాకతో టీమ్ మేనేజ్‌మెంట్‌లో మార్పు వచ్చింది. కొత్త హెడ్ కోచ్‌గా నియమితులైన గంభీర్ అతడి కొత్త ఐడియాలు, స్ట్రాటజీలను ప్రవేశపెట్టారు. ఈ నేపథ్యంలో నిరంతరం మారుతున్న భారత్ బ్యాటింగ్ ఆర్డర్ ప్రధాన ఆందోళనగా కనిపిస్తోంది. 2023 ప్రపంచ కప్ సమయంలో బ్యాటింగ్ ఆర్డర్ స్థిరంగా ఉంది. కేఎల్ రాహుల్ 4, 5వ స్థానాల్లో కీలక పాత్ర పోషించారు. గంభీర్ కొత్త ఆలోచనలో బ్యాటింగ్ ఆర్డర్‌లో తరచూ మార్పులు చోటు చేసుకుంటున్నాయి. బ్యాటింగ్ ఆర్డర్ మారడం ఆటగాళ్ల ప్రదర్శనలను ప్రభావితం చేస్తోంది. ఈ సమస్యకు చెక్ పెట్టాలంటే ఆటగాళ్లు మెరుగ్గా రాణించేలా ఎక్కువ కాలం పాటు స్థిరమైన బ్యాటింగ్ ఆర్డర్‌ను కొనసాగించాల్సి ఉంటుంది. ఇప్పటి వరకూ ఇదే విధానం అమలయ్యేది. అయితే గంభీర్ రాకతో తన ఐడియాలతో ఈ పద్ధతికి గుడ్ బై చెప్పారు. అలాగే స్పిన్ ఎదుర్కోవడంలో ఇబ్బందులు ప్రారంభమయ్యాయి. శ్రీలంక స్పిన్ బౌలింగ్‌ను ఎదుర్కోవడంలో భారత్ బ్యాటర్లు ఇబ్బంది పడాల్సి వస్తోంది. లంక యంగ్ ఆల్ రౌండర్ దునిత్ వెల్లలాగే, లెగ్ స్పిన్నర్ జెఫ్రీ వాండర్సే స్పిన్‌ని ఎదుర్కోలేక భారత్ ప్లేయర్లు వికెట్లు సమర్పించుకుంటున్నారు. దీనిని అధిగమించేందుకు స్పిన్ ఆడటంలో టెక్నికల్‌గా మానసికంగా ప్లేయర్స్‌ను సిద్ధంచేయడంపై బ్యాటింగ్ కోచ్ అభిషేక్ నాయర్ దృష్టి సారించాల్సి ఉంది. రిషబ్ పంత్‌ను తిరిగి జట్టులోకి తీసుకురావడం మంచి ఫలితాని ఇచ్చే అవకాశాలు ఉన్నాయి. ఇక బుమ్రా లేని లోటు స్పష్టంగా కన్పిస్తోంది. రోహిత్ శర్మ బ్యాటింగ్‌పై జట్టు ఎక్కువగా ఆధారపడటం గురించి చర్చ జరుగుతున్నప్పటికీ, అసలు సమస్య బౌలర్లు అర్షదీప్ సింగ్, మహ్మద్ సిరాజ్‌ల అస్థిరత కారణం కన్పిస్తున్నాయి. ఇద్దరూ సత్తా చూపినా కానీ నిలకడగా రాణించలేకపోయారు. డెత్ ఓవర్లలో కీలక భాగస్వాములను విడగొట్టడం, పరుగులు కట్టడి చేయడంలో ఇబ్బందులు పడుతున్నారు.

## బంగ్లాదేశ్ ఘర్షణలతో..




# మహిళల టీ20 వరల్డ్ కప్‌పై నీలి నీడలు

## భారత్‌లో నిర్వహించే ఆలోచనలో ఐసిసి

**న్యూ ఢిల్లీ:** బంగ్లాదేశ్‌లో ప్రస్తుతం నెలకొన్న రాజకీయ సంక్షోభం త్వరలో జరగనున్న ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ (ఐసిసి) టీ 20 వరల్డ్ కప్‌పై నీలి నీడలు కమ్ముకుంటున్నాయి. ప్రభుత్వ ఉద్యోగాల్లో రిజర్వేషన్ల అంశంపై జరిగిన ఘర్షణలు హింసాత్మకంగా మారడంతో బంగ్లాదేశ్‌లో పరిస్థితి చేజారింది. దీంతో ఆ దేశ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి లండన్ చేరుకునే ప్రయత్నంలో ఉన్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది అక్టోబరు 3నుండి అదేనెల 20వ తేదీవరకూ బంగ్లాదేశ్ వేదికగా జరగనున్న మహిళల ఐసిసి టీ20 వర్డ్ కప్ టోర్నీ నిర్వహణపై ప్రభావం పడే అవకాశం స్పష్టంగా కన్పిస్తున్నాయి. ఈ మెగా టోర్నీలో పాల్గొనే ఆటగాళ్ల భద్రతే ప్రధాన లక్ష్యంగా ఈ టోర్నీవేదికపై పునరాలోచన చేస్తోంది. టోర్నమెంట్ ఆరంభానికి కేవలం రెండు నెలల సమయం మాత్రమే ఉండడంతో బాంగ్లాదేశ్లలోని పరిస్థితులను ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ పర్యవేక్షిస్తోంది. ఇప్పటికే బాంగాదేశ్ క్రికెట్ బోర్డుతో అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ అధికారులు అక్కడి పరిస్థితులపై ఆరాతీశారు. అయితే బాంగ్లాలో ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా ఈ మెగాటోర్నమెంట్‌ను నిర్వహించేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసే ఆలోచనచేస్తున్నారు. ఇందుకు గాను ప్రత్యమ్నాయ వేదికలపై దృష్టిసారించినట్లు తెలియవచ్చింది. ఈ టోర్నీని భారత్‌లో కాని, లేక శ్రీలంక, అమెరికాలో నిర్వహించే దిశగా పరిశీలన చేస్తున్నారు.

# హాకీ ఇండియా అప్పీల్ కొట్టివేత

**న్యూ ఢిల్లీ:** పారిస్ ఒలింపిక్స్ సెమీ ఫైనల్‌కు ముందు భారత్‌కు తగిలిన భారీ షాక్‌పై అప్పీల్‌కు వెళ్లిన హాకీ ఇండియాకు ఎదురు దెబ్బ తగిలింది. స్టార్ డిఫెండర్ అమిత్ రోహిదాస్‌పై నిషేధాన్ని సవాల్ చేస్తూ హాకీ ఇండియా చేసిన అప్పీల్‌ను అంతర్జాతీయ హాకీ సమాఖ్య కొట్టేసింది. ఈ నెల 4వ తేదీన బ్రిటన్‌తో జరిగిన క్వార్టర్ ఫైనల్స్‌లో రోహిదాస్ ఇంటర్నేషనల్ హాకీ సమాఖ్య నియమ నిబంధనలను ఉల్లంఘించాడు. ఆ మ్యాచ్‌లో రోహిదాస్ తీరును గమనించాక హాకీ ఇండియా అప్పీల్‌ను తిరస్కరిస్తున్నట్లు ప్రకటించింది. అతడు సెమీ ఫైనల్స్‌లో ఆడే అవకాశం లేదని స్పష్టం చేసింది. కాగా విశ్వ క్రీడల్లో దుమ్ము రేపుతున్న భారత్ హాకీజట్టున వరుసగా రెండోసారి సెమీస్‌కుచేరి గోల్డ్ మెడల్‌పై కన్నేసింది. 44 ఏండ్లుగా ఊరిస్తున్న స్వర్ణపతకాన్ని ముద్దాడేందుకు హర్మన్‌ప్రీత్ సేన పట్టుదలతోఉంది. కానీ అనుభవజ్ఞుడైన డిఫెండర్ అమిత్ సెమీస్‌లో ఆడకపోవడం పెద్ద లోటుగా భారత్ హాకీ సమాఖ్య భావిస్తోంది.

# వాణిజ్యం

# భారత వాణిజ్యంపై బంగ్లా సంక్షోభం

## ఎస్అండ్‌పి రేటింగ్ కీలక ప్రకటన


**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** బంగ్లాదేశ్‌లో ఏర్పడినటువంటి సంక్షోభం భారత వాణిజ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందన్న ఆందోళనలు వ్యక్తం అవుతున్న తరుణంలో ప్రముఖ గ్లోబల్ రేటింగ్స్ ఏజెన్సీ ఎస్అండ్‌పి తాజాగా స్పందించింది. దక్షిణాసియాలో భారత్‌కు బంగ్లాదేశ్ ప్రధాన ఎగుమతిదారు అయినప్పటికీ, కూడా ఈ సంక్షోభం కారణంగా భారతదేశ మొత్తం వాణిజ్యంపై గణనీయమైన ప్రభావం చూపే అవకాశం లేదని ఎస్అండ్‌పి మంగళవారం తెలిపింది. ఇప్పుడు ఏర్పడిన అనిశ్చితి కారణంగా రెండు దేశాల మధ్య ఎగుమతులు, దిగుమతులు కొంత వరకు ప్రభావితం అవుతాయి. అంతేకానీ భారత్‌కు వచ్చిన ప్రమాదం ఏం లేదని ఏజెన్సీ పేర్కొంది. బంగ్లాదేశ్‌కు భారతదేశం నుంచి ఎగుమతులు 2022-23లో 12.21 బిలియన్ డాలర్ల నుంచి 2023-24లో 11 బిలియన్ డాలర్లకు తగ్గాయి. దిగుమతులు కూడా 2022-23లో రెండు బిలియన్ డాలర్ల నుంచి గత ఆర్థిక సంవత్సరంలో 1.84 బిలియన్ డాలర్లకు తగ్గాయి. భారత్ నుంచి ఆ దేశానికి ప్రధానంగా కూరగాయలు, కాఫీ, టీ, సుగంధ ద్రవ్యాలు, చక్కెర, మిఠాయిలు, శుద్ధి చేసిన పెట్రోలియం నూనె, రసాయనాలు, పత్తి, ఇనుము, ఉక్కు, వాహనాలు ఎగుమతి అవుతాయి. అదే అక్కడి నుంచి భారత్‌కు చేపలు, ప్లాస్టిక్, తోలు, దుస్తులు మొదలైనవి దిగుమతి అవుతున్నాయి. ఎస్అండ్‌పి గ్లోబల్ రేటింగ్స్, సావరిన్ అండ్ ఇంటర్నేషనల్ పబ్లిక్ ఫైనాన్స్ రేటింగ్స్ డైరెక్టర్ ఆండ్రూ వుడ్ మాట్లాడుతూ, ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో తీవ్ర రాజకీయ సంక్షోభం నేపథ్యంలో అక్కడ దేశీయ డిమాండ్ పరిస్థితులు బలహీనంగా ఉన్నాయి. అందుకే పరిస్థితులు సద్దుమణిగే వరకు ఇతర దేశాల నుంచి బంగ్లాదేశ్‌కు వచ్చే దిగుమతులకు తక్కువ మద్దతు ఉంటుందని అన్నారు. భారత్ మొత్తం ప్రపంచానికి వైవిధ్యభరితమైన



ఎగుమతిదారుగా ఉంది. ఇది బంగ్లాదేశ్ వంటి ఆర్థిక వ్యవస్థలతో ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాల కంటే ఎక్కువ వాణిజ్యాన్ని కలిగి ఉంది. కాబట్టి బంగ్లాదేశ్ సంక్షోభంతో వాణిజ్యపరంగా భారత్‌కు ఎలాంటి ఇబ్బందిలేదని ఆండ్రా వుడ్ అన్నారు.


# విదేశీ విమాన సంస్థలకు పన్ను ఎగవేత నోటీసులు

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:** దేశీయంగా కార్యకలాపాలు నిర్వహిస్తున్న పలు విదేశీ విమానయాన సంస్థలకు డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ జిఎస్‌టి ఇంటెలిజెన్స్ (డిజిజిఐ) షోకాజ్ నోటీసులు జారీచేసింది. సుమారు రూ.10వేల కోట్ల పన్ను ఎగవేశారన్న ఆరోపణలపై పది విమానయాన సంస్థలకు నోటీసులు పంపించినట్లు తెలిసింది. ఇందులో బ్రిటిష్ ఎయిర్ వేస్, లుఫ్తాన్సా, ఒమన్ ఎయిర్, ఎమిరేట్స్, సింగపూర్ ఎయిర్‌లైన్స్ వంటి సంస్థలున్నాయి. 2017 నుంచి 2024 మార్చి మధ్య తమ భారతీయ శాఖల్లో పొందిన సేవలకు గానూ ట్యాక్సులు చెల్లించడంలో ఆయా కంపెనీలు విఫలమైన నేపథ్యంలో ఈ నోటీసులు పంపిస్తున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. వివిధ దేశాల్లో ప్రధాన కేంద్రాలు ఏర్పాటు చేసుకుని విమాన సర్వీసులు నిర్వహించే సంస్థలు దేశీయంగా ఎయిర్ క్రాఫ్ట్ మెయింటెనెన్స్, సిబ్బంది వేతనాలు, అద్దెలు వంటివి చెల్లిస్తుంటాయి. చట్టపరంగా ఒక సంస్థ నుంచి మరో సంస్థకు చేసే చెల్లింపులు జిఎస్‌టికి లోబడి పేర్కొన్నాయి. అవి తమకు వర్తించవని విమానయాన సంస్థల వాదన. మరోవైపు దీనిపై ఇంటర్నేషనల్ ఎయిర్ ట్రాన్స్‌పోర్ట్ అసోసియేషన్ స్పందించింది. డిజిజిఐ షాకాజ్ నోటీసులు తమను తీవ్ర నిరాశకు గురిచేశాయని పేర్కొంది. ప్రపంచంలో ఏ దేశంలోనూ ఈ విధానం లేదని తెలిపింది. అంతర్జాతీయంగా సేవలందిస్తున్న భారత విమానయాన సంస్థలు కూడా ఇలాంటి టాక్స్ డిమాండ్లు అందడం లేదని గుర్తుచేసింది. దీనిపై త్వరితగతిన పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని కోరినట్లు ఐఎటిఎ ఓ ప్రకటనలో పేర్కొంది.



# సత్లోఖర్ సినర్జీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, ఆగస్టు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లో సత్లోఖర్ సినర్జీస్ ఐపిఒ మంగళవారం ఎంట్రీ ఇచ్చింది. కంపెనీ షేర్లు 85.70 శాతం ప్రీమియం ధర రూ.260 వద్ద ఒక్కోటి బలమైన జాబితాను నమోదు చేసింది. వాస్తవానికి ఇష్యూ సమయంలో కంపెనీ ఒక్కో షేరు గరిష్ఠ ధర బ్యాండ్ ధరను రూ.140 వద్ద ఉంచింది. కంపెనీ షేర్లు మంగళవారం ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో జాబితా చేయబడ్డాయి. ఇది ఇన్వెస్టర్లను ధనవంతులుగా మార్చేసింది.వాస్తవానికి సత్లోఖర్ సినర్జీస్ కంపెనీ ఐపిఒ ఘనమైన లిస్టింగ్ తర్వాత ఒక్కసారిగా ఇన్వెస్టర్ల ద్వారా విక్రయించబడింది. ఒకోనక షేరు రూ.260 వద్ద లిస్ట్ అయిన తర్వాత ప్రాఫిట్ బుకింగ్ కోసం ఇన్వెస్టర్లు పరిగెత్తడంతో స్టాక్ 5 శాతం లోయర్ సర్క్యూట్‌కి చేరి రూ.2467 వద్దకి పడిపోయింది. కంపెనీ తన ఐపిఒను పెట్టుబడిదారుల సబ్‌స్క్రిప్షన్ కోసం జులై 30 నుంచి ఆగస్టు 1 వరకు అందుబాటులో ఉంచింది. ఈ క్రమంలో ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.133 నుంచి రూ.140గా ఉంచింది. అలాగే లాట్ పరిమాణాన్ని 1000 షేర్లుగా ఉంచింది. దీంతో ఇన్వెస్టర్లు ఒక లాట్ కొనుగోలు చేసంది రూ.1,40,000 పందెం వేయాల్సి వచ్చింది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ దేశీయ స్టాక్‌మార్కెట్ల నుంచి రూ.92.93 కోట్లు విజయవంతంగా సమీకరించింది.




# చైనాకు అదానీ కంపెనీ సవాల్!

**చైనా, ఆగస్టు 6:** గడచిన దశాబ్దకాలంగా అదానీ గ్రూప్ దేశంలోని వివిధ కీలక రంగాల్లో వేగంగా విస్తరిస్తున్నారు. ఈ క్రమంలో ఇండియాకు కీలకమైన రంగాలు, దేశాల్లో సైతం గౌతమ్ అదానీ తన వ్యూహాత్మక పెట్టుబడులను కొనసాగిస్తున్నట్లు తాజా పరిణామాలు చెబుతున్నాయి. గౌతమ్ అదానీ గ్రూప్ ఫ్లాగ్‌షిప్ కంపెనీ అదానీ పోర్ట్స్ అడ్ స్పెషల్ ఎకనామిక్ జోన్ లిమిటెడ్ తన వ్యాపారాన్ని దేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా విస్తరిస్తోంది. ఈ క్రమంలో అదానీ పోర్ట్స్ మిడిల్ ఈస్ట్, ఆఫ్రికా, ఆగ్నేయాసియాలో మరిన్ని ఓడవరేవులను కొనుగోలు చేయాలని ప్లాన్ చేస్తోంది. అదానీ గ్రూప్ పోర్ట్స్ వ్యాపార విస్తరణ చర్య భారత్‌కు వ్యాపార కేంద్రంగా మార్చడంతో పాటు, చైనా ఆధిపత్యానికి సవాలు విసురుతుంది. పేలవమైన షిప్పింగ్ కనెక్టివిటీ కారణం గా భారతదేశ సముద్ర వాణిజ్యం సమస్యలను ఎదుర్కొంటోంది. ఈ పరిస్థితుల్లో ఉన్న అవకాశాలను అందిపుచ్చుకోవాలని సౌత్-మిడిల్ ఈస్ట్‌లలో అదానీ పోర్ట్స్ నిర్ణయించింది. అలాగే మార్కెట్ క్యాప్‌పరంగా అదానీ పోర్ట్స్ ప్రపంచంలోనే అతిపెద్ద లాజిస్టిక్స్ ఆపరేటర్. కంటైనర్ ట్రాఫిక్ పరంగా ప్రపంచంలో చైనా తర్వాత రెండవ స్థానంలో కొనసాగుతోంది. ఇలాంటి సమయంలో తూర్పు నుంచి పడమర వరకు మొత్తం సరఫరా గొలుసులో భారతదేశాన్ని కేంద్ర బిందువుగా మార్చడానికి తాము కృషి చేస్తున్నట్లు కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ అదానీ స్పష్టం చేశారు.





# గూగుల్‌పై యుఎస్ కోర్టు తీర్పు!

**వాషింగ్టన్, ఆగస్టు 6:** ఆన్‌లైన్ సెర్చ్ విషయంలో గుత్తాధిపత్యాన్ని కొనసాగించేందుకు ప్రముఖ టెక్ సంస్థ గూగుల్ చట్టవిరుద్ధంగా వ్యవహరించిందని అమెరికా ఫెడరల్ న్యాయమూర్తి ఒకరు తీర్పునిచ్చారు. దీన్ని అక్కడి టెక్ నిపుణులు ఒక చరిత్రాత్మక తీర్పుగా అభివర్ణిస్తున్నారు. ఇప్పటి ఇంటర్నెట్ శకంలో గూగుల్ ఆధిపత్యానికి ఇది చెంపపెట్టులాంటిదని అక్కడి మీడియా సంస్థలు విశ్లేషించాయి. ఇకపై గూగుల్ వ్యాపార విధానంలో మార్పులు వచ్చే అవకాశం ఉందని తెలిపాయి. సెర్చ్ వ్యాపారంలో గూగుల్ తన గుత్తాధిపత్యాన్ని నిలబెట్టుకునేందుకు యత్నించిందని వచ్చిన ఆరోపణల్లో వాస్తవం ఉందని కొలంబియా డిస్ట్రిక్ట్ కోర్టు న్యాయమూర్తిఅమిత్ పి.మెహతా తేల్చారు. శాంసంగ్, ఆపిల్ సహాబడా కంపెనీలతో గూగుల్ ఒప్పందాలు చేసుకుందని, తద్వారా ఆయా డివైజ్ లలో గూగుల్ సెర్చ్ డిఫాల్ట్‌గా ఉండేలా వారికి చెల్లింపులు చేసిందని ఆరోపిస్తూ అమెరికా జస్టిస్ డిపార్ట్‌మెంట్ సహా అక్కడి కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలు కోర్టును ఆశ్రయించాయి. గూగుల్ విధానాలు చట్టవిరుద్ధమని వ్యాజ్యంలో పేర్కొన్నాయి. ఇంటర్నెట్ ఆధారిత టెక్ సంస్థలపై తాజా తీర్పు తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆపిల్, అమెజాన్, మెటా వంటి బడా టెక్ కంపెనీలపై ప్రభుత్వం వేసిన ఇతర దావాలపైనా దీని ప్రభావం ఉంటుందని విశ్లేషిస్తున్నారు. 2020లో జస్టిస్ డిపార్ట్‌మెంట్ సహా ఆయా రాష్ట్రాలు గూగుల్‌పై దావా వేశాయి. వెబ్ సెర్చ్‌లలో 90శాతం వాటా గూగుల్ దేనని అందులోఆరోపించాయి. కంపెనీ మాత్రం ఇది వాస్తవం కాదని వాదించింది. ఆపిల్‌సఫారీ, మొబిల్లా ఫైర్‌ఫాక్స్‌తో సహా ఇతర బ్రౌజర్లలో డిఫాల్ట్ సెర్చ్ంజన్‌గా ఉండేలా ఆయా సంస్థలతో గూగుల్ ఒప్పందం చేసుకుంది. అందుకోసం యేటా బిలియన్లడాలర్లు ఖర్చు చేస్తోంది. 2021లో ఆపిల్‌కు 18 బిలియన్ డాలర్లు చెల్లించినట్లు ఓ కథనంలో పేర్కొంది.




# ఆరంభ లాభాలు ఆవిరి..

**ముంబై, ఆగస్టు 6:** దేశీయ స్టాక్ మార్కెట్లు మరోసారి నష్టాల్లో ముగిసాయి. సోమవారం భారీ అమ్మకాల తర్వాత మంగళవారం ఆసియా మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో కోలుకున్న మార్కెట్లు, ఆఖర్లో మళ్లీ నష్టాల బాటపట్టాయి. ముఖ్యంగా హెచ్‌డిఎఫ్‌సి, భారతీఎయిర్‌టెల్ షేర్లలో అమ్మకాల ఒత్తిడి సూచీలపై పడింది. దీంతో ఇంట్రాడేలో సెన్సెక్స్ 900కిపాయింట్లకు పైగా లాభపడి, చివరికి నష్టాల్లో ముగియడం విశేషం. నిఫ్టీ 24వేల స్థాయిని కోల్పోయింది. ఉదయం సెన్సెక్స్ 78,981.97 పాయింట్ల లాభాల్లో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 78,496.57-79,852.08 పాయింట్లమధ్య చలించిన సూచి, చివరికి 166.33 పాయింట్ల నష్టంతో 78,593.07పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 63 పాయింట్లు నష్టపోయి 23,992.55 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో రూపాయి మారకం విలువ రూ.83.80గా ఉంది. భారతీ ఎయిర్‌టెల్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఎస్‌బిఐ, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, టైటాన్ కంపెనీ వంటి షేర్లు నష్టపోయాయి. జెఎస్ డబ్ల్యూస్టీల్, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టి, హిందుస్థాన్ యూనిలీవర్, హెచ్‌సిఎల్‌టెక్నాలజీస్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలో బ్రెంట్ క్రూడాయిల్ చమురు ధర 76.46 డాలర్లు, బంగారం ధర ఔన్సు 2,453.30 డాలర్ల వద్ద ట్రేడయింది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.